17-9Pg1fB.qxd:17-9Pg1fB.qxd 01/01/01 10:46 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
17-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 230 పేజీలు: 10+4 వెల: 6.50

**ఎపి, తెలంగాణకు మరో 2 వందేభారత్‌లు** 5లో

**కెనడాలో తెలుగు విద్యార్థి దుర్మరణం**




## ఎపి పంచాయతీరాజ్ శాఖ
# ప్రపంచ రికార్డు



సోమవారం పవన్ కల్యాణ్‌కు ప్రపంచ రికార్డును అందిస్తున్న వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధులు

### రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 13,326 గ్రామసభల నిర్వహణకు గుర్తింపు

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజులలోపే పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రపంచ రికార్డ్ సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణకు ప్రపంచ రికార్డ్ దక్కింది. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభలను గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని మెడల్‌ను ఈరోజు ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. హైదరాబాద్‌లోని పవన్ కల్యాణ్ నివాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలిపారు.



# దేశంలో 17 సోలార్ సిటీలు

### ప్రపంచంలో మూడో స్థానానికి భారత్‌ను తేవడమే లక్ష్యం:ప్రధాని

**గాంధీనగర్,సెప్టెంబరు 16:** ప్రజలు ఎంతో నమ్మకంతో మాకు మూడోసారి అధికారాన్ని కట్టబెట్టారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచంలోని ఆర్థిక వ్యవస్థల్లో భారత్‌ను మూడోస్థానంలో నిలబెట్టే సంకల్పంతో 140 కోట్లమంది భారతీయులు పనిచేస్తున్నారని అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో గ్లోబల్ రెన్యువబుల్ ఇన్వెస్టర్స్ సదస్సు ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. దేశ మిషన్ విజన్‌లో ఈకార్యక్రమం ఒకభాగం అని 2047కు భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా చేయాలనే మా కార్యాచరణలో ఇదికూడా ఒకటని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో తీసుకున్న నిర్ణయాల్లో మా ప్రణాళికకు సంబంధించిన ట్రైలర్ >>2

# లాజిస్టిక్ హబ్‌గా ఎపి

### ఇంధనరంగ అవకాశాలతో రాష్ట్రానికి మెరుగులు
### క్లీన్ ఎనర్జీ నాలెడ్జి నైపుణ్యాభివృద్ధి కేంద్ర ఏర్పాటు చేయాలి
### గుజరాత్ ఇంధన సదస్సులో సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సాంకేతికతలో అగ్రగామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ఇంధన రంగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉందని సిఎం చంద్రబాబు తెలిపారు. 2023 నాటికి 72.60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నిర్వహించిన గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆయన ప్రధాని నరేంద్ర మోడీని కలిసి మాట్లాడారు. ఏపీలో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి అవకాశాలపై చర్చించేందుకు సమావేశంలో పాల్గొన్నట్లు చెప్పారు. ఇంధన రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం, ఆవశ్యకతలు వివరించడం ఎంతో ముఖ్యమన్నారు. సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వినియోగ విధానంలో ప్రాథమిక మార్పులు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇవన్నీ సుసాధ్యం చేసేందుకు గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అవసరమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఏపీని హై వాల్యూ అగ్రీ ప్రాసెసింగ్ హబ్‌గా రూపొందించడంతోపాటు పారిశ్రామికంగా యువతలో నైపుణ్యం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. దేశ తూర్పుతీరానికి ఎపిని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం విధానాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలనుకుంటున్నట్లు వివరించారు.
గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో చంద్రబాబు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలకు ముందు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదని 1991లో సంస్కరణలు వచ్చిన తర్వాత విప్లవాత్మక మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని ప్రతి నలుగురు భారత్ ఐటీ నిపుణుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక వ్యక్తి ఉంటున్నారని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలి. అని చంద్రబాబు అన్నారు. ఎనర్జీసెక్టార్‌పై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు పెట్టుబడులకు ఆహ్వానంపై,



సోమవారం గుజరాత్ ఇంధన సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ప్రభుత్వం తీసుకుని వచ్చే పారిశ్రామిక నూతన విధానాల గురించి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించినట్లు గుర్తు చేశారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందు >>2

# కడపలో 100 కోట్ల అక్రమ 'రిజిస్ట్రేషన్' కుంభకోణం

### ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్ల సస్పెన్షన్
### మరో ఇద్దరిపై క్రిమినల్ కేసులు
### రైల్వే ఆస్తుల్ని సైతం రిజిస్ట్రేషన్ జరిపించే ఘనులు
### బదలీపై మళ్లి వచ్చేందుకు ఇద్దరు కోటి ఆఫర్




**రాజంపేట అర్బన్, సెప్టెంబరు16, ప్రభాతవార్త:** అక్కడ ప్రభుత్వ ఆస్తులైనా, ప్రైవేట్ ఆస్తులైనా ఆ సబ్ రిజిస్ట్రార్‌లకు లెక్కలేదు. నిబంధనలు ఖాతరు చేయరు. ముడుపులు ఇస్తే చాలు ఎవ్వరి భూములైనా రిజిస్ట్రేషన్ చేయిస్తారు. చివరకు మరణించిన వారి ఆస్తులు కూడ చిటికెలో ఇతరులకు రాసిస్తారు. రైల్వే భూములు కూడ నెంబర్‌మార్చి రిజిష్టర్ చేసిన అవినీతి ఘనాపాటీలు ఆ సబ్ రిజిస్ట్రార్‌లు. అందుకే ఇద్దరు సస్పెన్షన్‌కు గురయ్యారు. మరో ఇద్దరు అదే కార్యాలయంలో పనిచేస్తూ అవకాశం దొరికినప్పుడు అక్రమ రిజిస్ట్రేషన్‌లకు ఇంచార్జ్‌గా ఉంటూ అక్రమాలకు పాల్పడి క్రిమినల్ కేసులో ఇరుకున్నారు. అయినా వారు మరలా ఇదే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వస్తామని బల్లగుద్ది చెబుతున్నారు. 100కోట్లకు పైబడి విలువైన ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎక్కడో కాదు సాక్షాత్తు కడప జిల్లా కేంద్రంలోనే. మొన్నటివరకు రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ శాఖలో చక్రం తిప్పిన రాష్ట్ర అధికారిని ఆ పోస్ట్ నుంచి తప్పించడంతో అక్రమార్జనకు, అవినీతికి పాల్పడుతున్న సబ్ రిజిస్ట్రార్ల కౌంట్ డౌన్ ప్రారంభమైంది. వారం రోజుల క్రితమే కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ సుందరేషన్ సస్పెండ్ కాగా తాజాగా మరణించిన వారి ఆస్తులు ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో ఇదే కార్యాలయంలో పని చేస్తున్న ఇద్దరు అధికారులపై కడప రిమ్స్ పోలీసులు క్రిమినల్ కేసులుకూడ నమోదు చేశారు. రాష్ట్ర అధికారి కీలక పోస్ట్ నుంచి మారిపోవడం కొత్త అధికారి బాధ్యతలు స్వీకరించడం తాజాగా పాత అధికారిపై కూడ వేటు పడుతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కడప రిజిస్ట్రేషన్ శాఖలో వణుకు ప్రారంభమైంది. అయితే విశేషం ఏంటంటే ఇక్కడ పనిచేస్తూ సస్పె న్షన్‌కు గురైన ఓ అధికారి మరలా అదే సీటు ఇస్తే 50లక్షలు ఇచ్చేందుకు రెడీ అని మధ్యవర్తి ద్వారా ఆఫర్ చేసినట్లు కడప జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. జగన్ సర్కార్ హయాంలో స్థానిక కీలక నేతతో పాటు ఓమంత్రి అండదండలతో పెద్దఎత్తున ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయి. రైల్వే రిజర్వ్ భూములు కూడ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం శ్రోత్రియం భూములు అక్రమ రిజిస్ట్రేషన్లపై 'వార్త' వెలుగు తెచ్చిన వ్యవహారంపై అప్పటి సబ్ రిజిస్ట్రార్ శ్యామలా దేవి సస్పెన్షన్‌కు కూడ గురయ్యారు. ఇన్ని జరిగినా సమగ్ర విచారణ చేసేందుకు రాష్ట్ర స్థాయిలో రిజిస్ట్రేషన్ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడానికి కారణం కోట్ల రూపాయల ముడుపులు అక్రమ రిజిస్ట్రేషన్‌ల వ్యవహారంలో ముడుతుండమేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా సస్పెన్షన్‌కు గురైన రూరల్ సబ్ రిజిస్ట్రార్ సుందరేషన్ వ్యవహారంలో ఏ రిజిస్ట్రేషన్ అక్రమాలకు సంబంధించి సస్పెన్షన్ చేశారని డీఐజీ శివరామ్‌ను 'వార్త' వివరణ కోరడం జరిగింది. సుందరేషన్ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయడమేనని ఆయన చెప్పారే తప్ప ఏ విశయంలో అన్నది చెప్పకపోవడం విశేషం. అయిన విచారణ ఇంకా జరుగుతోందని పేర్కొన్నారు. ఈ విషయమై విచారణ అధికారి ముణి శంకరయ్యను 'వార్త' వివరణ కోరగా అసలు విషయం బయటపడింది. కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో జరిగిన అక్రమాల కంటే ముందు ప్రొద్దుటూరులో ఓ ప్రాపర్టీ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి జరిగిన అక్రమాల్లో సుందరేషన్ పాత్ర నిర్ధారణ కావడంతో సస్పెన్షన్ జరిగినట్లుతెలిసింది. దీన్ని బట్టి చూస్తే సుందరేషన్ అక్రమాలు నిగ్గు తేల్చే విశయంలో ఉన్నతాధికారులు కూడ దోబూచులాడుతున్నట్లు తెలుస్తోంది.

### అమరావతి నిర్మాణాల కొనసాగింపునకు
# నిపుణుల కమిటీ గ్రీన్ సిగ్నల్

**విజయవాడ,సెప్టెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి నిర్మాణాల కొన సాగింపునకు ఐఐటి చెన్నై,హైదరాబాద్ నిపుణుల కమిటీ బృందం ఒకే చెప్పింది, గతంలో చేపట్టిననిర్మాణాలు పటిష్టంగానే ఉన్నాయని, వాటి పునాదులకు ఢోకా లేదని తేల్చాయి. ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన హైకోర్టు, సచివాలయం విభాగాధిపతుల కార్యాలయ భవనాల పునాదులను నిపుణులు పరిశీలించారు. వాటిపై అధ్యయనం చేసిన ఆ రెండు టీంలు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందచేశాయి. ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వానికి తుది నివేదిక కూడ ఇవ్వనున్నాయి. అమరావతిలో తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టిన సచివాలయం విభాగాధిపతుల కార్యాలయ భవనాల టవర్ల నిర్మాణాలను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఎండకు ఎండాయి, వానకుతడిశాయి. వాటి పటిష్ట పర్యవేక్షించే బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చెన్నై ఐఐటి బృందానికి అప్పగించింది. పునాదుల నుండి కొంత భాగాన్ని కత్తి రించి తీసుకెళ్లి వాటి పటుత్వాన్ని పరిశీలించారు. భవనాల పునాదులు పటిష్టంగానే ఉన్నాయని, ఐదేళ్లుగా బయటకు కనిపిస్తూ తుప్పు పట్టిన ఇనుమును తొలగించి కెమికల్ ట్రీట్‌మెంట్ చేసి భవన నిర్మాణాలను కొనసాగించవచ్చని ఐఐటి నిపుణులు నిర్ధారణకు వచ్చారు. ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు, అఖిల భారత సర్వీసుల అధికారులు,గ్రూప్-1 అధికారులు, ఎన్జీవోలు, నాలుగో తరగతి ఉద్యోగుల కోసం నిర్మించిన భవనాలు కూడ పటిష్టంగా ఉన్నట్లు హైదరాబాద్ ఐటీ నిపుణుల బృందం తేల్చింది.



17-9pg2exHMNWJQE.qxd:17-9pg2exHMNWJQE.qxd 01/01/01 10:24 AM Page 1





సోమవారం గాంధీనగర్‌లో గ్లోబల్ రెవన్యు వబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ సదస్సులో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు భేటీటీ

# దేశంలో 17 సోలార్ సిటీలు

>> కనిపిస్తుందని దేశప్రగతికి సంబంధించి ప్రతిరంగానికి చెందిన సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించామని మోడీ అన్నారు. దేశంలో మొట్టమొదటి సోలార్ పవర్‌పాలసీని రూపొందించిన రాష్ట్రం గుజరాత్ అన్నారు. ఈపాలసీని జాతీయ స్థాయికి తీసుకెళ్లామని, కొన్ని రాష్ట్రాల్లో సోలార్‌పవర్‌గురించి చర్చలుకూడా జరగని సమయంలో ఈరాష్ట్రం సోలార్‌ప్లాంట్లను ప్రారంభించిందని ప్రధాని పేర్కొన్నారు. అయోధ్యరాముడి జన్మస్థానం ఆయనది సూర్యవంశం. అక్కడ భారీ ఆలయం నిర్మించాం. ఇపుడు ఆ నగరాన్ని మోడల్ సోలార్ సిటీగా మార్చేలా అడుగులు పడుతున్నాయని అన్నారు. అలాగే మేం దేశవ్యాప్తంగా మరో 17 నగరాలను గుర్తించామని అవికూడా సోలార్ సిటీలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. వాతావరణ మార్పు అనే అంశం ప్రచారంలో లేకముందే దీనిపై మహాత్మాగాంధీ ప్రపంచాన్ని అప్రమత్తంచేసారని, మన అవసరాలు తీర్చడానికి తగినన్ని వనరులు ఈపుడమి మనకు అందిస్తోందని, కానీ దురాశను తీర్చడానికి కాదని మహాత్ముడు చేసే బోధనలను ఆయన గుర్తుచేసారు. గ్రీన్ ఫ్యూచర్, నెట్ జీరో అనేవి కేవలం పదాలుకాదు. అవిభారత్‌నిబద్ధత. ఒక అభివృద్ధిచెందుతున్న దేశంగా మేం వాటిని విస్మరించవచ్చని, అయితే మానవాళి భవిష్యత్తు గురించి చింతించే మనుషులం మనం అని అన్నారు. నేటిభారతం రాబోయే వెయ్యిసంవత్సరాలకు పునాది వేస్తోందన్నారు. మా లక్ష్యం అగ్రస్థానానికి వెళ్లడం మాత్రమేకాదు అక్కడ కొనసాగడం కూడా అని పునరుత్పాదక ఇంధనవనరుల ఆవశ్యకత గురించి మోడీ వివరించారు. అంతకుముందు సూర్యఘర్ లబ్దిదారులతోప్రధాని మోడీ ముచ్చటించారు. పీఎం సూర్యఘర్‌గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆ పథకం ద్వారా ప్రతి ఇల్లు విద్యుదుత్పత్తిచేయాలని దాంతోప్రతి ఇంట్లో ఏటా రూ.25వేలు ఆదాచేయవచ్చని కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. గ్లోబల్ రెవన్యు వబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. తెలంగాణ నుంచి డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోడీ చంద్రబాబు ఇతరప్రతినిధులవద్దకు వెళ్లి పలకరించారు.

# లాజిస్టిక్ హబ్‌గా ఎపి

>> కెళ్లాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్–2047 లక్ష్యసాధనకు అవసరమైన మార్గసూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి. అన్ని రంగాల్లో కృతిమమేధ(ఎఐ)నిను అనుసంధాం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామన్నారు, అట్టడగు స్ధాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శినిక ఉండాలన్నారు. సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు. వికపిత ఆంధ్రప్రదేశ్–2947 కోసం విజన్ డాక్యుమెంట్ రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1,19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. కేంద్ర ఆర్థిక ప్రణాళికలో మన రాష్ట్రానికి కీలకంగా అమరావతి అభివృద్ధి,పోలవరం నిర్మాణ వేగానికి సహకరించే విధంగా రూ.15వేల కోట్లు కేటాయించింది. నీతి ఆయోగ్ సమావేశంలో తాము పోలవరం నిర్మాణానికి రూ.12500కోట్లు నిధులు కేటాయింపుతో పాటు, కొత్త దయాఫ్రంవాల్ నిర్మాణానికి ప్రతిపాదన చేసామన్నారు. మన ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇంతవరకు ప్రభుత్వాలు అమలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో దేశం ఎలా లబ్ధి పొందిందో అందరూ చూశారని ఇప్పుడు ఇందులో ప్రజలకు కూడా భాగస్వాములను చేయాలని కోరారు. ప్రభుత్వకాలంలో ప్రజల స్వేచ్ఛను లాగేసుకున్నారు. గత ప్రభుత్వ హయంలో పెట్టుబడులు ఆగిపోయాయి. సంస్ధలు ఇతర ప్రాంతాలకు తరలిపోయాయన్నారు. వికసిత్ భారత్ 2047 లో భాగంగా వికసిత్ ఏపీ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేపట్టింది. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్య సాధనకు అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏ విధంగా ఉపకరిస్తాయో చెప్పారు. ఏపీలో ప్రైమరీ సెక్టార్ పరిధిలోకి వచ్చే వ్యవసాయం, ఆక్వా రంగాలకున్న అవకాశాలను నీతి అయోగ్ ప్రతినిధుల సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి.ప్రస్తావించారు. జీడీపీ గ్రోత్ రేట్ పెరుగుదలకు తాము పెట్టుకున్న టార్గెట్ చేపట్టనున్న ప్రణాళికలను నీతి అయోగ్ సమావేశంలో వివరించారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. సేవల రంగ అభివృద్ధికి ఏపీలో ఉన్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిజిటల్ కరెన్సీ అవశ్యకతను నీతి అయోగ్ ప్రతినిధుల భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. పరిశ్రమలు పునరుత్పాదక విద్యుదుత్పత్తి కేంద్రంగా ఏపీని తీర్చి దిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏపీని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వివిధ నగరాలను గ్రోత్ సెంటర్లుగా మారుస్తామని, అందరికీ అత్యాధునిక వైద్యసేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పర్యావరణ అనుకూల అభివృద్ధి పై దృష్టి పెట్టేలా ప్రణాళికలను సీఎం వివరించారు. డిజిటల్ గవర్నెన్స్ ఆర్థికాభివృద్ధికి ఎపిని ఓ నమూనాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో చంద్రబాబు కీలక ప్రసంగం ద్వారా ఇంధన రంగంలో ఏపీలో పెట్టుబడులుకు ముందుకు వచ్చేవారికి సహకరిస్తామని ప్రకటించనున్నారు. పలు జాతీయ,అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతోఈ సమ్మిట్‌లో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. వారిని రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానించారు. సమ్మిట్‌లో చంద్రబాబును నిర్వహకులు ఘనంగా సత్కరించారు. పునరుత్పా దక ఇంధనంలో ప్రపంచ అత్యుత్తమ పద్ధతులను అవలంభించడం,ఆర్ అండ్ డి,సాంకేతికను వినియోగించుకోవడం, నాలెడ్జ్‌ను షేర్ చేసుకోవడం,ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి క్లీన్ ఎనర్జీ,సర్క్యులర్ ఎకానమీ కోసం గ్లోబల్ యూనివర్శిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక ఈ కార్యక్రమంలోనే అనంతపురంలో సోలార్ పార్కుల ఏర్పాటుకుగాను ఆంధ్రప్రదేశ్ తరపున ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, కేంద్ర మంత్రి ప్రహ్లద్ జోషీ నుండి అవార్డును అందుకున్నారు.



జమ్ము-కాశ్మీర్‌లోని కిష్వార్ ప్రాంతంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

# డాక్టర్లతో రెండు గంటలపాటు కొనసాగిన మమత చర్చలు

## లిఖితపూర్వకంగా డిమాండ్లు, ఇరుపక్షాల సంతకాలు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 16:** కోల్‌కత్తా ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటనపై నిరసన తెలుపుతున్న డాక్టర్లు ముఖ్యమంత్రి మమతాబెనర్జీతో సుమారు రెండు గంటలపాటు చర్చలుజరిపారు. చివరిసారిగా విజ్ఞప్తిచేస్తున్నానని, చర్చలకు రావాలని మమతా బెనర్జీ నిరసన శిబిరానికి వెళ్లిచేసిన విజ్ఞప్తికి వైద్యులు స్పందించారు. ముఖ్యమంత్రి అధికారిక కాళీఘాట్ నివాసంలో సాయంత్రం 6.20 గంటలనుంచి చర్చలుజరిగాయి. వాస్తవానికి ఐదు గంటలకే సాగాల్సి ఉన్నప్పటికీ వైద్యులు చర్చించుకుని రావడంతో లేటు అయ్యింది. 30 మంది విద్యార్థినేతలు ప్రత్యేక బస్సులో భారీ బందోబస్తుతో ముఖ్యమంత్రి నివాసానికి వచ్చారు. చివరకు ఏడు గంటలనుంచి రాత్రి తొమ్మిది గంటలవరకూ చర్చలుజరిగాయి. రెండువైపులా ఏకాభిప్రాయానికి రాకపోవడంతో గతంలో జరిగిన సమావేశాలన్నీ విఫలం అయ్యాయి. చర్చలనుప్రత్యక్ష ప్రసారంచేయాలని, విడియో చిత్రీకరించాలని వారు కోరారు. సమావేశం ముగిసిన తర్వాత ఆ విడియోను వైద్యులకు అందచేయాలన్న డిమాండ్‌ప్రధానంగా వస్తే ప్రభుత్వం అందుకు సుతరాము అంగీకరించలేదు. రెండు పర్యాయాలుకూడా వైద్యులు చర్చావేదికవద్దకు వచ్చినా ఎలాంటి సంప్రదింపులు లేకుండానే వెనక్కిపోయారు. మొదటివిడత సమావేశంలో అయితే ముఖ్యమంత్రి ఒక్కరే కూర్చుని ఉన్న సమావేశపు హాలు దృశ్యాలు వైరల్ అయ్యాయి. ముందురోజు కూడా మమతా బెనర్జీ తన కాళీఘాట్ నివాసానికి రావాలని, తేనీటివిందు స్వీకరించాలని కోరారు. అయినప్పటికీ వైద్యులు స్పందించలేదు. తమకు న్యాయం జరగాలంటూ మమతా విజ్ఞప్తిని తిరస్కరించారు. ఈసారి చివరి విడత విజ్ఞప్తి అని మమతా చెప్పడంతో డిమాండ్లన్నింటినీ లిఖితపూర్వకంగా రాసారు. చివరినిమిషంలో ఎలాంటి ఆకస్మిక పరిణామాలు లేకుండా లిఖితపూర్వకంగా రాసిచ్చినట్లు తెలుస్తోంది. వైద్యులు సొంతంగా వారి స్టెనోగ్రాఫర్లను తెచ్చుకున్నారు. సమావేశం మినిట్స్‌ను ఈ స్టెనోలు రికార్డుచేసారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా సంతకాలుచేస్తారు. తమ ఐదు డిమాండ్లపై రాజీపడబోమని వైద్యులు మరోసారి స్పష్టంచేసారు. తాము బహిరంగంగానే చర్చలకువస్తున్నామని నిరసనకారులు చెపుతున్నారు.

# అమరావతి నిర్మాణంలో భాగంగా 3 కాల్వలను డిజైన్ చేశాం: మంత్రి నారాయణ

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా 3 కాల్వలను డిజైన్ చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్‌ను డిజైన్ చేసినట్లు చెప్పారు. వీటిపై ఏడీసీ ఛైర్మన్ అధికారులతో చర్చించామన్నారు. వచ్చే వర్షాకాలానికి ఈ కాల్వలను పూర్తి చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఉండవల్లి, వైకుంఠపురం వద్ద పంపింగ్ స్టేషన్లు ప్లాన్ చేసినట్లు చెప్పారు. ఉండవల్లి వద్ద 12350 క్యూసెక్కులు, బకింగ్‌హామ్ కెనాల్ వద్ద 4 వేల క్యూసెక్కులు, వైకుంఠపురం వద్ద 5650 క్యూసెక్కులు వెళ్లేలా ప్రణాళిక ఉందన్నారు. ఇవన్నీ పూర్తయితే అమరావతి రాజధానిలో వరద సమస్య ఉండదని పేర్కొన్నారు. ఎంత వరద వచ్చినా కెనాల్‌లో స్టోర్ అయ్యే విధంగా ఉంటుందని వివరించారు. మొత్తం ఆరు రిజర్వాయర్లు ప్లాన్ చేశామన్నారు. నీరుకొండ వద్ద 0.4 టీఎంసీలు నీరు నిల్వ చేసేలా, కృష్ణాయపాలెం వద్ద 0.1 టీఎంసీలు నీరు, శాఖమూరు వద్ద 0.01 టీఎంసీలు, లామ్‌వద్ద 0.3 టీఎంసీలు, వైకుంఠపురం వద్ద 0.3 టీఎంసీలు నీరు నిల్వ చేసేలా రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తామన్నారు.

# రివర్స్ టెండర్ జీవో రద్దు

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో అమల్లోకి తెచ్చిన రివర్స్ టెండరింగ్ విధానం రద్దు చేస్తూ ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం జారీ చేసిన రివర్స్ టెండర్ జీవో నంబరు 67ను రద్దు చేస్తున్నట్లుగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. 2019లో జగన్ ప్రభుత్వం తెచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రివర్స్ టెండరింగ్ స్థానంలో పాత సంప్రదాయ టెండరింగ్ విధానం అమల్లోకి తెస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అన్ని ప్రభుత్వ శాఖలు , కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ పనులకు ఇక నుంచి పాత టెండర్ విధానాన్ని అనుసరించాలని జీవోలో స్పష్టం చేసింది.

# జానీ మాస్టర్‌పై జనసేన చర్యలు

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సినిమా కొరియోగ్రాఫర్ జనసేన నేత జానీ మాస్టర్‌పై ఆ పార్టీ చర్యలు తీసుకుంది. అతడిపై అత్యాచారం ఆరోపణలు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని జానీ మాస్టర్ ను పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 783667
2nd Prize Rs.7000/- 57214
3rd Prize Rs.3500/-
06837 11104 37335 51409 52170
57952 70376 79166 89762 98329
4th Prize Rs.200/-
0914 3384 4450 4474 6610
6723 6731 6904 8832 9700
5th Prize Rs.100/-
1106 2125 5235 6017 6054
6370 7326 7631 7877 8219
6th Prize Rs.50/-
0222 1603 3553 4717 7290 8476
0327 1787 3611 4912 7339 8607
0404 1846 3803 5204 7457 8742
0405 1890 3825 5326 7464 8782
0416 1943 3947 5440 7470 8921
0492 2082 3985 5600 7527 9001
0544 2124 4126 5632 7539 9022
0576 2278 4165 5906 7636 9055
0723 2451 4205 5999 7652 9252
0831 2515 4274 6352 7739 9261
0857 2667 4503 6398 7742 9516
0895 3033 4509 6512 7829 9578
0988 3157 4569 6759 8120 9754
1111 3162 4573 6772 8189 9850
1195 3357 4578 6922 8203 9879
1381 3366 4597 7035 8278
1396 3462 4669 7112 8456

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 393461
2nd Prize Rs.7000/- 87989
3rd Prize Rs.3500/-
02864 05098 12330 15777 25082
53544 62793 66657 69407 71417
4th Prize Rs.200/-
0188 0422 0986 1153 3097
3425 3804 7451 7814 9530
5th Prize Rs.100/-
0401 0910 2396 5314 6135
6414 6678 7353 7584 9462
6th Prize Rs.50/-
0040 1577 3814 6078 7208 8698
0074 1681 3836 6104 7223 8705
0152 1900 3875 6193 7303 8739
0522 1925 3917 6225 7346 9030
0548 1941 4110 6368 7444 9209
0569 2090 4200 6379 7504 9310
0577 2202 4245 6420 7505 9436
0805 2327 4503 6540 7602 9451
0841 2436 4809 6555 7683 9554
1143 2717 5211 6628 8044 9627
1220 2774 5324 6662 8113 9641
1257 3003 5405 6705 8146 9733
1276 3121 5625 6721 8280 9789
1324 3526 5786 6790 8315 9841
1452 3563 5804 6843 8519 9946
1453 3591 5979 7022 8576
1507 3651 6050 7111 8583

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 197514
2nd Prize Rs.7000/- 17887
3rd Prize Rs.3500/-
07952 31239 40018 49784 52216
77884 94443 94752 96372 97047
4th Prize Rs.200/-
0078 0215 0483 2414 2637
2859 4600 5577 7593 9275
5th Prize Rs.100/-
1360 2862 3489 4551 4702
5193 5393 7305 8143 8874
6th Prize Rs.50/-
0048 2204 3834 5688 7341 8664
0129 2517 4031 5746 7549 8710
0293 2671 4094 5921 7603 8734
0308 2681 4155 5995 7642 8840
0312 2711 4229 6030 7828 8962
0584 2799 4271 6060 7869 9098
0612 2805 4765 6139 7898 9213
0621 2808 4966 6141 7902 9357
0641 2839 5171 6160 7942 9397
0677 3233 5282 6171 8051 9444
0751 3330 5302 6316 8334 9470
1046 3365 5480 6410 8402 9547
1158 3388 5493 6643 8459 9576
1217 3406 5507 6830 8520 9597
1280 3495 5603 6862 8591 9977
1679 3568 5611 6889 8617
1847 3789 5672 7084 8630

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 255293
2nd Prize Rs.7000/- 11068
3rd Prize Rs.3500/-
12040 14908 20702 26704 34488
46290 57785 61430 69908 87174
4th Prize Rs.200/-
0029 0506 2707 3958 5892
6068 6830 8271 8354 9563
5th Prize Rs.100/-
1192 1561 2325 3181 4011
4623 5457 5533 6719 9200
6th Prize Rs.50/-
0038 1347 3031 5016 6734 8382
0119 1375 3059 5138 6828 8397
0125 1858 3279 5192 6877 8600
0315 1921 3479 5273 7024 8629
0379 1938 3510 5692 7048 9030
0434 2141 3539 5836 7183 9121
0525 2220 3764 5902 7237 9142
0695 2447 3811 6080 7262 9231
0718 2493 4255 6114 7309 9261
0892 2507 4358 6118 7579 9293
0957 2716 4518 6243 7689 9393
0969 2719 4526 6278 7800 9656
1002 2759 4550 6370 7978 9707
1109 2765 4604 6399 8052 9740
1117 2828 4607 6409 8105 9978
1132 2839 4754 6653 8232
1211 2962 4847 6666 8282

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 507008
2nd Prize Rs.7000/- 03396
3rd Prize Rs.3500/-
06952 09223 25898 30384 32525
38180 38429 43680 58100 84536
4th Prize Rs.200/-
0541 2653 4819 5636 5859
6638 7282 8057 8580 8650
5th Prize Rs.100/-
2463 2962 4023 5264 5424
5857 6793 7601 7713 7802
6th Prize Rs.50/-
0106 2540 4112 5897 6870 8630
0128 2571 4147 6056 6879 8680
0138 2659 4282 6068 7161 8686
0157 2825 4291 6111 7325 8798
0237 2887 4547 6134 7487 8867
0256 2969 4597 6149 7519 8958
0420 3027 4867 6151 7736 9001
0787 3102 4876 6175 7740 9211
0849 3157 5003 6242 7853 9474
0871 3266 5119 6383 7856 9559
0929 3356 5453 6402 7895 9581
0954 3497 5478 6444 7920 9588
1432 3611 5551 6609 7936 9652
1435 3705 5680 6622 8012 9737
1616 3858 5790 6676 8091 9881
2141 3968 5825 6792 8191
2186 4058 5842 6841 8338

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 571585
2nd Prize Rs.7000/- 76163
3rd Prize Rs.3500/-
06360 27379 31785 42384 43767
47895 72829 73019 76156 95443
4th Prize Rs.200/-
0157 1424 1583 1846 6118
7518 7968 9250 9458 9970
5th Prize Rs.100/-
0810 1203 2417 4518 4868
4959 6323 7738 7922 9023
6th Prize Rs.50/-
0008 1365 2761 4619 6718 8034
0057 1533 2885 4646 6861 8095
0158 1631 3303 4664 6926 8142
0199 1749 3405 4994 6975 8388
0266 1825 3408 5049 7011 8951
0540 1877 3778 5088 7085 8956
0741 1958 3827 5121 7164 9180
0745 1960 3939 5167 7282 9244
0753 2284 4110 5283 7300 9413
0894 2313 4247 5616 7374 9426
0962 2416 4329 5760 7388 9520
1016 2423 4344 5837 7462 9689
1037 2472 4374 5958 7607 9694
1048 2487 4394 6127 7748 9748
1149 2498 4458 6191 7783 9772
1254 2655 4496 6301 7809
1316 2758 4610 6570 7892

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 584100
2nd Prize Rs.7000/- 51927
3rd Prize Rs.3500/-
18876 23351 23896 29882 45214
55867 59999 70416 74178 81814
4th Prize Rs.200/-
0401 0493 1007 2155 2542
3438 3795 3856 8299 8947
5th Prize Rs.100/-
0861 2065 2101 2623 3503
4518 4820 6063 7500 8873
6th Prize Rs.50/-
0118 2044 3876 5200 7349 9158
0163 2214 3952 5373 7460 9174
0481 2287 3956 5581 7594 9206
0494 2474 3970 5744 7744 9263
0658 2479 4075 5806 7938 9422
0739 2674 4147 5847 8241 9526
0915 2733 4211 5886 8259 9545
0932 2797 4292 5935 8310 9597
0980 2865 4304 5953 8567 9666
1106 2991 4313 6279 8592 9697
1131 3086 4369 6402 8603 9822
1458 3137 4579 6497 8662 9877
1520 3318 4829 6957 8881 9948
1533 3555 4841 7185 8906 9977
1694 3628 4935 7195 8993 9980
1765 3766 4996 7255 9077
1939 3782 5106 7297 9124

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 683342
2nd Prize Rs.7000/- 64382
3rd Prize Rs.3500/-
08471 19750 21355 24485 44125
68431 70143 76400 85021 98229
4th Prize Rs.200/-
0598 1569 2909 3201 3969
4330 7436 8566 9338 9914
5th Prize Rs.100/-
2538 4075 5477 5796 5955
6612 6688 8429 9078 9642
6th Prize Rs.50/-
0162 1887 3484 4953 6938 8248
0209 1937 3506 4992 6945 8658
0266 1996 3545 5017 6949 8679
0278 2087 3579 5113 6981 8703
0324 2117 3616 5133 7035 8728
0642 2256 3636 5175 7186 8732
0702 2334 3854 5208 7223 8942
0872 2386 3884 5337 7394 8976
0969 2464 4153 5496 7472 9067
1015 2475 4281 5600 7600 9090
1282 2536 4401 5922 7607 9176
1427 2813 4447 6142 7652 9289
1532 2825 4778 6156 7906 9549
1562 3087 4822 6280 7963 9661
1703 3323 4847 6561 7968 9906
1848 3428 4891 6757 8173
1850 3455 4926 6877 8219

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 194496
2nd Prize Rs.7000/- 77518
3rd Prize Rs.3500/-
01074 01721 05851 16844 22182
44263 47090 67750 69681 72415
4th Prize Rs.200/-
2204 2416 2461 5418 5961
6435 6615 7336 9482 9772
5th Prize Rs.100/-
0292 1482 2419 3031 4106
5704 6574 7297 8605 9106
6th Prize Rs.50/-
0075 1538 3938 5283 7036 8554
0165 1600 4018 5334 7143 8745
0175 1754 4070 5430 7202 8807
0239 1799 4120 5453 7368 8826
0618 1906 4295 5605 7384 8878
0650 2340 4425 5719 7389 8932
0672 2726 4483 5744 7458 9049
0767 2777 4549 5926 7633 9110
0807 2795 4629 6025 7645 9618
0836 3133 4697 6044 7775 9627
1000 3459 4714 6375 7879 9714
1087 3461 4813 6459 7922 9794
1209 3531 4823 6542 7933 9803
1330 3734 4926 6571 7989 9930
1426 3770 4985 6584 8183 9991
1427 3850 5089 6628 8413
1463 3935 5143 6676 8464

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 265268
2nd Prize Rs.7000/- 74899
3rd Prize Rs.3500/-
10125 26943 29497 33379 42893
46315 54795 60100 60849 83328
4th Prize Rs.200/-
2116 3426 4013 4480 4754
4933 5657 7955 8565 9071
5th Prize Rs.100/-
0386 1739 2270 5034 5255
5291 5791 6206 7568 8320
6th Prize Rs.50/-
0032 1506 3480 4744 5997 7723
0038 1629 3489 4778 6032 7762
0133 1757 3753 4838 6103 7804
0201 1773 3773 4842 6563 7936
0308 1809 3811 4880 6710 8170
0375 1958 3813 5033 6775 8394
0639 2083 3832 5206 6824 8468
0655 2359 3973 5276 6826 8679
0659 2468 4028 5603 6850 8750
0684 2499 4031 5645 6890 8754
0731 2635 4110 5711 7028 9300
0853 2666 4144 5793 7238 9457
0898 2769 4297 5832 7445 9469
1084 2860 4389 5882 7537 9479
1275 3106 4454 5972 7560 9536
1337 3184 4512 5978 7561
1470 3421 4538 5987 7590

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 276205
2nd Prize Rs.7000/- 87925
3rd Prize Rs.3500/-
19215 19719 21798 32465 32831
43260 54771 65187 87475 98683
4th Prize Rs.200/-
1262 3499 4690 5131 5252
5640 6096 7310 7784 8301
5th Prize Rs.100/-
1461 2861 3860 4893 5139
5279 6563 8360 9555 9688
6th Prize Rs.50/-
0102 2034 3890 5937 6787 8539
0114 2068 4005 6031 6863 8554
0145 2114 4560 6048 7020 8600
0465 2181 4645 6058 7056 8784
0466 2386 4971 6201 7425 8889
0515 2405 5041 6275 7459 8985
0559 2750 5091 6340 7530 9082
0609 2801 5151 6363 7632 9132
0817 2874 5182 6377 7694 9305
0851 2903 5188 6385 7741 9500
0900 3216 5389 6502 7819 9600
0914 3293 5433 6546 8073 9683
1157 3435 5473 6585 8329 9816
1495 3617 5503 6594 8436 9848
1923 3682 5536 6765 8490 9966
2014 3746 5744 6767 8501
2015 3800 5781 6781 8523

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 153783
2nd Prize Rs.7000/- 53659
3rd Prize Rs.3500/-
18372 29630 31871 42361 64318
64741 75511 86650 86927 97423
4th Prize Rs.200/-
0522 1943 2573 4023 4280
5582 6837 7565 8526 9877
5th Prize Rs.100/-
0870 1593 1812 2023 2646
2717 2862 4758 6611 6741
6th Prize Rs.50/-
0010 2035 3722 5529 7347 9114
0163 2180 3924 5603 7399 9124
0372 2201 4004 5693 7433 9230
0512 2216 4068 5696 7444 9319
0593 2250 4082 5859 7493 9369
0605 2290 4244 5943 7832 9406
0950 2423 4422 5950 7917 9506
1067 2589 4445 5989 7962 9556
1120 2595 4576 6061 7968 9619
1277 2809 4683 6485 7992 9707
1564 2869 5127 6491 8223 9724
1655 2938 5158 6557 8510 9890
1739 3125 5179 6570 8629 9947
1790 3171 5282 6695 8656 9962
1809 3324 5309 6736 8853 9984
1836 3466 5312 7026 8919
1960 3574 5502 7165 8997

# ప్రకాశం బ్యారేజ్ వద్ద హెడ్‌బ్లాక్ ఆపరేషన్ ప్రారంభం



ప్రకాశం బ్యారేజీ దగ్గరబోట్లు తొలిగింపు పనుల దృశ్యం

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టిన బోట్లను తొలగించేందుకు హెచ్ బ్లాక్ ఆపరేషన్ ప్రారంభమైంది. నీళ్లలో నుంచి బోట్లను తొలగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ కు అడ్డం పడినబోట్ల తొలగింపు రోజురోజుకు క్లిష్టంగా మారుతోంది. 7 రోజులగా దశలవారీగా చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కాగా వాటర్ లోడింగ్ ప్లాన్ అమలు చేయాలని పని చేస్తున్న బృందం నిర్ణయించింది. ఎన్ని ప్రయత్నాలు చేసిన బోటు కొంత మేరకు మాత్రమే ముందుకు కదులుతుండడంతో ఈ ప్లాన్ చేశారు. ఈ క్రమంలో బోట్లను లాగడానికి గొల్లపూడి నుంచి ఆరేడు కార్గో బోట్లను రప్పించారు. వీటిలో రెండింటిని పూర్తిగా నీటితో నింపి..మునిగి ఉన్న బోటుతో లాక్ చేస్తారు. ఇలా చేయడం వల్ల ఆ బోట్లు నీళ్లలోకి దిగుతాయి. అనంతరం వాటిలో ఉన్న నీటిని తోడేస్తారు.

ఈ క్రమంలో ఆ పడవలు పైకి వచ్చే సమయంలో నీటిలో మునిగిన బోటు కూడా పైకి లేస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రణాళిక ఫలితాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. నీళ్లలో మునిగిన బోట్లను పైకి లేవడానికి బెలూన్ టెక్నాలజీ ఉన్నా అది ఇలాంటి చోట్ల పనిచేయదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం రెండు బోట్ల సాయంతో బ్యారేజీని ఢీకొన్న బోట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోంది. ఈ ఆపరేషన్ పూర్తి కావడానికి మరిన్ని రోజులు పట్టే అవకాశం ఉంది.

# స్టాంపులు, రిజిస్ట్రేషన్ల మాజీ ఐజీ రామకృష్ణపై చర్యలకు రంగం సిద్ధం!

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మాజీ ఐజజీ రామకృష్ణపై చర్యలకు రంగం సిద్ధమైంది. నేడో రేపో ఉత్తర్వులు జారీ కానున్నాయి. అతని హయాంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమాలు చోటు చేసుకోవడం సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి ఓ సంస్థకు అనుకూలంగా నిబంధనలు రూపొందించి టెండరు కట్టబెట్టడం వారికి రూ.30 కోట్లు ధారపోయడం , వైకాపా నేతలకు లబ్ది కలిగించేలా ఎసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఉత్తర్వులు ఇవ్వడం, అడ్డగోలుగా ఉద్యోగుల బదిలీలు, మార్గదర్శి చిట్స్‌ పై కేసుల నమోదే లక్ష్యంగా ఎలాంటి ఫిర్యాదు లేకున్నా వెంటాడి వేధించడం తదితర అంశాలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా నుంచి ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. వీటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి అంశాల వారీగా స్పష్టత తీసుకుంది. ఆయన అవకతవకలకు పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. కేంద్రం నుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన ఆయన పదవీకాలం ముగియడంతో మళ్లీ వెనక్కి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలోనే ఆయనపై చర్యలకు ఉపక్రమించింది.

## వారం - వర్జ్యం

తేది : 17-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి ఉ.11.44
శతభిష మ.1.53
వర్జ్యం : రా.7.30-8.55
దు.ఉ.8.31-9.20, (2) రా.11.10-11.59
శుభసమయం : ఉ.7.30-9.00,
(2) సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగ సమస్యలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**వృషభం :** అనుకున్న పనులు నిదానంగా పూర్తిచేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా వుండవు.

**మిథునం:** తొందరపాటు మాటలతో సన్నిహితులను దూరం చేసుకుంటారు. వివాహ ప్రయత్నాలు సాగిస్తారు.

**కర్కాటకం:**కుటుంబ సమస్యలుతీరి ఊరటచెందుతారు. వృత్తి- వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** అన్ని విషయాలలో మౌనంగా వుండటం అన్నివిధాల శ్రేయస్కరం. ప్రయాణాలు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలుపొందుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు కొంతవరకు పరిష్కరించుకుంటారు.

**మకరం:** రుణబాధలు ఎక్కువై చికాకులుపెడతాయి. ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం తగదు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన సౌఖ్యం.

**మీనం :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-9Pg3exHMNWJQE.qxd:17-9Pg3exHMNWJQE.qxd 01/01/01 9:51 AM Page 1



# సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ సేవలు స్ఫూర్తి దాయకం

- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా



వరద బాధితులకు సహాయం అందిస్తున్న ఆర్‌పి సిసోడియా

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితులకు ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ ముందడుగు వేయటం స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా అన్నారు. గతంలో మాదిరిగా ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రాచరికపు ఛాయలు ఉండవన్నారు. సోమవారం విజయవాడ సింగ్ నగర్ లో అసోసియేషన్ సమకూర్చిన వస్త్రాలను, సిసోడియా వరద బాధితులకు పంపిణీ చేశారు. ఒక్కొక్కటీ రూ.1100 విలువైన వస్త్రాల సంచిని 2500 కుటుంబాలకు పంపిణీ చేయగా, దానిలోఒక చీర, లంగా నైటీ లుంగీ టవల్ అందించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ వరద రూపంలో ప్రకృతి ప్రకోపానికి గురైన సాటి మనుషులను ఆదుకొనడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ ఉద్యోగులు ఇప్పటికే 25 లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారని తాజాగా ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ గోపాల్ జనరల్ సెక్రటరీ ఎం కృష్ణ ప్రసాద్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు శాఖ విజయవాడ డిఐజి ఎ.రవీంద్రనాథ్, నెల్లూరు,

జిల్లా రిజిస్ట్రార్ కె.రామారావు రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

వరదల సమయంలో నిరంతరం సేవలు అందిస్తూ బాధితులకు అండగా నిలిచిన సిసోడియను శాసన సభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు ప్రత్యేకంగా సత్కరించారు.

ఉదారత చూపుతూ ఇంత పెద్ద సంఖ్యలో వస్త్రాలను పంపిణీ చేయటం పట్ల సింగ్ నగర్ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

# మద్యం మత్తులో వృద్ధుడు సజీవ దహనం

**శృంగవరపుకోట (ఉమ్మడి విజయనగరం జిల్లా ) సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** మండలంలోని ధర్మవరం గ్రామంలో మద్యం మత్తులో ఒక వ్యక్తి సజీవదహనమయ్యాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ధర్మవరం గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది. ఆ సమయంలో పెంట నాగు (75) అనే వృద్ధుడు బాగా మద్యం సేవించి సిగరెట్ కాలుస్తూ ఇంట్లో మంచంపై నిద్రించాడు. అనంతరం కొద్ది సేపటి తర్వాత ఇంట్లో నుంచి దట్టమైన పొగలు రావడంతో చుట్టుపక్కల ఉన్న స్థానికులు వెంటనే నాగు ఇంట్లోకి పరుగులు తీశారు. అప్పటికే ఇంట్లో నాగు నిద్రిస్తున్న మంచం పూర్తిగా కాలిపోయి ఆయన కూడ మంటల్లో సజీవదహన మయ్యాడు. ఈ సంఘటన జరిగిన సమయంలో నాగు భార్య వినాయక నిమజ్జనానికి వెళ్ళిందని సమాచారం.

# తిరుమల సమాచారం

## ప్రారంభమైన పవిత్రోత్సవాలు



**తిరుమల,సెప్టెంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో సోమవారం ఉదయం పవిత్రప్రతిష్టతో అమ్మవారి పవిత్రోత్సవాలు ఆరంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవర్లను ఆలయం నుండి యాగశాలకు వేంచేపు చేసి ద్వారతోరణ ధ్వజకుంభ ఆవాహనం, చక్రాధి మండలపూజ, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ట, పవిత్రప్రతిష్ట నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తికి పసుపు, చందనం, పాలు,తేనె, కొబ్బరిజలంతో విశేష అభిషేకం చేశారు. అలంకరణ చేసి గృహస్థభక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఆలయ ఎఇఒ రమేశ్, అర్చకుడు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుప్పావై ప్రవచన కర్తలనుండి అంగీకారపత్రాల ఆహ్వానం

**తిరుమల,సెప్టెంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ ఆలయాలలో రానున్న డిసెంబర్‌నెలలో పవిత్రమైన ధనుర్మాసంలో తిరుప్పావై ఉపన్యాసాలు చేసేందుకు సమర్థులైన శ్రీవైష్ణవసిద్ధాంతం తెలిసిన పండితులు దరఖాస్తు చేసుకోవాలని టిటిడి కోరింది. 2024 డిసెంబర్ 16వతేదీ నుండి 2025 జనవరి 13వరకు పవిత్రమైన ధనుర్మాసంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ఉపన్యాసాలు నిర్వహించాల్సి వుంటుంది.



ఇందుకు ప్రవచనాలు చెప్పేందుకు సమర్థులైన శ్రీవైష్ణవసిద్ధాంతం తెలిసిన ఆసక్తి అర్హత వున్న శ్రీవైష్ణవసిద్ధాంతం విద్వాంసులు నుండి తమ దరఖాస్తులు, అంగీకారపత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. 2015వ సంవత్సరం నుండి 2023వరకు ప్రవచనాలు చెప్పిన వారు ఈ ఏడాది అంగీకారం తెలిపాలని కోరారు. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా ధనుర్మాసంలో దేశంలోని తిరుప్పావై నిర్వహణకు అక్టోబర్ 15వతేదీ సాయంత్రం 5గంటలలోపు "ప్రత్యేక అధికారి, ఆళ్వార్‌దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్వేత భవనం, టిటిడి,తిరుపతి–517502"చిరునామాకు తమ అంగీకారపత్రాలు పంపాల్సివుంటుంది. అంగీకార పత్రాలు ఇచ్చే పండితుల పట్టికతో "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి వెబ్‌సైట్‌లో పొందుపరచడమైంది. ఇతర వివరాలకు టిటిడి ధార్మిక ప్రాజెక్టుల కార్యాలయాన్ని 9676120226,8978734947 నంబర్లను కార్యాలయం పనివేళల్లో సంప్రదించవచ్చు.

# ఇంద్రకీలాద్రిలో దసరా ఉత్సవ ఏర్పాట్లు: సిపి ఎస్‌వి రాజశేఖర్

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 16, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లను నగర పోలీస్ కమీషర్ రాజశేఖర్, ఇఒ కెఎస్ రామారావు సోమవారం పరిశీలించారు. ఎక్కడెక్కట క్యూలైన్లలో ఎటువంటి ఏర్పాట్లు జరుగుతున్నాయో తెలుసుకుని అధికారులకు పలు సూచనలందించారు. నూతన రాజగోపురం, పాతరాజ గోపురం, వినాయకుడి గుడివద్దనుండి క్యూలైన్ల నిర్మాణం, కేశఖండనశాల, ప్రసాదాల కౌంటర్లు, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతం, మరమ్మత్తులు జరుగుతున్న తీరు, అన్నదానం ఏర్పాట్లు పరిశీలించి ఆలయ ఇఒ కెఎస రామారావు, ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు.

# శ్రీకాళహస్తిలో వైభవంగా వినాయక నిమజ్జనం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం వినాయక నిమజ్జనం కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిగాయి. గత గురువారం వినాయక చవితి సందర్భంగా పట్టణంలో సుమారు 500చోట్ల వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసారు. గత మూడేళ్ళ పాటు స్థబ్దతగా సాగిన వినాయకుని పండగ ఈ ఏడాది యువకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది. గతంలో మట్టి బొమ్మలతోనే నిర్వహించిన పండగా ఈ ఏడాది ఎక్కడ చూసినా యువకులు 20 నుంచి 25 అడుగుల ఎత్తు విగ్రహాలను ప్రతిష్టించారు. ఏడు రోజుల పాటు పూజలు జరిపిన వినాయకులను ఆదివారం సాయంత్రం నుంచి నిమజ్జనానికి తరలించారు. ఈ ఏడాది కూడా సమీపంలోని తెలుగుగంగ కాలువలో నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఆదివారం పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో సంబరాలు చోటు చేసుకున్నాయి. కొందరు నిర్వాహకులు డిజె సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయగా కొందరు బ్యాండుమేళాలను ఏర్పాటు చేసారు. యువకులు రంగులు చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ గణపయ్యను నిమజ్జనానికి తరలించే కార్యక్రమాలను చేపట్టారు.పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో కూడా సంబరాలు మిన్నుముట్టాయి. ఈ సందర్భంగా ఆ దివారం యువకులు, నిర్వాహకులు వినాయకుని ప్రతిష్టించిన స్థావరాల వద్ద భారీ ఎత్తున అన్నదానాలునిర్వహించారు. ఆదివారం ముత్యాలమ్మగుడివీధిలోని చేపల మండీ వీధి, కుమ్మర వీధి, సంతమైదానం, ఓటేరు కాల్వలోని దక్షిణం, ఉత్తర భాగాల్లో ప్రతిష్టించిన వినాయకులను నిమజ్జనానికి తరలించారు.కాగా గాంధీవీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఓ ప్రత్యేకత సంతరించుకుంది. అన్ని వినాయకులను పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో కన్నుల పండువగా సాగింది. శ్రీకాళహస్తిలో ఆదివారం రాత్రి నుంచి నిమజ్జనం కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి.ముత్యాలమ్మగుడి వీధిలోని కుమ్మరమిట్ట, కరిమారియమ్మ గుడి, సాయిబాబా గుడి, చేపల మండీలు, వినాయకుల్ని నిమజ్జనానికి తరలించారు. కాగా సోమవారం రాత్రి బేరివారి మండపం ముత్యాలమ్మగుడి, సంతమైదానంలోని వినాయకుల్ని నిమజ్జనానికి తరలించారు.కాగా కొన్ని వినాయకుల్ని స్వర్ణముఖిలో నిమజ్జనం చేయగా మరి కొన్ని తెలుగుగంగ కాలనీలో నిమజ్జనం చేసారు.ప్రతి వినాయక కమిటి పులిహోర, సుండల్ ప్రసాదాలను భక్తులకు అందిస్తూ ముందుకు సాగారు.



ఇంద్రకీలాద్రిపై చేయబోయే ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిపి రాజశేఖరబాబు

# కొండరాళ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 16,ప్రభాతవార్త** కొండరాళ్ళు జారిపడకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు ఆలయ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి ఏర్పాట్లు చేయాలన్న దానిపై పరిశీలించారు. క్యూలైన్లు,ఘాట్లు,పార్కింగ్ ప్రదేశాలు,ప్రసాదం కౌంటర్లు,ఇతర ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు,ఇతర అధికారులకు తగు సూచనలను అందిచేశారు.

# ప్రకృతివిపత్తులు రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టొద్దని వేడుకున్నా

## దేవాదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి ప్రకృతి విపత్తులు ఇబ్బంది పెట్టకుండా చల్లగా చూడాలని , రాష్ట్రప్రజలను సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు రాష్ట్రదేవదాయధర్మాధాయశాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలవల్ల రాష్ట్రంలో ఒకభాగం అతలాకుతలమై కనీసం 10రోజులు ఆహారం అందక, నిలువనీడలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ప్రజలు చాలామంది ఇబ్బందులు పడ్డారని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టుదల, కృషి ఆయనతోబాటు ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలసి పనిచేశారన్నార. ఇవాళ నుండి మంచి వాతావరణాన్ని రాష్ట్రంలో తీసుకురావడం జరిగిందన్నారు. భగవంతుని ఆశీస్సులు రాష్ట్రంలో ఉన్న తెలుగువారందరికీ, దేశంలో ఉన్న తెలుగుప్రజలపై, ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఆరోగ్యఅష్టఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏ ప్రాంతం కూడా నష్టపోకూడదని భగవంతుని ఆశీస్సులు కావాలని కోరుకున్నట్లు చెప్పారు. విజయవాడ వరదల్లో కుట్రలకు పాల్పడిన వారికి స్వామి తగిన బుద్దిచెబుతారన్నారు. సోమవారం ఉదయం తిరుమలలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలు, మాజీ ఎంఎల్‌ఎలతో కలసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అందించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన మంత్రికి ఓ భక్తుడు తిరుమలలో దర్శనం ఏర్పాట్లు సరిగా లేవని, గంటల తరబడి క్యూలైన్లలో వేచివున్నా సరైన అన్నప్రసాదాలు అందించలేదని, చిన్నపిల్లలకు పాలు కూడా పంపిణీ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఏర్పాట్లు సరిగా లేకపోవడంతో క్యూలైన్లలో గంటలుగంటలు ఉండలేక స్వామివారిని దర్శనం చేసుకోలేక వెలుపలకు వచ్చామని వాపోయాడు.

# పద్మావతిఅమ్మవారి కుంకుమార్చన సేవలో మాజీ గవర్నర్ నరసింహన్

**తిరుమల,సెప్టెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ గవర్నర్ ఇఎస్‌ఎల్ నరసింహన్ కుటుంబంతో కలసి సోమవారం తిరుచానూరు పద్మావతిఅమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆయన కుటుంబసమేతంగా ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఆలయ ఎఇఒ రమేశ్ అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనసేవలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా గవర్నర్ పదవినుండి విశ్రాంతి తీసుకోవడంతో సుదీర్ఘకాలం తరువాత మాజీ గవర్నర్ దేవుని దర్శనానికి రావడంతో పలువురు ఆయనను ఆత్మీయంగా పలకరించారు.

# గాయపడ్డ వారికి ఎమ్మెల్యే సోమిరెడ్డి పరామర్శ



**మనుబోలు (నెల్లూరు), సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలు కోదండరామపురం బీసీ కాలనీలో వినాయక చవితి నిమజ్జనంలో టపాసులు పేలి గాయపడ్డ వారిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. స్థానిక బీసీ కాలనీలో ఆదివారం రాత్రి వినాయకుడి నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లే సమయంలో టపాసులు కాల్చే ప్రయత్నంలో ఒక ఆకాజువ్వా కరెంటు వైర్లకు తగిలి దాని నిప్పురవ్వలు గోడపక్కన టపాసుపై పడి బాణసంచా పేలింది. ఈ ఘటనలో సుమారు 22 మంది గాయపడ్డారు. బాలాయిపల్లి మండలం పిగలం గ్రామానికి చెందిన ఉమామహేష్ అనే బాలుడు దర్మరణం చెందాడు. అలాగే ఈ ప్రమాదంలో బీసీ కాలనీకి చెందిన 21 మంది గాయపడ్డారు. వీరిలో చాలా మంది చెవ్వులు వినపడక, కొందరికి చేతులు, కాళ్ళకు దెబ్బలు తగిలాయి. వీరందరిని పరామర్శించేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి బీసీ కాలనీలో ఇంటి దగ్గర ఉన్న క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఉత్సవాలు, ఊరేగింపులలో టపాసులు కాల్చే విధానానికి స్వస్తి చెప్పాలన్నారు. తాను ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో ఒక ఆకాజువ్వ తన నెత్తిన పడి గాయమైంది గుర్తు చేశారు. సంతోషం ఉండొచ్చుగాని హద్దులు దాటకూడదని హితవు చెప్పారు. బాణసంచా పేలిన ఘటనలో ఉమామహేషన అనే బాలుడు చనిపోవడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ళ తల్లిదండ్రులకు ఆ పిల్లవాడు లేని లోటును మనం తీర్చలేమని, ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. కలెక్టర్‌తో మాట్లాడి క్షతగాత్రుడికి ఏమైనా సాయం చేసేందుకు ప్రయత్నిస్తానని, నెల్లూరు ఆసుపత్రిలో ఉండేవారిని పరామర్శిస్తానని సోమిరెడ్డి చెప్పారు. ముందుగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కాలనీకి రాగానే బాణసంచా పేలి ధ్వంసమైన మోటారు సైకిల్, ఇళ్లు, గాయపడ్డ వారిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సీఐ రాంబాబు ఎమ్మెల్యే సోమిరెడ్డికి బాణసంచా పేలుడు ఎలా జరిగిందనేది వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, తిరుపతిపార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి,

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, తిక్కవరపు శ్రీదర్‌రెడ్డి, ఎల్‌ఎన్‌పురం సర్పంచ్ కే.సునీల్, మాజీ సొసైటీ అధ్యక్షులు ముంగర విజయభాస్కర్‌రెడ్డి, ఏ.సురేష్, పొన్నూరు అశోక్, కలికి రమేష్‌రెడ్డి, కలికి సుధీర్‌రెడ్డి, పుట్టా మస్తాన్, వీఆర్వోలు నాగార్జునరెడ్డి, మురళి, తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల రూపు రేఖల్లో మార్పులు

**విజయవాడ సెప్టెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పాత పద్ధతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసింది. క్రమంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారుల సిటింగ్ విధానంలో మార్పులను అమలు చేస్తున్నారు.రిజిస్ట్రేషన్ అధికార కార్యాలయాల్లో కార్పొరేట్ తరహాలో ఏర్పాటు చేసారుజ.న్యాయస్థానాల్లో జడ్జిలు తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చునే విధానానికి స్టాంపులు రిజిస్ట్రేషన్‌ల శాఖ ఇక అనుసరించకూడదని నిర్ణయించింది.ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా ప్రత్యేక అధ్యయనం చేసారు.అనంతరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు రూపురేఖలు మార్చే అంశంపై ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా మంత్రి అనగని సత్య ప్రసాద్ ప్రతిపాదనలు పంపారు. క్షేత్రస్థాయి పర్యటనలు నేపథ్యంలో తాము గమనించిన ఆఫీస్ సెటప్‌లో మార్పులు తీసుకురావాలని నిర్ణయం తీసుకుని అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ఉన్నట్టుగానే సబ్ రిజిస్ట్రార్ల సీటింగ్ ఆరేంజ్మెంట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ పేర్కొనింది. ఇక, సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్యులేననే భావన కలిగేలా రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. సబ్ రిజిస్ట్రార్‌కు ఉన్న ఎత్తైన పోడియం సీటింగ్ చుట్టూ వున్న రెడ్ క్లాత్ తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. సబ్ రిజిస్ట్రార్ చైర్ కూడా ఫ్లోర్ హైట్‌లో ఉండాలని ఆయన చుట్టూ ఎలాంటి పార్టిషన్ ఉండకూడదని ఆదేశాలు ఇచ్చింది. భూములు రిజిస్ట్రేషన్‌ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయ వచ్చేలా చేసే సామాన్య ప్రజలకు ఆఫీస్‌లో అత్యధిక గౌరవం ఉండాలని అని వెల్లడించింది. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యే వరకు వచ్చినవారు నిలబడి వుండే విధానానికి స్వస్తి పలికారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే వారికి టీ, మంచినీరు ఆఫర్ చేసి గౌరవించాలని ఈ మేరకు రెవెన్యూ స్పెషల్ ఆర్పీ ఉత్తర్వులు జారీ చేశారు.



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు గతంలో, ఇప్పుడు

# విద్యారంగ నిపుణులు విసిలుగా నియమించేందుకు నోటిఫికేషన్ : మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో విశ్వవిద్యాలయాలు గత ఐదేళ్ళుగా రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారినట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఈ పరిస్థితిలో మార్పుకు విశ్వవిద్యాలయాలను పూర్తిగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా రాజకీయాలకతీతంగా విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. పరిశోధనపై దృష్టి సారించి,ర్యాంకింగ్స్ మెరుగుపర్చడమే త ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రం లోని వర్శిటీలను జాతీయ,అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉన్న ఆచార్యుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. ఇందుకు సంబంధించి ధరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28 చివరి తేదీ అని మంత్రి నారా లోకేష్ తెలిపారు.


**U GRO CAPITAL LIMITED**

4వ అంతస్తు, టవర్ 3, ఈక్వినాక్స్ బిజినెస్ పార్క్, LBS రోడ్, కుర్లా, ముంబై 400070

**డిమాండ్ ప్రకటన**

ది సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్") యొక్క ఏర్పాట్లు క్రింద. చట్టం క్రింద U GRO క్యాపిటల్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున క్రింది సంతకందారుడు మరియు నిబంధన 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)కు సంబంధిత నోటీస్(లు) పేర్కొనబడిన మొత్తాన్ని సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్(లు)జారీ చేసారు. దిగువ సంతకందారుడు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీస్(లు) యొక్క సర్వీస్‌ను కావాలని తప్పించుకుంటున్నారని నమ్ముతూ అందువలన నిబంధనల ప్రకారం డిమాండ్ నోటీస్ యొక్క సర్వీస్ ఎఫిక్స్ చేయడం మరియు ప్రచురించడం కారణమైనట్లు ప్రకటించారు. డిమాండ్ నోటీస్(లు)లోని విషయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| రుణగ్రహీత(లు) & LAN | డిమాండ్ నోటీస్ తేదీ మరియు సొమ్ము |
|---|---|
| 1) PMR లైఫ్ కేర్ హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్ 2) మునిరామయ్య పిల్లి 3) దుర్గా భవాని గద్దల LAN : HCFVJYMLN00001027091 HCFHYDMLN00001034973 | డిమాండ్ నోటీస్ తేది: 06.08.2024 మొత్తం: రూ.54,13,732/- (రూపాయలు యాభై నాలుగు లక్షల పదమూడు వేల ఏడు వందల ముప్పై రెండు మాత్రమే) 05.08.2024 నాటికి |
| సెక్యూర్ ఆస్తి(లు) వివరణ | |
| తయారీ: ASCULAP మెడికల్స్ మోడల్: 1) అర్థో అనుబంధాలతో అపరేషన్ థియేటర్ టేబుల్. తయారీ: KOMFY సర్జికల్స్. 2) ఎనస్తీసియా వర్క్ స్టేషన్. తయారీ: BPL మోడల్: EFLO-6 S.No. FNTE1L2208. 3) C-ARM మెషీన్. తయారీ: ALLENGERS. మోడల్: HF49-SR S.No. 2K22031769SR-DC. 4) ICU వెంటిలేటర్. తయారీ: మ్యాక్స్ మోడల్: ప్రొటాన్ ప్లస్ S.No. 6144/8/2021. 5) వెస్సెల్ సీలింగ్ కాటిరీ. తయారీ: షాల్యా. మోడల్: SIGMA+V S.No. SV22D02AX(V.2.8). 6) సెమి ఆటో బయోకెమిస్ట్రీ ఎనలైజర్. తయారీ: బయోల్విర్. మోడల్: బయోల్విర్ 100 S.No. BA-CL-3130. 7) హెమటోలాజీ ఎనలైజర్. తయారీ: బయోజెనీ మోడల్: బొనవెరా కౌంట్. S.No. 3020ET-04544. 8) ఎలక్ట్రోలైట్ ఎనలైజర్. తయారీ: సెన్సకోర్. మోడల్: ST200 ప్లస్ S.No. ST-9714. 9) అర్థో డ్రిల్. తయారీ: మన్మన్ ఇండియా మోడల్: ORT-560. 10) లాపరోస్కోపీ సెట్: i. లెడ్ మోనిటర్. తయారీ: స్టోర్జ్ మోడల్: SC-WV 26-A1515 S.No. 11-185045. ii. కెమెరా సిస్టమ్. తయారీ: స్ట్రోజ్ మోడల్: TRICAM S.No. CLP017595. iii. క్సినాన్ లైట్ స్టోర్స్. తయారీ: స్టోర్జ్ మోడల్: 300 S.No. GE0616147. iv. CO2 ఇన్‌సఫ్లేటర్. తయారీ: స్ట్రోజ్ మోడల్: ఎండోఫ్లేటర్. S.No. EGDOFLATOR S.No. EG55947-C 11) లేపరోస్కోపీ టెలిస్కోప్ సెట్ లాపరోస్కోపీ ఇన్‌స్ట్రుమెంట్స్ సెట్‌తో. తయారీ: స్ట్రోజ్. S.No. 1354852. మోడల్: 1. ERCP స్కోప్. తయారీ: ఒలింపస్. మోడల్: 260 సిరీస్ (TJF-260V) 2) బ్రాంకోస్కోపీ సెట్. తయారీ: ఒలింపస్. మోడల్: 260 సిరీస్ (BF260). 3) హైస్టెరో స్కోపీ టెలిస్కోప్ సెట్. తయారీ: షూల్జీ. మోడల్: SCH2.9/302-4 4) సిస్టోస్కోపీ టెలిస్కోప్ సెట్, సిస్టోస్కోపీ ఇన్‌స్ట్రుమెంట్స్ సెట్‌తో. తయారీ: ష్కూల్జీ మోడల్: SCH-302- 4 MM. 5) CO2 ఇన్‌సఫ్లేటర్ 45L. తయారీ: స్ట్రైకర్. మోడల్: న్యూమోస్యూర్. 6) ENT టెలిస్కోప్. తయారీ: షూల్జీ. మోడల్: 302–417. 7) ఆర్త్రోస్కోపీ సెట్. తయారీ: స్ట్రైకర్. మోడల్: క్రాస్‌ఫైర్. టాక్స్ ఇన్‌వాయిస్: AM-SEP-171 టాక్స్ ఇన్‌వాయిస్: (QUO)-NOV/889 | |

రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా సూచించునది ఏమనగా డిమాండ్ నోటీస్(లు)కు అనుగుణంగా వ్యవహరించి మరియు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలో వర్తించే వడ్డీ, ఆలస్య చెల్లింపు పెనాల్టీ, బౌన్స్ ఛార్జీలు, ధర మరియు వ్యయాలు వగైరాతో కలిపి చెల్లింపు యొక్క రియలైజేషన్ తేదీ వరకు చెల్లించవలసినదిగా సూచించడమైనది. రుణగ్రహీత(లు) U GRO క్యాపిటల్ లిమిటెడ్ మరియు పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా గమనించి మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకొన్న రుణ సౌకర్యం U GRO క్యాపిటల్ లిమిటెడ్‌తో రుణగ్రహీత(లు)చే తనఖాపెట్టబడిన సెక్యూర్ ఆస్తి(లు), స్థిరాస్తి(లు) దాని సెక్యూర్ రుణంగా అమలుపరచవలెను. రుణగ్రహీత(లు) సకాలంలో వారి బాధ్యతలను నిర్వర్తించడంలో ఒకవేళ పూర్తిగా విఫలమైతే, U GRO క్యాపిటల్ లిమిటెడ్ చట్టం 13(4) సెక్షన్ క్రింద సంక్రమించిన అన్ని హక్కుల వినియోగించుకొని సెక్యూర్ ఆస్తి(లు) స్వాధీనం చేసుకొని చట్టప్రకారం అందుబాటులో ఉన్న ఏ పరిష్కారం నిమిత్తమైనా వాటిని అమ్మకం ద్వారా బదిలీకి పరిమితి అయి ఉండదు. మరియు రుణగ్రహీత(లు) నుండి రుణ ఖాతా బకాయి మొత్తాన్ని పూర్తి మొత్తం వసూలు నిమిత్తం దానిలో నిబంధనల ప్రకారం U GRO క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్ ఆస్తి(లు) ఎటాచ్ మరియు/లేదా సీల్‌కు అమ్మకం లేదా బదిలీకి ముందే ఎన్‌ఫోర్స్‌వేసే అధికారం కలిగి ఉన్నది. ఆపై సెక్యూర్ ఆస్తి(లు) విక్రయానికి సంబంధించి U GRO క్యాపిటల్ లిమిటెడ్ రుణ బకాయి వసూలుకు ఉపక్రమించేదానికి చట్టపరంగా ప్రత్యేక చర్యలు చేపట్టగలదు. ఒకవేళ సెక్యూర్ ఆస్తుల విలువ ఒకాయి మొత్తానికి సరిపోకపోయినట్లయితే U GRO క్యాపిటల్ లిమిటెడ్ మిగిలిన బకాయి సొమ్ము వసూలుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలు ఉపక్రమించే హక్కు కలిగి ఉంది. ఆ పరిష్కారం అదనమైనదిగా మరియు స్వతంత్రమైనదిగా అన్ని పరిష్కారాలకంటే U GRO క్యాపిటల్ లిమిటెడ్ వ్యవహరించే హక్కు కలిగి ఉంది. సెక్యూర్ ఆస్తి(లు) తిరిగి పొందదానికి కాలలభ్యతకు సంబంధించి సెక్షన్ 13(8) సౌకర్యాన్ని రుణగ్రహీత(లు), దృష్టికి తీసుకురావడమైనది. మరియు తదుపరి చట్టం యొక్క 13(13) ప్రకారం రుణగ్రహీత(లు) U GRO క్యాపిటల్ లిమిటెడ్ నుండి రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా సెక్యూర్ ఆస్తి(లు) ఏదైనా (సాధారణ వ్యాపార వ్యవహారాలు కాకుండా) ఇతరత్రా లేదా అమ్మకం, లీజు ఏ మార్గంలో అయినా బదిలీ లేదా ఆస్తు(లు)తో ఎటువంటి లావాదేవీలు, పరిష్కారాలకు చట్టప్రకారం నిలుపుదల/నిషేధింపబడినారు. మరియు అటువంటి లావాదేవీలు జరిపినట్లయితే చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద నేరుగా శిక్షార్హులు కావలసి ఉంటుందని హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీస్(లు) కాపీ క్రింది సంతకందారుని వద్ద అందుబాటులో ఉంది. రుణగ్రహీత(లు) కాపీ కావాలనుకుంటే దిగువ సంతకందారుని నుంచి పొందవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- రామ్‌లాల్ గుప్తా (అధీకృత అధికారి
తేది: 17.09.2024 U GRO క్యాపిటల్ లిమిటెడ్ తరఫున (authorised.officer@ugrocapital.com)

వార్త

పెద్దగా అరచి, తన వాదన నమ్మాలని చూసేవారి వాదం ఎప్పుడూ బలం లేనిదే.

-హెన్‌టైన్

# ప్రజలకు దూరమవుతున్న ప్రభుత్వవిద్య

రాజకీయ నాయకుడు రాబోయే ఎన్నికలగూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞుడు భావితరాల భవిష్యత్ గురించి మదనపడుతుంటాడు. దిగజారిపోతున్న రాజకీయ ప్రమాణాలు, ఇతర విభాగాలతోపాటు విద్యా రంగంపై కూడా ప్రభావం చూపిస్తున్నాయి. విద్యాప్రమాణాలు కాపాడుతామని, అందుకు ఎన్నో కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. ప్రధానంగా ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయనేందుకు యేడాదియేడాదికి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండడం నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి, ఆరాధించిన విద్యను రానురాను అంగడి సరుకుగా మార్చివేస్తున్నారు. ప్రస్తుతం విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగురాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా విస్తరించిపోతున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారంచేసేవారు అన్నింటి కంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యంగల అధికారగణంఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధాలు లేకుండా కేవలం సేవాదృక్పథంతో విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు, సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ఇక ప్రభుత్వరంగంలో కూడా అప్పట్లో అంతో ఇంతో పటిష్టంగా నడిచేవి. కానీ రానురాను పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, చాలీచాలని బోధనా సిబ్బంది, వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. బీదాబిక్కి జనంతోపాటు నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపు మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేనివారు, మరోదారి లేనివారు, విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాదియేడాదికిప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. అధికార లెక్కల ప్రకారమే 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్పైలక్షల డెబ్బైఎనిమిదివేల నూట ఎనభైతొమ్మిది మంది ఉండగా ప్రైవేట్ బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైఏడువేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. 2022-23 విద్యాసంవత్సరంలో నాటి ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య కంటే ప్రైవేట్ స్కూల్స్‌లో పెరిగిపోయింది. సర్కారు బడుల్లో కంటే ప్రైవేట్ బడుల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూళ్లలో చేరేవారి సంఖ్య మరింతగా తగ్గింది. సర్కారు బడుల్లో ఇరవైఆరు లక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రైవేట్‌లో ఏకంగా ముప్పైనాలుగు లక్షలకు ప్రవేశాలు పెరిగిపోయాయి. అంటే దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లలో ఏడులక్షల మందికిపైగా ఎక్కువ మందిచేరారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఇరవైఆరువేల రెండువందల ఎనభైఏడు ప్రభుత్వ పాఠశాలలుండగా, వందమంది విద్యార్థులు దాటని పాఠశాలలు కేవలం ఐదువేల మూడువందల అరవై మాత్రమే ఉన్నాయి. ఇక ఒక్కవిద్యార్థి కూడా లేని పాఠశాలలు 2023-24లో ఒకవెయ్యి రెండువందలపదమూడు ఉండగా తాజాగా ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు లేని బడులు సంఖ్య ఒక వెయ్యి ఎనిమిదివందల అరవై నాలుగుకు పెరిగింది. ఇలా యేటేటా విద్యార్థులు లేని బడుల సంఖ్య పెరిగిపోతున్నదంటే ప్రభుత్వ విద్య ఎటువైపు పయనిస్తున్నదో చెప్పకనే చెబుతున్నది. ఎందుకీ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకుకానీ ఇటు పాలకులకుకానీ తెలియందికాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చేసరికి కార్య రూపం దాల్చడంలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వాలు బడిబాట అంటూ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి వసతులు లేకపోవడంతో ప్రధానంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి విద్య అందించాలనే లక్ష్యం పూర్తికావడం కనుచూపు మేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. డిపెప్, ఎపెప్ సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు.

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

భగవంతుడు బంధువుల్ని ఇస్తాడు. స్నేహితుల్ని మనల్నే ఎంచుకోమంటాడు. ఎందుకంటే స్నేహితులు ఆత్మబంధువులు.



మార్టిన్ లూథర్‌కింగ్

# ప్రజావాక్కు



### భారం పడుతుంది

కొత్త ప్రభుత్వం ఆస్తి పన్నుపై కొత్త నిర్ణయం తీసుకుంది. గతంలో ఆరు నెలలుకు యేడాదికి ఒకసారి చెల్లించే ఆస్తిపన్నుఇకపై నెలనెలా కట్టాలని ప్రతిపాదించింది. కానీ ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. పేద, మధ్యతరగతి ప్రజలపై ఇది ఎంతో భారంపడుతుంది. చిన్నాచితకా ఆదాయం వారికి ప్రతీనెలా పన్ను వెసులుబాటు కాదు. అదీ కాక మళ్లీ ఈపన్ను కట్టుటకు మీసేవలను ఆశ్రయించాలి. దానికి కొంత రుసుము చెల్లించాలి. ప్రతినెలా బిల్లులు పంపడం, వసూలు చేయడం వల్లసిబ్బందికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఆ బిల్లులు అందుకోవడం దాచుకోవడం ప్రజలకు ఇబ్బంది అవుతుంది. కావునా ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై పునరాలోచించాలి. దీన్ని నివాస గృహాలకు కాకుండా వాణిజ్య భవనాలకు వర్తింప చేయడం మంచిది. నివాసాలకు ఆరు నెలలు లేదా యేడాది పాత విధానంలోనే పన్నులు వసూలు చేయాలి.

-శిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### నిమజ్జనానికి ఏర్పాట్లు అవసరం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ జిల్లా కేంద్రాలలో క్రేన్‌లు ఏర్పాటు చేసి, చెరువులచుట్టూ ఫెన్సింగ్ చేసి ప్రమాదాలు జరగకుండా నిమజ్జనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి. హైదరాబాద్‌లో వినాయకుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కావునా ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తూ ట్యాంక్ బండ్‌కు వచ్చే భక్తులకు తాగునీళ్ల, లైట్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరిగేలా ప్రభుత్వం చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### దేవాలయాల భూములను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి, అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి. ఈ కారణంగా దేవాలయాలు తమ పూజాకార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి. భూముల ఆక్రమణలను నివారించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి. భూముల రక్షణకోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి.

-సి. రాజశేఖర్ రెడ్డి, విశాఖపట్నం

### తెగేదాకా లాగడం మంచిది కాదేమో

పశ్చిమబెంగాల్‌లో తమ సహచర వైద్యురాలని పొట్టనబెట్టుకున్న విషయమై గత నెల రోజులకు పైగా విధులకు దూరంగా ఉంటూ ఉద్యమం చేస్తున్న జూనియర్ డాక్టర్లు వెంటనే విధుల్లో చేరాలి. విధులకు హాజరు కావాలని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇప్పటికే సూచించింది. ఈ కేసులో సిబిఐ దర్యాప్తు వేగంగా సాగుతోంది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపాల్‌ను ఇప్పటికే తొలగించారు. పలువురిని అరెస్టు చేశారు. రోజురోజుకు ఉద్యమకారుల డిమాండ్లు మారుతూ పెరుగుతూపోతున్నాయి. ఇది సమంజసంగా లేదు. డిమాండ్లు పరిష్కరించుకోవడానికి పట్టువిడుపులు ప్రదర్శించాల్సి ఉంది. ఇప్పటికే వైద్య సేవలు అందక పదులసంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ప్రజల్ని ఇబ్బందిపెడుతున్న విషయాన్ని గుర్తెరగాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళలకు భరోసా ఇవ్వాలి

ముంబయి సినీ నటి కాదంబరి జెత్వాని, ఆమెకుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేసిన రాష్ట్ర పోలీసు అధికారులను ఎట్టకేలకు సస్పెండ్‌చేయడం శుభపరిణామం. ఒక్క అమరావతి మహిళా రైతులే కాదు, రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాల వైకాపా పాలనలో మహిళలపై వందల సంఖ్యలో దారుణాలు చోటు చేసుకున్నాయి. వీటికి నాటి పాలకుల వెన్నుదన్నులే ప్రధాన కారణం. ఇంతటి అమానవీయ, అధికార దుర్వినియోగానికి పాల్పడిన పాత్రధారులు, సూత్రధారులపై లోతైన దర్యాప్తు జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ప్రజలకు భద్రత, చట్టబద్ధ పాలనపై నమ్మకం, విశ్వాసం కలిగించవలసిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది. ముఖ్యంగా మహిళలకు రక్షణ, గౌరవప్రదంగా, నిర్భయంగా జీవించే భరోసా పాలకులు కల్పించాలి. అదే నిజమైన సంక్షేమం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ బిసి మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ బాలికల గురుకులాల, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు గురుకులాలలో, హాస్టల్లో తినడానికి నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయడానికి గాను ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, టీచింగ్ స్టాఫ్ అందరికీ ప్లేట్‌లు, గ్లాసులు సరఫరా చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

Jn??, ? ?`ƒ ˝??, < ¥? /"˝ `?J? ' '???
¤??·?C ?*Ł" N´ x??? ?"t?? ¢ u? '˝

# అస్తిత్వం కోల్పోతున్న విశ్వవిద్యాలయాలు

***భారతదేశం ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాల కోసం విదేశాల మీద అత్యధికంగా ఆధారపడాల్సి రావడానికి ఇదే ప్రధాన కారణం. విదేశాల్లోని భారతీయ విద్యార్థులు అద్భుత పరిశోధనలతో గొప్ప గొప్ప ఆవిష్కరణలతో సంచలనాలు సృష్టిస్తున్నారు. అలాంటి సంచలనాలు ఇప్పుడు భారతదేశంలో ఒక నోబెల్ బహుమతిని సాధించలేదు. సాధించే దిశగా ప్రయత్నం చేయాలి. విద్యార్థులను పరిశోధన రంగాలవైపు మళ్లించాలి. అన్నిరంగాలలో అభివృద్ధిపరచాలి. అలా చేసినప్పుడే విశ్వవిద్యాలయాలు ప్రపంచంలోనే అత్యున్నత స్థానాన్ని ఆక్రమిస్తాయి. ఇలా అన్ని రంగాలలోనూ, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచి ఉన్నత ప్రమాణాలకు పట్టం కడుతాయని ఆశిద్దాం.***



మోటె చిరంజీవి

విశ్వవిద్యాలయం అనగా ఉన్నత విద్యాభ్యాసం, పరిశోధనలు జరిపే విద్యాలయం. విశ్వవిద్యాలయాల్లో విద్య, విద్యాప్రమాణాలు చాలా వరకు దినదినం తగ్గిపోతూ విశ్వవిద్యాలయాల ప్రాధాన్యత తగ్గిపోతుంది. విశ్వవిద్యాలయాలు విద్యార్థుల భవితవ్యానికి, ఉన్నత విద్యను అందించడంలో పాటుపడుతున్నాయి. ఉన్నత విద్యను అందించడంలో మనదేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు మంచి గుర్తింపు ఉంది. అది ఇప్పటిది కాదు. ఉన్నత విద్యకు సంబంధించి ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్) ర్యాంకింగుల్లో కూడా భారత్ మంచి స్థానం సాధించింది. ఒకప్పుడు మనదేశం యావత్ ప్రపంచానికే దిక్సూచిగా వెలుగొందింది. నలంద, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలు 500యేళ్ల క్రితమే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులను ఆకర్షించాయి. అప్పుడున్న అత్యున్నత స్థాయి విద్యాప్రమాణాలు ఇప్పుడు చాలా వరకు తగ్గిపోతున్నాయి. నేటి విశ్వవిద్యాలయాల్లో విద్యావిధానం చూసినట్లయితే సమయానికి పరీక్షలు నిర్వహించక, సమయానికి ఫలితాలను అందించక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. నేటి విద్యావిధానంలో నాణ్యత లోపించింది. సమయపాలన పాటించకుండా వారికి తోచిన సమయంలో వచ్చి పాఠాలు బోధించడం ఒకటైతే, సిలబస్‌పూర్తి కాకముందే పరీక్షలు నిర్వహించడానికి టైంటేబుల్ ఇవ్వడం, దానిని పలుమార్లు వాయిదాలు వేయడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయాల పనితీరు కూడా అధ్వాన్నంగా తయారైంది. పాలనా అధికారులు లేక విద్యావిధానం రోజురోజుకి తగ్గిపోతుంది. విశ్వవిద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలని పిలుస్తున్న తరుణంలో విద్యాబుద్ధులు నేర్పే అధ్యాపకుల కొరతవల్ల పార్ట్‌టైం, కాంట్రాక్టు అధ్యాపకులతో విద్యగావించి నెట్టుకొస్తున్నారు. అంటే విశ్వవిద్యాలయాలు ఎంత దీనస్థితిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో పరిపాలన అధికారులు సరిగా లేక తరచూ యూనివర్సిటీ పరిధిలో ఏదో ఒక అల్లరి, అలజడులు జరుగుతున్నాయి. దీనికి యూనివర్సిటీలో గల ప్రొఫెసర్లు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. విద్యా విధానం మనం పరిశీలించినట్లయితే ఉదా జెఎన్‌టియు, హెచ్‌సియు వంటి వాటిలో సంవత్సరకాలానికి సంబంధించి అకాడమిక్ ఇయర్ క్యాలెండర్‌ను విడుదల చేయడం, ఏ బంద్‌లు వచ్చినా దానికి అనుకూలంగా తరగతులు నిర్వహించడం, సిలబస్ పూర్తిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి సకాలంలో వాటి ఫలితాలను అందించడం జరుగుతుంది. అయితే మిగతా యూనివర్సిటీలలో ఆ పరిస్థితి కనబడదు, ఏ బంద్‌లు వచ్చినా యూనివర్సిటీలకు బంద్ ప్రకటించడం, పరీక్షలు వాయిదా వేయడం ద్వారా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడడం మనకు కనిపిస్తుంది. పనితీరులో కూడా చాలా తప్పులుంటున్నాయి. ప్రస్తుతం డిగ్రీ విధానంలో సిబిసిఎస్ ద్వారా సెమిస్టర్ దేశవ్యాప్తంగా నడపడం జరుగుతుంది. అయితే ఇందులో ఆయా డిపార్ట్‌మెంట్ అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. కొన్ని డిపార్ట్‌మెంట్‌లో అవగాహన సదస్సులు నిర్వహించలేదు. అలాంటి తరుణంలో ఆయా సబ్జెక్టులలో ఎలా పరీక్ష ఉంటుంది. ఎలా పరీక్షను నిర్వహిస్తారు. ఇంటర్నెట్ మార్కు, ఇంటర్నల్ పరీక్షలు ఎలా నిర్వహించాలి. ఎన్ని నిర్వహించాలి. ప్రాక్టికల్స్‌లో ప్రశ్నాపత్రం ఏవిధంగా ఇవ్వాలి అనేఅంశాన్ని మరిచిపోయారు. అయినా ఇంటర్నల్ పరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షలు అయిపోయాయి. థియరీపరీక్షలలో కూడా అవగాహనకల్పించలేదు. వర్సిటీ ప్రాంగణాల్లో అందిస్తున్న కోర్సుల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో చేరుతున్న విశ్వవిద్యాలయ పిజి కళాశాలల్లోమాత్రం చాలాసీట్లు ఖాళీగానే ఉంటున్నాయి. ఎంబిఎ, ఎంసిఎ సీట్లు నిండటం లేదు. ఇలా చాలా కోర్సుల్లో చాలా సీట్లు ఖాళీగానే ఉన్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ కూడా ఒక



పద్ధతిగా జరగడం లేదని చెబుతున్నారు. ఒకసారి వారికి సమయం ఇవ్వడం, ఒకసారి సమయాన్ని తీసివేయడం అలాగే పక్కా షెడ్యూలు లేక కూడా అడ్మిషన్ ప్రక్రియలో నాణ్యత లోపించింది. పిహెచ్‌డి విషయానికి వస్తే పరీక్షలు జరిగిన కొన్ని సంవత్సరాల తర్వాత అడ్మిషన్లు ప్రారంభించడం జరిగింది. పిహెచ్‌డి కోసం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌ను పెడదామంటే విద్యార్థులు దాన్ని వ్యతిరేకిస్తున్నారు. అంటే మంచి జ్ఞానం కలిగిన విద్యార్థులు కాకుండా ఎవరికి పడితే వారికి పిహెచ్‌డి ఇచ్చే సంస్కృతివిడనాడాలి. విద్యా నాణ్యత ఎందుకంటే యూనివర్సిటీలలో చాలామట్టుకు సరైన అధ్యాపకులు లేక పార్ట్‌టైం, కాంట్రాక్టు అధ్యాపకులచే గత కొన్ని సంవత్సరాల నుండి విద్యాబోధన గావిస్తున్నారు. అలాగే విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా లేవు. ఆ దిశగా అనగా అవి పెంపొందించే దిశగా విద్యావిధానం సాగడం లేదు. క్లాసులు తీసుకున్నామా? జీతాలు వచ్చాయా? అనేది ఆలోచిస్తున్నారు తప్పితే యూనివర్సిటీలలో ర్యాంకులువచ్చే దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోకి తమ పిల్లలను పంపని సంపన్నులు సహజంగానే వాటిలో నాణ్యమైన విద్య అవసరాన్ని గుర్తించడం లేదు. అసలు ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. తమ పిల్లలు చదువుకునే ఉన్నత విద్యాసంస్థల్లో మాత్రం సామాజిక విద్యాబోధనను కోరుకుంటున్నారు. అయితే నేటి విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత, నైపుణ్యాలు లేని అధ్యాపకులతో బోధన విద్యార్థులకు విశ్వవిద్యాలయాల్లో వసతులు లేక, వారికి మంచి బోధన అందటం లేదు. అత్యధిక మార్కులు, ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలే ఏకైక లక్ష్యంగా మారడంతో విద్యార్థులు, శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్నారు. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి అధ్యాపకులు గాని, సంబంధిత అధికారులుగాని ప్రయత్నిస్తున్న దాఖలాలు లేవు. ఉన్నత విద్యాసంస్థలుఇలా తయారయ్యాయి కనుకే దేశంలో గొప్ప వైజ్ఞానికులు మేధావులు రానురాను విశ్వవిద్యాలయాల్లో కనుమరుగవుతున్నారు. యూనివర్సిటీలలో ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపకుల ఖాళీలు ఎక్కువగా ఉన్నాయి. ఇవన్నీ భర్తీ చేసేది ఎప్పుడు అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఒకవేళ భర్తీ చేస్తే నిరుద్యోగులకు నీడనిచ్చిన వారవుతారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుంది. ఈ పోస్టులను భర్తీ చేస్తేనాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించవచ్చు. ఇప్పుడున్న గణాంకాల ప్రకారం దేశం మొత్తంమీద 1100కుపైగా విశ్వవిద్యాలయాలు, 40 వేలకుపైగా కళాశాలలున్నాయి. కాని యుజిసి ద్వారా నిధులు పొందుతున్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, 28శాతం మాత్రమే. సరిపడ నిధులు కూడా విశ్వవిద్యాలయాలకు రాకపోవడంవల్ల విశ్వవిద్యాలయాల్లో సమయానికి పరీక్షలు నిర్వహించక సరైన సమయంలో వాటి ఫలితాలను అందించక విద్యార్థులు ఒక సంవవత్సర కాలాన్ని పోగొట్టుకుంటున్నారు. పరిశోధనలకు, పరిశోధక విద్యార్థులకు నిధులను చాలా తక్కువగా కేటాయించడం వల్ల మన దేశ యువత బయటి దేశాలలో పరిశోధనలు చేసి మంచి పేరు తెచ్చుకుంటున్నారు. కానీ మనం దేశంలో ఆ పరిస్థితి లేదు. ఎంతో తెలివిఉన్నా కాని అరకొర వసతులతో తన పరిశోధనను పూర్తిచేస్తున్నారు. వారిలో ఉన్న సృజనాత్మకత, పరిశోధన శక్తినిసరిగా వెలికితీయలేకపోతున్నారు. ఏదిఏమైనప్పటికీ విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలా చేస్తేనే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. అందుకోసం ప్రభుత్వం కొన్ని ఆర్థిక నిర్ణయాలు, తద్వారా కొంత మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడున్న బడ్జెట్‌లో విద్యా వ్యవస్థకు, పరిశోధనలకై అధికంగా బడ్జెట్ కేటాయించాలి. కొత్త పరిశోధనలకై ప్రోత్సహించాలి. అప్పుడే కొత్త ఆవిష్కరణలు జరుగుతాయి. విశ్వవిద్యాలయాలు మెరుగుపరచడానికి వెంటనే శాశ్వత అధ్యాపకులను నియమించాలి. విసిల నియామకంలో రాజకీయ ప్రజాప్రతినిధుల జోక్యం ఉండకుండా ఉంటే మంచి లక్షణాలు, ఉత్తమ అనుభవం ఉన్నవారు విసిలు అవుతారు. తద్వారా విశ్వవిద్యాలయాలు మెరుగుపడుతున్నాయి. భారతదేశం ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాల కోసం విదేశాల మీద అత్యధికంగా ఆధారపడాల్సి రావడానికి ఇదే ప్రధాన కారణం. విదేశాల్లోని భారతీయ విద్యార్థులు అద్భుత పరిశోధనలతో గొప్ప గొప్ప ఆవిష్కరణలతో సంచలనాలు సృష్టిస్తున్నారు. అలాంటి సంచలనాలు ఇప్పుడు భారతదేశంలో ఒక నోబెల్ బహుమతిని సాధించలేదు. సాధించే దిశగా ప్రయత్నం చేయాలి. విద్యార్థులను పరిశోధన రంగాలవైపు మళ్లించాలి. అన్నిరంగాలలో అభివృద్ధిపరచాలి. అలా చేసినప్పుడే విశ్వవిద్యాలయాలు ప్రపంచంలోనే అత్యున్నత స్థానాన్ని ఆక్రమిస్తాయి. ఇలా అన్ని రంగాలలోనూ, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచి ఉన్నత ప్రమాణాలకు పట్టం కడుతాయని ఆశిద్దాం.

# వ్యవసాయంపై యువరైతుల్లో తగ్గుతున్న ఆసక్తి

జోస్యుల వేణుగోపాల్

అనేక రకాల కారణాలవల్ల గ్రామీణ యువత వ్యవసాయ వృత్తిని స్వీకరించకుండా పట్టణాలకు, నగరాలకు వలసబాట పడుతున్నారు. తరతరాలుగా ప్రభుత్వాలు కేటాయించిన ఎసైన్డ్ భూములలో వ్యవసాయం చేసుకుంటూ ఉపాధిపొందుతున్న రైతులు కొత్తప్రభుత్వాలు వచ్చినప్పుడల్లా నయానో, భయానో గృహనిర్మాణాలు, ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణాల పేరుతో రైతుల వద్ద తక్కువ రేటుకు భూములు లాక్కుంటున్న కారణంగా వ్యవసాయభూమి విస్తీర్ణం తగ్గిపోయి, సొంత పొలం లేక, కౌలుకు పంట భూమి దొరక్క అక్కడే భూస్వాముల వద్ద రోజువారీ కూలీలుగా మారుతూ తమపిల్లలను చదువులకోసం పట్టణాలకు పంపుతున్నారు. ప్రభుత్వాల అవగాహనా లేమి, అలసత్వ విధానాలతో, శాస్త్రీయతను కోల్పోయిన వ్యవసాయం నీటి వనరులు లేక కల్తీ విత్తనాలు, ఎరువుల బారిన పడి నష్టాలను చవిచూస్తున్న రైతు యువకులు వార సత్వపు కాడి మోపు కిందపడేసి మరో ఉపాధి కోసంవలస పడుతున్నారు. మారుతున్న టెక్నాలజీని గమనిస్తూ నగరా లపై మోజుతో గ్రామీణప్రాంతాల్లో నివసిస్తున్నవారిలో డెబ్బై శాతం యువత తమ జీవనవిధానంలో స్పష్టమైన మార్పును కోరుకుంటున్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల బారినపడి నష్టపోయిన రైతులను ఆదుకోవడం, జిల్లాలోని భౌగోళిక పరిస్థితులను బట్టి ఏ పంటకు అనుకూలమో, సంవత్సరానికి ఎన్నిసార్లు పండుతాయో, ఏధాన్యం ఎంత దిగుబడి వస్తుందో మానిటరింగ్ చేయడం, ధాన్యం నిల్వలకు శీతల గిడ్డంగులు, పండిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆపన్నహస్తం అందిస్తే యువత ఆకర్షితులవుతారు. సొంత పొలం లేని రైతులు కుటుంబం మొత్తం పనిచేసినా పూట గడవని పరిస్థితుల్లో తమ పిల్లలు ఈ వృత్తిలో కొనసాగడానికి సుతరాము ఇష్టపడడం లేదు. ఎన్నో యేళ్లుగా సరిహద్దు సమస్యలు, కోర్టుల వివాదాలతో వేల ఎకరాలు బీడు భూములుగా ఉన్నా పాసు పుస్తకాలపై తమ పార్టీ ఫొటోలను ముద్రించుకునే త్వరిత కార్యాచరణ, శ్రద్ధ, సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు కనబరచడం లేదు. ఆర్థిక ఇబ్బందులతో భూస్వాముల దగ్గర తాకట్టుపెట్టిన పొలాలు పెరిగినవడ్డీలతో తిరిగిపొందే ఆర్థికస్థితి లేక, ప్రభుత్వాలు పట్టించుకోక చిన్నసన్నకారు రైతులందరూ చేతులెత్తేస్తున్నారు. అప్పుల పెట్టుబడితో వేసినపంట ఉపద్రవాలతో చేతికి రాక ఆత్మహత్యేశరణ్యంగా కాలంవెళ్లబుచ్చుతున్న రైతులు ఒక జూదంలా తయారైన ఈ వ్యవసాయవృత్తికి తమ వారసత్వాన్ని ఈబాధ్యతల్లోనే కొనసాగమని కోరడంలేదు. నీటి కాలువల పారుదల లేక, చెరువులు, కుంటలు దిగుడుబావుల నీపూడిపోయి భూగర్భజలాలు లభ్యంకాక, వెలిగొండ లాంటి నీటి ప్రాజెక్టుల నిర్మాణాలు ఎప్పటికప్పుడు కొత్తగా నామకరణం చేసుకుంటూ రాజకీయ వైకుంఠపాళిలోపైకి, కిందకు జరుగుతూ దశాబ్దాలు దొర్లుతున్నాయి. రైతులను కూడా ఆకలిచల్లార్చే ఉచితాల ఉచ్చులోకి పంపకుండా, ఆశల ఆశయాలు నెరవేర్చగలిగే ప్రభుత్వాలు కార్యాచరణలు వ్యవసాయానికి ఊతమిచ్చి, గ్రామీణయువత కూడాఉత్సాహం చూపించి వృత్తిలో కొనసాగితే ఇది రైతుభారతమవుతుంది.

# ఆర్థికమాంద్యం తగ్గించే ఉత్సవాలు!

నేదునూరి కనకయ్య

దశాబ్దాలుగా వినాయక చవితి పండుగ అన్ని వర్గాల వారు దేశవ్యాప్తంగా జరుపుకునే హిందువుల పర్వదినాల్లో ప్రముఖమైంది. 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ వినాయక చవితిని బహిరంగ ప్రదేశాల్లో జరిపారు. మరాఠా ప్రజలపై మొఘల్ రాజుల దాష్టికాలకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టారు. దేశ స్వతంత్ర కాంక్షను రగిలించడంకోసం బ్రిటిష్ బానిసత్వానికి వ్యతిరేకంగా యువతను ఏకం చేసేందుకు 1893లో మహారాష్ట్ర పూణే కేంద్రంగా సర్వ జనైఖ్య గణేష్ ఉత్సవాలు జరిగాయి. ఈ వేడుకల్లో కుల మతాలకు అతీతంగా అందరు పాల్గొన్నారు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ గణేష్ ఉత్సవానికి జాతీయస్థాయి గుర్తింపు తేవడంలో కీలకపాత్ర పోషించారు. క్రమేణా వినాయక నవరాత్రులు మహారాష్ట్ర సరిహద్దులు లాంటి దేశమంతటా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. హైదరాబాద్‌లో వినాయకుని వేడుకలు సిటీ పాత బస్తీ శాలిబండ దగ్గర ఉన్న గుణవర్ధక్ సంస్థను 1895 ఉగాది రోజున స్థాపించారు. గుణవర్ధక్ సంస్థ వినాయక ఉత్సవాలను నిర్వహించడం ప్రారంభించింది. భాగ్యనగర్ గణేశ్‌ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగింది. భారతదేశంలో తరతరాలుగా వస్తున్న అద్భుతమైన ఆధ్యాత్మిక ఉత్సవం, లక్షలాది కుటుంబాల్లో సంతోషాలు, సంబరాలు తీసుకొస్తుంది. వ్యక్తుల్లో ఆధ్యాత్మికత, సమర్పణభావం, దానగుణం, భక్తి భావాన్ని ప్రకటించడానికి వినాయక చవితి వేదికగా నిలవడం విశేషం. వినాయక చవితి పండగ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక కార్యకలాపాలకు ఊతంగా నిలిచిందని చెప్పవచ్చు. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి 'ఉత్పత్తి వినియోగం' పంపిణీ కార్యక్రమాలకు ఉద్దీపనంగా నిలిచిన ఓ ఆర్థిక విప్లవం అని ఎలాంటి సందేహం లేకుండా చెప్పొచ్చు. ఏటికాయేడు భారీగా వ్యాపారం జరిగే ఈ పండుగ ఈసారి దేశవ్యాప్తంగా ఎంత మొత్తంలో బిజినెస్ జరుగుతుందో తెలుసా? అక్షరాలా లక్ష కోట్ల రూపాయలని ఓ అంచనా. గణేష్ ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. ప్రజలు వివిధ వస్తువులు సేవల ఉత్పత్తుల్లో పాల్గొంటున్నారు. వస్తువుల ఉత్పత్తులు సేవలు కొనుగోలు, రవాణా, సంగీతం, కూరగాయలు, వినాయక మండపాల నిర్మాణం, అలంకరణ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. దేశ జాతీయ 'సాంస్కృతిక' వారసత్వ పండుగల్లో బడుగు బలహీన వర్గాలు వారు, 'వనవాసీలు' మహిళలు ఏదోఒక ఆర్థికకార్యక్రమంలో పాల్గొంటున్నారు. కాబట్టి ఈ పండుగ సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి నమూనాకు ఒక



ఉదాహరణగా పేర్కొనవచ్చు. వేల కుటుంబాలకు ప్రత్యక్ష పరోక్ష ఉపాధి దొరుకుతుంది. ఆదాయాలు పెరిగి కొనుగోలు శక్తి జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వినాయక చవితి పర్వదినానికి ప్రత్యక్ష పాత్ర ఉంది. రకరకాల పనులు చేసుకునే వారికి ఈ చవితి సరిసంపదలను తీసుకొస్తుంది. ప్రతి కుటుంబంలో 3-15మంది విగ్రహాల తయారీలో కార్మికులుగా పనిచేస్తున్నారు. కొన్ని లక్షలమంది కార్మికులు ఆరునుండి 10 నెలల పాటు ఉపాధి పొందుతున్నారు. ఎక్కువ మంది కార్మికులు వంశపారంపర్యగా విగ్రహాల తయారీలో కొనసాగుతున్నారు. విగ్రహాలు వాటి డిజైన్ చేసేవారు, వారి సహాయకులు, రంగులు అమ్మేవారు, వాటిని వేసేవారు, మంటపాలు వేసే మేదరులు, మట్టిని అందించే కుమ్మరులకు పని దొరుకుతుంది. వీరితోపాటు పందిళ్లు వేసేవారు, సన్నాయి, బ్యాండ్ మేళం వారికి, బట్టలుకుట్టే వారికి పని లభిస్తుంది. వినాయక చవితి ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి వినియోగం ఆదాయ సృష్టికి దోహదపడుతుంది. దేవుడి అలంకరణకు పూలు కావాలి కాబట్టి ఉద్యానవన పంటలకు డిమాండ్ ఏర్పడుతుంది. ఉద్యానవన పంటలు పండించే రైతులకు ఈకాలంలో మంచి వ్యాపారం జరిగి వారికి ఆదాయం చేకూరుతుంది. అలాగే పూలు అమ్మేవాళ్లు పూల దండలు అల్లేవారు, పూలతో అలంకరణ చేసేవారికి డిమాండ్ ఉంటుంది. ప్రతీ మండపంతోపాటు దాని ముందు వేసే రకరకాల విద్యుత్ దీపాల అలంకరణలు కొత్త శోభను తీసుకొస్తుంది. ఆయా వ్యాపారాలు చేసేవారికి ఈ సీజన్ మంచి గిరాకీ ఇస్తుంది. అలాగే కొబ్బరికాయలు, రకరకాల పళ్లు, పూజచేసే పత్రి, మామిడాకులు, ఇలా వీనటన్నింటిని పండించే సన్నకారు రైతులకు ఇదో మంచి సీజన్. సన్నకారు రైతులకు ఆర్థిక ఆసరా ఏర్పడుతుంది. వారి ఆదాయాలు పెరుగుతాయి. దాదాపు ప్రతీ వినాయక మండపంలో అన్న సంతర్పణ జరుగుతుంది. భక్తులంతా కలిసి సామూహిక భోజనాలు చేస్తారు. సమాజంలో సమష్టి భావన బలపడి సామరస్యత పెరుగుతుంది. ఈ పండుగ సమయంలో వంట మనుషులకు, వారి సహాయకులకు టెంట్‌హౌజ్‌లకు భలే గిట్టుబాటవుతుంది. నవరాత్రుల్లో పూజలు చేసే పురోహితులు, బ్రాహ్మణ పండితులకు తగిన గౌరవం వినాయకచవితి ఇస్తుంది. తగిన సంభావణలతో వారు సంతోషంగా ఉంటారు. ఇకవిగ్రహాలు తీసుకొచ్చేటప్పుడు నిమజ్జనాలు చేసే సమయంలోనూ, ట్రాలీలు, లారీలు, ఇతర వాహనాలకు భారీగా డిమాండ్ ఉంటుంది. చివరకు రోజువారీ కూలీలు సైతం ఈ చవితిలో ఎంతో కొంత సంపాదించుకుంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎన్నో అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఆర్థిక మాంద్యం ఉచ్చులో చిక్కుకుంటున్నా మనదేశంలో అలాంటి కష్టాలు అంతగా లేకపోవడానికి ఇలాంటి పండుగలు, పర్వదినాలే కీలక పాత్ర పోషిస్తాయని చెప్పడంలో అనుమానాలు అక్కర్లేదు. దాదాపు ప్రతి పండుగ సందర్భంగా వేల కోట్ల వ్యాపారం జరగడం వల్ల రకరకాల కులవృత్తులు, వ్యాపారాలు చేసుకునే వారందరికీ ఈ పర్వదినాలు ఎంతోకొంత సంపదను సమకూరుస్తాయి. ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. దీంతో మాంద్యం మాటేవినబడదు. వినాయక చవితి పండుగతోపాటు అన్ని పండుగలను పర్యావరణానికి హాని జరగకుండా జరుపుకునేలా చర్యలుతీసుకోవాలి. డి.జెలు శబ్దకాలుష్యం జరిపేవాటిని నిషేధించాలి. ప్రతి పండుగను గౌరవించాలి. మానవత్వం వెల్లివిరిసేలా పండుగలను

MN 5 PAGE-VIJ:MN 5 PAGE-VIJ 01/01/01 10:31 AM Page 1



# మున్నేరుకి సాగునీరు వలిదిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**వత్సవాయి సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** పోలంపల్లి మునేటి ప్రాజెక్టు నుండి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య కాలవకు మీటింగ్ విడుదల చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని విపరీతంగా గండ్లు పడ్డ మున్నేరు కాల్వకి యుద్ధ ప్రాతిపదికన గుత్తేదారులని పిలిపించి పనులు అప్పజెప్పిన సంగతి విదితమే సదరు పనులను స్వయంగా అనేక



సార్లు పరిశీలిస్తే ఇటు అధికారులకు గుత్తేదారులకు ఎప్పటికప్పుడు పనులు త్వరగా కావాలని వారికి శ్రీరామ్ తాతయ్య ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం పర్యవేక్షణ చేస్తూ గండ్లు పూడ్చడమే కాక కాల్వలో పేరుకు పోయిన మేటని తీయించి ఏటి లాకులకు అడ్డుపడ్డ దుంగలు, పొదలు, చెత్త తీయించారు. రైతాంగం ఆందోళన చెందుతున్నారని అత్యంత వేగంగా పనులు చేయిస్తూ శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య పోలంపల్లి మున్నేరు డ్యాం నుండి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు రైతులు కార్యకర్తలు అధికారులతో కలిసి సాగునీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, రైతులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు. ఇంత త్వరగా పనులు పూర్తి చేయిస్తూ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య కి రైతులు కార్యకర్తలు ప్రజలు అభినందనలు తెలిపారు.

# ముస్లిం మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** నందిగామ పట్టణం చందమామ పేట సెంటర్‌వద్ద సోమవారం నాడు మీలాదున్నబి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనారిటీ సోదర సోదరీమణులు మరియు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి గవర్నమెంట్ హాస్పటల్ డౌన్ రోడ్ లో గల గౌస్ ఏ పాక్ జండా చెట్టు వద్ద ప్రత్యేక ప్రార్థనలలో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల సోదరులను నుద్దేశించి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం పుట్టినరోజు ప్రవక్త బోధనలైన దాతృత్వం, కరుణ, ధార్మిక చింతన సర్వ మానవ సమానత్వం ఐకమత్యం, మానవాళికి సదా అనుసరణీయమనే వీటన్నింటిని తెలియజేసే పండుగే మీలాదున్నబీ అని తెలియజేశారు.



# ప్రతిభ హై స్కూల్ నందు రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన ఏసిపి

**నందిగామ సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** మీలాద్ ఉన్ నబి పురస్కరించుకొని నందిగామ లోని ప్రతిభా హైస్కూల్ నందు రక్తదాన శిబిర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిగామ ఏసిపి గౌరవనీయులైన డాక్టర్ రవి కిరణ్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ఆయన చేతులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమాలు చేయటం అభినందనీయం అని అన్నారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి ప్రాణదాతలుగా అవుతారిని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎండి షేర్ అలీ, ప్రతిభ హై స్కూల్ డైరెక్టర్ ఎండి సిద్ధిక్ హుస్సేన్ నందిగామ సీనియర్ ప్రముఖ న్యాయవాదులు షేక్ కరీముల్లా మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# తాళ్లూరి ట్రస్ట్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

**నందిగామ సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** నందిగామ పట్టణం మధిర ఆర్చి రోడ్డు తాళ్ళూరి ఫిల్లింగ్ స్టేషన్‌నందు తాళ్లూరి ట్రస్ట్ వారు వరద బాధితుల సహాయార్థం 100 మందికి దుప్పట్లు పంపిణీ చేయుటకు ముందుకు రాగా సోమవారం నాడు శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి వరద బాధితులకు దుప్పట్లను అందజేయడం జరిగినది ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూవరద బాధితుల సహాయార్థం ప్రతి ఒక్కరూ ముందుకు రావడం హర్షనీయమంన, తాళ్లూరి ట్రస్టు వారు సేవా కార్యక్రమాలతో చురుకుగా పాల్గొంటారు. గతంలో కూడా ఇటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఉన్నారు. తాళ్లూరి ట్రస్ట్ వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను వరద బాధితుల సహాయార్థం మనం అందిస్తున్న సహాయం ప్రతివారికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# విశ్వప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి

**ఎ కొండూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం విలాదత్ జష్నే ఈద్ మీలాద్ ఉన్ నబీ వేడుకలను ఎ కొండూరు మండలంలో ముస్లీం సోదరులు ఆదివారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి చీమలపాడు మదీనా మస్జిద్‌లో జరిగిన మీలాద్ ఉన్ నబీ వేడుకల్లో ఇమామ్ ముహ్మద్ బషీర్, పీఠాధిపతి ఎండి ఖాజా మొహియుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ విశ్వప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివ సల్లం కేవలం ముస్లింల కోసమే కాదని సర్వకోటి జీవరాజులకు ఈ విశ్వానికి చిట్టచివరి ప్రవక్తగా అల్లా నియమించాడని వీరు అన్నారు. ఇస్లాంలో అంటరానితనం లేదని ధనిక పేద రైతు రాజు జాతి వర్గ విభేధాలు లేవని జగత్ ప్రవక్త 1450 ఏళ్ల నాడే మహిళలకు వితంతువులకు ఎన్నో సాంఘీక సంక్కరణలు ప్రవేశపెట్టి వారి హక్కులకు స్వేచ్ఛా స్వాతంత్రాలు కల్పించిన గొప్ప సంస్కర్త అని వీరు పేర్కొన్నారు. ఇమామ్ బషీర్ మాట్లాడుతూ శాంతి ప్రేమ శాంతి పరమత సహనం బోధించిన గొప్ప మానవతావాది అని పేర్కొన్నారు. తెల్లవార్లు జాగారం నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు జూలూస్ ప్రదర్శన నిర్వహించి మీలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. హబీబ్, జాఫర్, తాజ్ ఖాదర్ బాబు పాల్గొన్నారు. అనంతరం ఫిర్ని, స్వీట్లు ప్రసాదం పంపిణీ చేశారు. అతావుల్లా బాబా దర్బార్‌లో లంగర్ షరీఫ్ నిర్వహించారు.



# శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ అరుదైన ఘనత

**విజయవాడ, సెప్టెంబర్ 16, ప్రభాత'వార్త' :** ప్రపంచలో ఏ సంస్థ కూడా సాధించలేని అరుదైన ఘనతను తాము సాధించామని ఎల్‌విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్, శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్ట్యూట్ డైరెక్టర్ డా ప్రవీణ్ వడ్డేపల్లి తెలిపారు. విజయాడలోని ఎల్‌విప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1987లో స్థాపించినప్పటినుండి 50వేలకు పైగా కార్నియా మార్పిడులు చేశామన్నారు. శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్ట్యూట్ కార్నియా వైకల్యం, అంధత్వ కారణాలన్నింటిని తగ్గించడమే లక్ష్యంగా స్థాపించామన్నారు. రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి, హైదరాబాద్, విశాఖ, భువనేశ్వర్, విజయవాడ ప్రస్తుతం ప్రతి సంవత్సరం 12వేలకు పైగా నేత్రదానాలను అందుకుంటున్నాయని, వీటివల్ల తెలంగాణ, ఏపి, ఒరిస్సా రాష్ట్రాల్లో కార్నియా మార్పిడులకోసం వెయిటింగ్‌లిస్ట్ లేదన్నారు.

# హెచ్‌ఎండి నుండి 105 4జి, హెచ్‌ఎండి 110 4జి ఫోన్లు

**అమరావతి, సెప్టెంబర్ 16, ప్రభాత'వార్త' :** హెచ్‌ఎండి 105 4జ4 హెచ్‌ఎండి, 110 4జి ఫోన్లను పరిచయం చేస్తున్నట్లు హెచ్‌ఎండి ఇండియా ఏపిఎసి సిఇఓ అండ్ విపి రవి కున్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. యూట్యూబ్, మ్యూజిక్, యూట్యూబ్‌షార్ట్స్‌ని క్లౌడ్‌ఫోన్ యాప్ ద్వారా మునివేళ్లపై అంఇంచేలా దీనిని తీర్థిదిద్దామన్నారు. ఇది ప్రతిఒక్కరికి ఆధునిక సౌలభ్యం, వినోదాన్ని అంఇంచడానికి రూపొందించామన్నారు. లోడ్ చేసిన యాప్‌తో ఇంటర్నెట్‌యాక్సెస్ లేకుండా సురక్షిత యూపిఐ లావాదేవీలు నిర్వహించే సామర్ధ్యంతో, రీప్లేస్‌మెంట్ హామీతో ఈ ఫోన్లు లభిస్తాయన్నారు.

# విజయవాడ వార్త

# స్వచ్ఛతహి సేవలో ప్రజలందరూ పాల్గొనాలి

## -మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** స్వచ్ఛతాహి సేవలో ప్రజలందరూ పాల్గొనాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర నగర ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో మంగళవారం జరుగనున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమ ప్రారంభోత్సవానికి



కావల్సిన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయంగా స్వచ్ఛ భారత్ మిషన్ 2014లో మొదలైన స్వచ్ఛ భారత్ 2014 కి పది సంవత్సరాల పూర్తయిన శుభసందర్భంగా ఈ సంవత్సరం జరిగే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో నగర పౌరులు,విద్యార్థులందరూ పాల్గొనాలని,దీనిలో భాగస్వాములు కావాలన్నారు.

# వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలి

## - మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** వ్యర్థాలను తీసేలా దగ్గరుండి చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర రామకోటేశ్వరరావును మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సోమవారం నిర్వహించిన పర్యటనలో పేరుకుపోయిన వ్యర్థాలను చూసి అక్కడున్న శానిటరీ ఇన స్పెక్టర్లను ఆయన మంద లించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సత్వరమే పారిశుధ్య నిర్వహణ పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని కల్పించా లన్నారు. కండ్రిక, ఉడా కాలనీ, రాజీవ్‌నగర్, నున్న, ముస్తాబాద్, తదితర ప్రాంతాల ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రాజీవ్ గాంధీ స్కూలులో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్కూల్లో చేయాల్సిన పారిశుధ్య నిర్వహణ సత్వరమే పూర్తి చేసి,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ఎక్కడైతే స్కూళ్ళు,అస్పత్రులున్నాయో అక్కడ వెంటనే పారిశుధ్య నిర్వహణ సత్వరంగా పూర్తి చేసి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# వెల్లివిరిసిన మత సామరస్యం

**తిరువూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో నెలకొన్న సందడి వాతావరణంలో ఒక ప్రక్కన మిలాద్ ఉన్ నబీ మరోవైపు విఘ్నేశ్వరుని నిమజ్జనాలతో హిందూ ముస్లీం



బాయ్ బాయ్ అంటూ పరస్పరం సహకరించుకుంటూ ఎవరి భక్తిని వారు చాటుకున్నారు. ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సేవా దృక్పథంతో బాధితులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి : ఎమ్మెల్యే తంగిరాల

**నందిగామ సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** గొప్పసేవా భావంతో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. నందిగామ పట్టణం 16 వ వార్డు పాత బైపాస్ గ్యాస్ కంపెనీ రోడ్డు నందు నందిగామ మాజీ సైనికులు వరద బాధితుల సహాయార్థం 60 మందికి నిత్యవసర సరుకులు, దుస్తులు మరియు పిల్లలకు పౌష్టికాహార బిస్కట్లను వారికి అందించేందుకు ముందుకు రావటం జరిగినది. ఈ కార్యక్రమం భాగంగా శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఆ వరదబాధితులకు సరుకుల తో పాటు దుస్తులు పౌష్టికాహారం బిస్కెట్లను అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవని ప్రకృతి వైపరీత్యంతో కొన్ని దశాబ్దాలుగా ఎన్నడూ చూడని విపత్తును ఎదుర్కోవడం జరిగిందన్నారు. ఇటువంటి సమయంలో వరదబాధితులకు సహాయం చేయడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందిస్తున్నాను. ఇటువంటి ఆపత్కర పరిస్థితులలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఎవరికి తోచిన విధంగా వారు వరద బాధితులకు సహాయం చేయాలని తంగిరాల సౌమ్య తెలపడం జరిగినది.



# ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో కలిగి ఉండాలి : మాజీ ఎమ్మెల్యే

**నందిగామ సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం మీలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో పండుకు వేడుకలు చేసుకోవాలని నందిగామ మాజీ



శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు ముస్లిం సోదరులకు తెలియజేశారు. మిలాద్ ఉన్ నభిపురస్కరించుకొని నందిగామ పట్టణం లో ముస్లిం సోదరులు నిర్వహించిన మీలాద్ ఉన్ నబీ ర్యాలీ వేడుకల లో నందిగామ మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రవక్త జీవితం మానవాళికి ప్రేమ, సోదరభావం, ధర్మంపై స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు. తోటివారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినప్పుడే ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందని, ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో శాంతి సౌహార్ధాలను తీసుకురావాలని పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలను సార్థకం చేయాలని ప్రపంచ మానవాళికి ప్రవక్త చూపిన ప్రేమ, కరుణ, ధర్మ మార్గంలో నడుస్తూ సమాజ సేవకు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్‌నబీ వేడుకలు

**విజయవాడ, సెప్టెంబర్ 16, ప్రభాత'వార్త' :** మిలాద్ ఉన్‌నబీ వేడుకలను విజయవాడలోని ప్రెస్‌క్లబ్లో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయఅధ్యక్షులు షేక్ జలీల్ నేతృత్వంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ జలీల్ మాట్లాడుతూ 1446వ సంవత్సరం ముందు ప్రవక్త ముహమ్మద్ సౌదీ అరేబియా మక్కా పట్టణంలో జన్మించి మదీన నగరానికి వెళ్ళి 121 దేశాల్లో ఇస్లాంను వ్యాపింపచేశారని, ఆయన జన్మదినంను



వేడుకలుగా జరుపుకునే ఈ మిలాద్ ఉన్‌నబీ పండుగ అన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ సైదా, ఇతర పార్టీ నేతలు రామారావు, షేక్ మస్తాన్ వలి, షేక్ కరీముల్లా, గబ్బర్, మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యబిర్లా సన్‌లైఫ్ ఇన్సూరెన్స్ 2024 అనిశ్చిత్ ఇండెక్స్ విడుదల

విజయవాడ, సెప్టెంబర్ 16, ప్రభాత'వార్త' : ఆర్థిక అనిశ్చితిని నిర్వహించడంలో విజయవాడ యొక్క ప్రత్యేక వైఖరిని ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఇన్సూరెన్స్ నిర్వహించిన అనిశ్చిత్ ఇండెక్స్ 2024ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. జాతీయ సెంటిమెంట్ 88శాతం కంటే కొంచె ఎక్కువ నిరాశావాదముందని, విజయవాడ షెడ్యూల్ అనిశ్చితి ఎక్కువగా వుందన్నారు. 51శాతం మంది ఉద్యోగులు కొత్తపనులు లేదా అంశాల పరంగా అనూహ్యతను ఎదుర్కొంటున్నారన్నారు. జాతీయ సగటు 43తో పోలిస్తే ఇది మరింతసవాలుతో కూడిన పని వాతావరణాన్ని సూచిస్తుందని, కేవలం 43శాతం మంది వ్యాపారులు మాత్రమే తమ వ్యాపార సుస్థిరత్వం, వృద్ధిపై విశ్వాసాన్ని వ్యక్తంచేశారన్నారు.


# విద్యార్థి మోహిత్‌ను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని విష్ణుప్రియనగర్‌కు చెందిన విద్యార్థి కొంద్రు మోహిత్ గుంటూరు మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ఫ్రీసీటు సాధించిన సందర్భంగా ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ సోమవారం విద్యార్థితోపాటు అతని కుటుంబ సభ్యులను అభినందించారు. ఎంతో కష్టపడి చదివితేగాని మెడిసిన్ సీటు రాదని అందునా ఫ్రీ సీటు సాధించటం ప్రశంశనీయమంటూ రాజగోపాల్ శాలువతో మోహిత్‌ను సత్కరించారు. కార్యక్రమంలో మోహిత్ తండ్రి, ఉపాధ్యాయులు కొంద్రు వెంకటరత్నం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుడు విసిహెచ్ వెంకటేశ్వర్లు, సుధానంద్, ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే బిజెపి సభ్యత్వ నమోదు లో ఎన్టీఆర్ జిల్లా మెదట ఉండాలి

**నందిగామ సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలో ముందుండేలా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని బిజెపిపార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ బిజెపి కార్యకర్తలు సూచించారు. నందిగామ గాంధీ సెంటర్ నందు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం క్యాంపు శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం భాగంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ నియోజకవర్గ ఇన్చార్జి మాదాల రమేష్‌లను మర్యాదపూర్వకంగా ఉలవలపూడి ముత్తయ్య జర్నలిస్టమందా మహేష్ గాంధీ సెంటర్‌ని కలవడం జరిగినది. జిల్లాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్రంలోనే ఫస్ట్ ఉండేలా



నందిగామ నియోజకవర్గం బిజపి నేతలు ముందుండాలని జిల్లా ఇంచార్జ్ అడ్డూరు శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సభ్యత్వం ఇన్చార్జి కాకాని తరుణ్, జగ్గయ్యపేట సభ్యత్వం ఇంచార్జ్ పోరుగని నరసింహారావు జిల్లా అధికార ప్రతినిధి కేదార్నథ్ శర్మ, అసెంబ్లీ కన్వీనర్ తొర్లకొండ సీతారామయ్య కొత్త సాంబశివరావు కటుకూరి సుందర్రావు పసుపులేటి శ్రీనివాసరావు, గోనెల సత్యనారాయణ మొక్కపాటి నరసింహారావు రావూరి రమేష్ నరేంద్ర రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**కంచికచర్ల సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** కంచికచర్ల పట్టణ శివారు పరిటాల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కంచికచర్ల గ్రామానికి చెందిన ఉప్పుతల్ల తిరుపతిరాజు కంచికచర్ల గ్రామం నుండి ఇబ్రహీంపట్నం తన విధులను నిర్వహించుటకు వెళ్తుండగా పరిటాల సమీపంలో తన ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డ తిరుపతి రాజు ఈ ఘటనపై సమాచారాన్ని అందుకున్న కంచికచర్ల ఎస్సై బి రాజు, మరియు స్థానికులు 108 కి సమాచారం అందించడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం విజయవాడ ట్రస్ట్ హాస్పటల్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి రాజు తెలిపారు.



# హిందీ పోటీ పరీక్షల్లో విద్యార్థిని మదనికి ప్రథమస్థానం

**ఎ కొండూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ మదని అనే 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి మైలవరం టౌన్‌లోని శ్రీ చైతన్య టెకోన ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రిన్సిపాల్ రత్నదుర్గ నిర్వహించిన లూసిడా హ్యాండ్ రైటింగ్‌లో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ రత్నదుర్గ



తెలిపారు. ఈ కాంపిటేషన్ హిందీ దివాస్ హిందీ డే నాడు నిర్వహించినట్లు, ప్రథమ స్థానం పొందిన ఎండి అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ మదని అనే విద్యార్శికి ప్రిన్సిపాల్ రత్నదుర్గ రెండు మెడల్స్ అందించి విద్యార్థిని ప్రోత్సహించి చదువులో బాగా రాణించాలని ఆశీర్వదించారు. ఈ విద్యార్థి చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ అతావుల్లా బాబా వారి మనవడు ఈ లూసిడా హ్యాండ్ రైటింగ్‌లో విద్యార్థి ప్రథమ స్థానం సాధించడం పట్ల అతావుల్లా బాబా దర్బార్ అండ్ దర్గా పీఠాధిపతి ఆధ్యాత్మిక వారసుడు పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు దైవజ్ఞ జాఫర్ సాదిక్, బొగ్దాది అతావుల్లా బాబా భక్తులు మైలవరం శ్రీ చైతన్య టెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ రత్నదుర్గ సిబ్బందిని అభినందించారు.

# అమేజాన్ ఇండియా నుండి పండుగవేళ రుచికరమైన ట్రీట్స్

**అమరావతి, సెప్టెంబర్ 16, ప్రభాత'వార్త' :** పండుగ సీజన్లో కుటుంబసభ్యులతో కలిసి రుచికరమైన ట్రీట్స్ తింటానికి అమేజాన్ ఇండియా అవకాశం కల్పిస్తోందని సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. గెట్ ఫెస్టివ్‌రెడి స్టోర్‌పై బాగా ప్రణాళిక చేసిన షాపింగ్ స్ప్రీ తో కస్టమర్లు క్రమంలో పొందడానికి సహాయకారి అన్నారు. నోరూరించే తీపి, కారాల ట్రీట్స్‌తో, ప్రీమియం పెట్‌కేర్ బ్రాండ్స్‌తో పెంపుడు జంతువుల సంరక్షణ, చిన్నారులకు బేబీకేర్ ఉత్పత్తులుంటాయన్నారు.

# ఉన్నామా..లేమా.!

## వాలంటీర్ల కొనసాగింపుపై ఇంకా రాని స్పష్టత

**రెంటచింతల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి రాగానే వాలంటీర్లకు రూ. 10 వేలు వేతనాన్ని అందించి వారికి మరిన్ని విధులు అప్పగించి ప్రజలకు సేవ చేస్తామని ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పటికే మూడు నెలలు కావొస్తున్నా ఇంత వరకు వాలంటీర్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి ముందడుగు చర్యలు తీసుకోకపోవడం, వారికి ఏ విధమైన నిధులు కేటాయించకపోవడంతో తాము అసలు విధుల్లో ఉన్నామా.. లేమా..? అంటూ వాలంటీర్లు నిస్పృహలో ఉండిపోతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి అందించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ. నవరత్నాల పథకాల దగ్గర నుంచి ప్రతి సమాచారాన్ని ప్రభుత్వానికి అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా విధులు నిర్వహిస్తూ రూ. 5 వేల గౌరవ వేతనం తీసుకుంటూ వారు విధులు నిర్వర్తించారు. గతంలో ప్రతి నెల సామాజిక పింఛన్లను వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసేది. నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది ద్వారా చేపట్టింది. నూతన ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇప్పటివరకు తమకు వేతనాలు కూడా అందించలేదని, విధుల కేటాయింపు లేనప్పుడు గౌరవ వేతనం కూడా అధికారులు గట్టిగా చెప్పలేని పరిస్థితి నెలకొందని పలువురు వాలంటీర్లు వాపోతున్నారు. అయితే పలువురు ఉన్నతాధికారులు సాంకేతిక కారణాలతో వేతనాలు చెల్లించడం లేదని, ఆ బకాయిలను విడుదల చేయాలని ఇప్పటికే ఆర్థిక శాఖకు నివేదిక పంపినట్లు తెలిపారు. వాలంటీర్ల సేవలు కొనసాగింపుపై ఇంకా అస్పష్టత కొనసాగుతోంది. ఇప్పటికే కొందరు వాలంటీర్లు రాజీనామా చేయగా, మరికొందరు కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. విధుల్లో ఉన్న వారికి ప్రభుత్వం ఎలాంటి విధులు అప్పగించలేదు. సచివాలయానికి హాజరు కావాలన్న నిబంధన వారికి పెట్టలేదు. రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్ల మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అనేక సందర్భాల్లో వాలంటీర్లను కొనసాగిస్తామని, వారికి రూ. 10 వేలు వేతనం, ఉద్యోగ భద్రత, బకాయి వేతనాలు చెల్లిస్తామని చెప్పడం జరిగిందని పలువురు వాలంటీర్లు పేర్కొన్నారు. హామీలను బుధవారం జరగబోయే మంత్రి మండలి సమావేశంలో ఒక నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర వాలంటీర్స్ పల్నాడు జిల్లాకు సంబంధించి వాలంటీర్ కొండాటి రాజు, వెన్న అవినాష్‌రెడ్డి, షేక్ ఇబ్రహీం విజ్ఞప్తి చేస్తున్నారు. అసలు వాలంటీర్ల విధుల విషయంలో ప్రభుత్వం ఆలోచన ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది.

## ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల అభినందన సభను పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, ఏఎంరెడ్డి విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి, పల్నాడు బాలోత్సవం అధ్యక్షులు ఆక్స్‌ఫర్డ్ రాజారెడ్డి, నల్లపాటి రాము తదితరులు పాల్గొని మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు స్వీకరించిన 67 మందిని కార్యక్రమంలో సత్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ తాను ఉత్తమ వైద్యునిగా, ఎమ్మెల్యేగా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులే



కారణమని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉపాధ్యాయులు ఉద్యమాలు చేస్తే ప్రభుత్వాలు గడగడలాడుతాయన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు కూడా ఉత్తమ విద్య సేవలను అందిస్తున్నట్లు తెలియజేశారు. తన విజయంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## మాజీ స్పీకర్ డాక్టర్ కోడెలకు ఘన నివాళి

**నరసరావుపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** మాజీ స్పీకర్, మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు రాష్ట్రానికి ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలోనూ, జిల్లా పార్టీ కార్యాలయంలోనూ జరిగిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు 5వ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు, రాష్ట్ర టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కొట్టా కిరణ్, కుమ్మెత కోటిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, క్రాంతికుమార్, రాపర్ల జగ్గారావు, చల్లా సుబ్బారావు, గూడూరు శేఖర్ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ కోడెల స్మృతివనాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. ఎంతో మంది చనిపోతూ ఉంటారని అయితే వారిలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు వంటి నాయకులు మాత్రమే చిరంజీవులుగా గుండెల్లో నిలిచిపోతారన్నారు. సేవా కార్యక్రమాలు, అభివృద్ధితో చరిత్రలో తనకంటూ ఒక స్థానాన్ని డాక్టర్ కోడెల పొందారన్నారు. ఆయన ఆశయాలు సాధించేందుకు ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు అన్నారు.




## 14వ వార్డు తెదేపా అధ్యక్షుడిగా షేక్ బాజీ ( ఆర్మీ) నియామకం

**చిలకలూరిపేట, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** పట్టణంలోని 14వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షడిగా షేక్ బాజీ (ఆర్మీ)ని మాజీమంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నియమించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారిని పార్టీ గుర్తిస్తుందని, వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బాజీకి తెలియచేశారు. తనను ఈ పదవిలో నియమించినందుకు ప్రత్తిపాటికి బాజీ ధన్యవాదాలు తెలిపారు.



## సాతులూరు గ్రామంలో కోటి రూపాయిలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**నాదెండ్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాతులూరు గ్రామంలో కోటి రూపాయిలతో అభివృద్ధి పనులు చేయడానికి నిధులు మంజూరు అయ్యాయని తెలియ చేశారు. ఆ పనులన్నింటిని ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయడం జరుగుతుందని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మహిళ ఆత్మహత్య

నాదెండ్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త: మండలంలోని గొరిజవోలు గ్రామ పరిధిలో ఉన్న జ్యోతిర్మయి టెక్స్‌టైల్ కంపెనీలో కూలిగా పనిచేస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన డి జయమ్మ(34) సోమవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో కంపెనీ క్వార్టర్స్‌లో తన చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని మరణించింది. ఈ విషయాన్ని కంపెనీ ప్రతినిధులు నాదెండ్ల పోలీసులకు తెలియపరిచారు. నాదెండ్ల ఎస్ఐ పుల్లారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## నేడు నాదెండ్ల మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయూ ప్రాంతాలు

**నాదెండ్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని నాదెండ్ల సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం ఉదయం 9.30 గంటలనుంచి మధ్యాహ్నం 3.30 గంటలవరకు మండల పరిధిలోని చిరుమామిళ్ల, సంకురాత్రిపాడు, జంగాలపల్లి మరియు అమీన్‌సాహెబ్‌పాలెం సబ్‌స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని బుక్కాపురం, రాజుగారిపాలెం, గున్నవారిపాలెం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ సోమవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## పట్టణంలో నేడు మెగా రక్తదాన శిబిరం

**నరసరావుపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** పట్టణంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ సృజన, కె.ఎం.ఎన్.వి.శ్రీనివాసగుప్తా,



బత్తుల మురళి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ, ఎం.ప్రసాద్, నేరెళ్ళ విజయలక్ష్మి తదితరులు పాల్గొని వివరాలు తెలియజేశారు. దేశ ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియం, వాగ్దేవి డిగ్రీ కళాశాల, జెఎన్‌టియు కళాశాలల ఆవరణలో ప్రత్యేక రక్తదాన శిబిరాలు జరుగుతాయన్నారు. ఛైర్మన్ వడ్లమాని రవి, వైస్ ఛైర్మన్ రాజులతో పాటు వాసవిక్లబ్, రోటరీ, లయన్స్‌క్లబ్‌లు తమ సహకారం అందిస్తున్నట్లు తెలియజేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, సభ్యులు కోరారు.

## వరద బాధితులకు వైకాపా ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితులకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పలువురు నాయకులు నిత్యావసర సరుకులు, నూతన దుప్పట్లు, నూతన చీరలు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైకాపా పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నరసరావుపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు వివిధ రూపాలలో సహాయం చేస్తున్నారని తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా చేయూతను అందిస్తామన్నారు. వరదలకు వేలాది కుటుంబాలకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పుడిప్పుడే విజయవాడలో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.



## వాడవాడలా గణేష్ మహోత్సవాలు

**కొల్లిపర, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విద్యుత్ కాంతులతో గణపతి మండపాలు శోభిల్లుతున్నాయి. వినాయకుని భక్తి గీతాలు మండల గ్రామాల్లో మారుమ్రోగుతున్నాయి. గత పదిరోజులుగా విగ్రహాల వద్ద మహిళలు, పిల్లలు పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. మండల గ్రామాల్లో గణపతి నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఎక్కడ చూసినా పిల్లలు, పెద్దలు కూడళ్ళలో ఏర్పాటు చేసిన లంబోదరుడికి పూజలు చేస్తున్నారు. రంగురంగుల



వినాయక ప్రతిమలను నెలకొల్పటంతో ఊరు వాడా ఆధ్యాత్మికత వెల్లు విరిసింది. ప్రతి ఇంటా జనులు వినాయకచవితి వేడుకలను తమ శక్తి కొలది జరుపుకుని కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు. స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. మండలంలోని చక్రాయపాలెంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యుత్ దీపాలతో, ప్రసాదాల వితరణతో చవితి పందిళ్ళ వద్ద సందడి నెలకొంది. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాలను పురవీధుల్లో ఊరేగిస్తూ సందడి చేసారు.

## ప్రమాదాలకు నిలయంగా మారుతున్న విద్యుత్ తీగలు

**చెరుకుపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చెరుకుపల్లి గ్రామ శివారు చెన్నకేశవస్వామినగర్‌లో విద్యుత్ సరఫరా తీగలపై చెట్టుకొమ్మలు పడటంతో తరచూ విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాలనీకి కేబుల్ వైర్లద్వారా విద్యుత్ సరఫరా చేస్తుండగా అక్కడక్కగా తీగలపై పడిన చెట్టుకొమ్మల కారణంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరుగుతూ వీధిలైట్లు మాడిపోవటంతోపాటు గృహాల విద్యుత్‌సరఫరాకు కూడా ఆటంకం ఏర్పడుతున్నది. ఇప్పటికీ పలుమార్లు ఈ సమస్య కారణంగా వీధిలైట్లు పాడైపోయి నెలలు తరబడి అంధకారంలో ఉంటున్న సంఘటనలు పలుమార్లు చోటు చేసుకున్నాయి. దీనికితోడు చెట్టుకొమ్మల కారణంగా విద్యుత్‌వైర్లు కూడా క్రిందకు వేలాడుతుండటంతో ప్రమాదకరంగా మారింది. రెండు రోజుల క్రితం పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా యువకుడు విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందిన సంఘటన నేపధ్యంలో కాలనీ వాసులు మరింత భయాందోళనలకు గురవుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకుని విద్యుత్ సరఫరాకు ఏర్పడిన ఆటంకాలను తక్షణమే తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సోమవారం రామిరెడ్డిపేటలో గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యం వివరాలను తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విజయవాడలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. వరద బాధితులకు నేరుగా నిత్యావసర సరుకులను అందజేశామన్నారు. వరదలు వచ్చిన సమయంలో బాధితులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రత్తిపాటి తల్లి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీమంత్రి దేవినేని

**చిలకలూరిపేట, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తల్లి నారాయణమ్మ ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. కాగా సోమవారం మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, ప్రత్తిపాటి నివాసానికి వచ్చి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రత్తిపాటిని పరామర్శించి తమ ప్రగాఢ




ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు

సానుభూతిని తెలియచేశారు. టివి5 వైస్ ప్రెసిడెంట్ సాంబశివరావు, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ లు నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తేళ్ల సుబ్బారావు, ముప్పాళ్ల హనుమంతురావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, సామినేని వెంకటేశ్వర్లు, గట్టినేని రమేష్, చెరుకూరి కాంతయ్య, షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్‌బాబు, తూబాటి శ్రీహరి, జవ్వాజి మదన్‌మోహన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, ఎపి ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘం నాయకులు షేక్ జాఫర్, షేక్ అబూబకర్, రాఘవేంద్రరావు, మాలిన్, వల్లెపు బ్రహ్మయ్య, ఆదినారాయణ, ఐవి సుబ్బారావు, అచ్యుత్ తదితరులు ప్రత్తిపాటి నివాసానికి వచ్చి ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కోడెలకు ఘన నివాళి

**చిలకలూరిపేట, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** మాజీమంత్రి, నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి కార్యాలయంలో సోమవారం పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలపాటు పల్నాటి రాజకీయాలలో ఫ్యాక్షన్ రాజకీయ వాతావరణాన్ని




విచ్ఛిన్నం చేసి, ప్రజా ప్రతినిధి అంటే ఎలా ఉండాలో, ప్రజలతో ఎలా వ్యవహరించాలో ప్రాక్టికల్‌గా ప్రపంచానికి తెలియచేసిన మూడు అక్షరాల సంచలనమే డాక్టర్ కోడెల అని కొనియాడారు. ప్రజాజీవితంలో చేసిన సేవలను, వారు సాధించిన విజయాలను వివరించారు. నియోజకవర్గంతో డాక్టర్ కోడెలకు ఉన్న అనుభంధాన్ని పలువురు సీనియర్ నేతలు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరిముల్లా, తేళ్ల సుబ్బారావు, పఠాన్ సమద్‌ఖాన్, ముత్తినేని వెంకటేశ్వర్లు, కొండా వీరయ్య, మద్దుమాల రవి, గుర్రం నాగపూర్ణచంద్రరావు, మద్దిబోయిన శివ, జంగా వినాయకరావు, మురకొండ మల్లిబాబు, తోట బ్రహ్మస్వాములు, రత్నారెడ్డి, సీతారామిరెడ్డి, షేక్ అజారుద్దీన్, పిల్లి కోటి, మండవ వెంకట్రావు, బాలాజీసింగ్, మాణిక్యారావు, బేరింగ్ మౌలాలి, కరిముల్లా తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మోసాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేయాలి : బాధితులు

**నరసరావుపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 18 కేసుల్లో నిందితునిగా ఉండి రూ.60 కోట్ల స్కాం చేసిన నెల్లూరు వాసును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం భారత జాతీయ క్రైస్తవ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఛైర్మన్ అట్లూరి విజయ్‌కుమార్, బాధితులు భూలక్ష్మి తదితరులు మాట్లాడారు. క్రోసూరు మండలంలో భూలక్ష్మికి ఉన్నటువంటి నాలుగు ఎకరాల 70 సెంట్ల భూమిని నాలుగు సంవత్సరాల క్రితం వాసుకు అప్పు కింద తాకట్టు రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. అప్పు చెల్లిస్తాము తమ భూమిని తమకు అప్పగించాలని కోరినప్పటికీ కాలయాపన చేస్తున్నారని తెలిపారు. దీంతో విసుగుపోయి తమ భూమిలో వ్యవసాయం చేసేందుకు ప్రయత్నించగా వాసు మనుషులు తమపై దాడి చేశారని బాధితులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఈ సందర్భంగా అట్లూరి విజయ్‌కుమార్, బాధితురాలు భూలక్ష్మి తెలిపారు. న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని, నెల్లూరు వాసును అరెస్ట్ చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.



## బుడమేరు కాలువపై ఆక్రమణల తొలగించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయంపై హర్షం : పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** బుడమేరు కాలువపై ఆక్రమణల కారణంగా ఇటీవల వరదలు విజయవాడ నగరాన్ని వరదతో ముంచివేసిన సంగతి విదితమే. దీనిని పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తదితరులు బుడమేరు కాలువప్రక్కన ఉన్న ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ హర్షం వెలిబుచ్చారు. రాష్ట్రంలో చెరువులు, వరదకాలువలలో ఆక్రమణల తొలగింపునకు తెలంగాణాలోని హైడ్రా తరహాలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు కొత్త చట్టం తీసుకువస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేయడాన్ని బాలాజీ స్వాగతించారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఆ పార్టీ నాయకులు ఆక్రమణల పర్వం కొనసాగిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆక్రమణలకు గురైన భూములను, స్థలాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ముఖ్యంగా కాలువలను ఆక్రమించి కట్టడాలను నిర్మించారని, పల్లెలలో సాగునీటి కాలువలు, చెరువులను ధ్వంసం చేసి ఆక్రమించుకున్నారని వెల్లడించారు. వీటిని తొలగించని పక్షంలో భవిష్యత్‌లో పలు విపత్తులు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సరియైన సమయంలో కూటమి ప్రభుత్వం సరియైన నిర్ణయం తీసుకుందని బాలాజీ హర్షం వెలిబుచ్చారు.

## పఠాన్ సుభాని భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు పఠాన్ దౌలత్‌ఖాన్ కుమారుడు పఠాన్ సుభాని ఆదివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వేలూరు గ్రామంలోని వారి నివాసానికి సోమవారం వెళ్లి సుభాని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు నార్నె హనుమంతురావు, కట్టా నాగేశ్వరరావు, ఎలికా భీమయ్య, దేవరకొండ గోపి, ఖాదర్‌వలి, సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/01 9:57 AM Page 1



# నత్త నడకన సాగుతున్న రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

## -బిజెపి అధ్యక్షులు సంపత్‌రాయుడు

**తెనాలి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) :** అమృత్‌భారత్ పథకం ద్వారా రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన పనుల నిర్వహణ విషయంలో జాప్యం చోటు చేసుకుంటుందని పట్టణ బిజెపి అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు అన్నారు. దక్షిణ మధ్య రైల్వేలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ ద్వారా ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో తెనాలి రైల్వే స్టేషన్ అభివృద్ధికి అమృత్‌భారత్ పథకాన్ని అమలు చేస్తూ 27కోట్ల67లక్షలు కేంద్రం కేటాయించింది. అభివృద్ధి పనులు పరిశీలనలో స్థానికంగా ఉన్న బిజెపి నాయకులు పార్టీ ద్వారా సూచనలు అందడంతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను సోమవారం బిజెపి నాయకులు పరిశీలించారు. రైల్వే స్టేషన్‌లోని ఒకటి, రెండు, మూడు ఫ్లాట్ ఫారాలపై ప్రయాణికులకు పలు మౌలిక సదుపాయాలు, ఫుడ్ బ్రిడ్జి నిర్మాణ పనులను బిజెపి నాయకులు పరిశీలించారు. రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రయాణికుల స్పందన తెలుసుకు న్నారు. అనంతరం పట్టణ బిజెపి అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని, తద్వారా ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని, పనులు త్వరిత గతిన పూర్తి చేసేలాగా అధికారులు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అదే విధంగా రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్ధం చేపట్టిన ఫుట్ బ్రిడ్జి నిర్మాణం, ఉత్తరం వైపున కాకుండా ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉండేలా దక్షిణం వైపుకు నిర్మాణం చేపడితే బాగుంటుందని ఈ విషయమై అధికారులు ప్రయాణికుల అభిప్రాయాలు తెలుసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు వేణు, కుశల్‌రాజ్‌జైన్, శిఖా రవీంద్ర, బిట్రా కనకదుర్గ, దారా సాయిగుప్తా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఫవర్ లిఫ్టింగ్ పోటీలలో తెనాలి విద్యార్థుల ప్రతిభ

**తెనాలి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) :** కోనసీమ జిల్లా అమలాపురంలో ఈనెల 14, 15 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి ఫవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ సబ్ జూనియర్ విభాగంలో వివిధ కేటగిరిల్లో నిర్వహించిన పోటీలలో మొదటి ప్రయత్నంలోనే రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్‌మీట్ అర్హత సాధించినట్లు స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు షేక్ మౌలాభి పేర్కొన్నారు. సోమవారం స్కూల్ హెచ్‌ఎం మౌలాభి మీడియాతో మాట్లాడుతూ స్టేట్‌మీట్ సాధించిన ఐదుగురు క్రీడాకారులలో నలుగురు తమ పాఠశాల విద్యార్థులు కావడం గర్వంగా ఉందన్నారు. స్కూల్ క్రీడాకారులు దనాల తనుశ్రీ, షేక్ హనీఫ్, లీల నాగేంద్రబాబు, ఎడ్ల తరుణ్‌లు స్టేట్ మీట్ సర్టిఫికెట్లు పొందారు. విజేతలను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాదకుమారి, కొడాలి గోవర్ధన, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ప్రశంశించారు.




# 5స్వర్ణాలు సాధించిన యూనిక్ తైక్వాండో క్రీడాకారులు

**తెనాలి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) :** స్థానిక చెంచుపేటలోని యూనిక్ తైక్వాండో క్రీడాకారులు ఈనెల 14, 15తేదీలలో కడప జిల్లా శంకరాపురం మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో, టెంపుల్ ఆఫ్ స్పోర్ట్స్



అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ తైక్వాండో పోటీలలో తెనాలి నుండి ఆరుగురు క్రీడాకారులు పాల్గొని ఐదు స్వర్ణ పథకాలు, ఒక రజిత పథకం సాధించినట్లు అకాడమీ ముఖ్యులు బట్టు నాగరాజు తెలిపారు. కాగా సోమవారం క్రీడాకారుల అభినందన కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు అందే బాలచంద్రమౌళి, సమస్థ అధ్యక్షురాలు పి.గీత, కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, తదితర ప్రముఖులు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

# వివాహ వార్షికోత్సవంలో వినూత్న సంప్రదాయం

తెనాలి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) : ఆ దంపతులు తమ పెళ్ళిరోజు వేడుకను అన్నదాతలైన రైతులను ఘనంగా సత్కరించి వారి ద్వారా ఆశీర్వచనం పొందే అరుదైన విధానాన్ని ఆచరణలో పెట్టారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గల గీతా మందిరంలో సోమవారం ఈ అరుదైన కార్యక్రమం చోటు చేసుకుంది. ఆర్య సమాజం క్రియాశీలక సభ్యురాలు కళ్యాణి రవీంద్ర నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మడిపల్లి వెంకట మోహన శ్రీనివాసరావు వెంకటలక్ష్మి, పద్మజల 40వ వివాహ వార్షికోత్స వంలో, 40మంది రైతులను ఘనంగా సత్కరించారు. దేశానికి వెన్నెముక రైతని, ఆ రైతు బాగుంటేనే అందరూ బాగుంటామనే నినాదాన్ని విధానంగా చాటుతూ రైతులను సత్కరించుకోవడం జరిగిందని ఆ దంపతులు మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజం సభ్యులు, కుటుంబ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# వృద్ధ మహిళను కాపాడిన బుద్దాం గ్రామస్తులు

**బాపట్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** చింతాయపాలెం గ్రామానికి చెందిన అంగిరేకుల పున్నమ్మ సుమారు 70సంవత్సరాల వయస్సు ఉంది, గత రెండు రోజుల నుండి తన కుటుంబ సభ్యులు ఇష్టం వచ్చినట్లు కొట్టి చిత్ర హింసలకు గురి చేయటంతో చేసేదిమి లేక చనిపోదాం అని నిశ్చయించుకొన్నట్లు ఆమె తెలిపింది. బుద్దాం సమీపంలో ఉన్న తుంగభద్ర కాలువ వద్ద దుకటానికి సిద్దంగా ఉన్న ఆమెను చూసి ఆ గ్రామ ఆక్వా రైతులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ ఆమెను కాలువలో దుకకుండా నిలువరించారు. సమాచారం కర్లపాలెం ఎస్ఐ రవీంద్రకు తెలుపగా వెంటనే తన సిబ్బందిని అప్రమత్తం చేసి ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం మొత్తం విన్న ఆయన ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని హామి ఇచ్చారు. సమయస్ఫూర్తిగా వ్యవహరించిన ఎస్ఐ రవీంద్రకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.



# రైతులకు ఋణాలను ఇప్పించాలి

## - ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి

**కొల్లిపర, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** వరదలలో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం బ్యాంకు పాత రుణాలను రద్దు చేసి కొత్త రుణాలను ఇప్పించాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా



శివసాంబిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తూరులంక, మునగపల్లి లంక, అన్నవరం లంక గ్రామాల్లో పర్యటించారు. పంట నష్టం వివరాలను తెలుసుకున్న అనంతరం సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకుడు కోటా చంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థినికి కలెక్టర్ అభినందన

బాపట్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త: విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికితీయాల్సిన అవసరం ఎంతైన ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర పర్యావరణ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్‌లో జిల్లా విద్యార్ధినికి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తే ఓజోన్ పొర క్షేమంగా ఉండి ప్రజలను కాపాడుతుందని ఆయన తెలిపారు. ప్రజలంతా విరివిగా మొక్కలను నాటాలని సూచించారు. ఈ మేరకు బాపట్ల జిల్లా కొండమంజూలూరు హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని పంచుమర్తి భవ్యశ్రీ రూపొందించిన పోస్టర్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రకటించటం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయిలో జిల్లా పేరు నిలబెట్టిన విద్యార్ధిని భవ్య శ్రీ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా విరివిరిగా మొక్కలను నాటాలని భూమి చెట్లతో నిండి ఉంటే పర్యావరణం సుభిక్షింగా ఉంటుందని అర్థంతో విద్యార్థిని పోస్టర్‌ను ఆవిష్కరించడం గొప్ప విషయం అన్నారు. జిల్లా కిర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్ధిని తల్లిదండ్రులను పలకరించి వారి కుటుంబ నేపథ్యంగురించి అడిగి తెలుసుకున్నారు. భవ్య శ్రీ చిన్ననాటి నుంచి చిత్రలేఖనంలో ఆసక్తి కనబరుస్తుందని కలెక్టర్ కు వివరించారు. అనంతరం భవ్య శ్రీ కి రూ.10వేల నగదు పారిషోతకాన్ని చెక్కు రూపంలో అందించి జ్ఞాపికను బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రావు, జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి బి ప్రసాదరావు, జిల్లా సైన్స్ అధికారి మహ్మద్ సాదిక్, సైన్స్ కొ ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, సికింద్ర మీర్జిజాన్, రామకోటి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



విద్యార్థినికి రూ.10వేల నగదు, జ్ఞాపికను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

# తెదేపా ఎన్నారై అరవింద్ సహకారంతో చింతలంకలో నిత్యావసర సరుకులు పంపిణీ

**కొల్లూరు, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని చింతల్లంక గ్రామంలో అరవింద వారధి సృష్టికర్త వేమూరి లక్ష్మణ్‌రావు జ్ఞాపకార్థం వారి మనవడు ఎన్ఆర్ఐ టిడిపి అరవింద్



ఆధ్వర్యంలో వరద బాధితులైన 700కుటుంబాలకు సోమవారం మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కోగంటి వెంకటేశ్వరరావు, టీడీపీ, జనసేన పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లంక గ్రామాల్లో ఈరే మినిస్ట్రీస్ సేవలు అమూల్యం

**కొల్లూరు, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) :** ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను కొల్లూరు, భట్టిప్రోలు లంక గ్రామాల్లో పెదలంక, 250కుటుంబాలకు దుస్తులు, నిత్యావసర సరుకులు ఈరే మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ కె.సుధీర్‌కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ కొల్లూరు మండల పరిధిలోని తిప్పలకట్ట గ్రామంలో 450కుటుబాలకు దుస్తులు, నిత్యావసర సరుకులను అందజేశారు. అదే విధంగా భట్టిప్రోలు



మండలంలోని పెదలంక గ్రామంలో 250కుటుంబాలకు దుస్తులు, నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. లంక గ్రామాల్లో ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలు, ఇంకా కొని గ్రామాల్లో వరద బాధితులు సహాయం చేయాలనుకున్నామన్నారు. పేద ప్రజల సేవ చేయటంలో ఈరే మినిస్ట్రీస్ ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు పి.ప్రకాష్, సంజీవరావు, ఈరే మినిస్ట్రీస్ బృందం ఇంకా గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లిలో ట్రాఫిక్ సమస్యతో ప్రయాణీకుల అవస్థలు

**చెరుకుపల్లి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చెరుకుపల్లిలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 216ఎ జాతీయ రహదారి నిర్మాణం అనంతరం ఈ దారిలో వాహనాల రాకపోకలు మరింత అధికమయ్యాయి. ముఖ్యంగా చెరుకుపల్లి అంబేద్కర్ సెంటర్లో జాతీయ రహదారి నిర్మాణ పనులు కొంతమేరకు ఆగిపోవటం, తెనాలి రోడ్ విస్తరణకు నోచుకోక పోవటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఎదురవుతున్నది. ఒక్కోసారి వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనికి తోడు రహదారులపైనే వాహనాలను నిలిపి ఉంచటం, చిరువ్యాపారులు రోడ్లపైనే వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకోవటం వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఈ కారణంగా ప్రయాణీకులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధితశాఖల అధికారులు ప్రజల, ప్రయాణీకుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# వాహనాలకు ధృవీకరణ పత్రాలు తప్పనిసరి : సిఐ

**బావట్ల, సెప్టెంబర్16, ప్రభాతవార్త:** కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లో ఎస్ఐ రవీంద్ర వెహికల్ చెకింగ్ నిర్వహించారు. బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ వాహనదారులకు అవగాహన కల్పించా రు. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా వాహన డ్రైవింగ్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనంపై తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలని వాటిపై జంతువుల బొమ్మలు కాకుండా వెహికల్ నెంబర్ ఉండాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహన దారులకు సూచించారు. నెంబర్ ప్లేట్‌లు లేని వాహనాలకు అపరాద రుసుము విధించారు.



# ప్రభుత్వ మద్యం దుకాణంలో చోరీ

**పొన్నూరు. సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** పట్టణంలోని బాపట్ల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు నగదు దొంగిలించిన సంఘటన..ఎక్సైజ్ సిఐ రామారావు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల బస్టాండ్ సెంటర్‌లోని ప్రభుత్వ మద్యం దుకాణంలో చోరీ జరిగిందని ఈ చోరీలో రూ.9.50 లక్షలు చోరీకి గురైనట్లు తెలిపారు. గత రెండు రోజులుగా బ్యాంకులకు సెలవు కావటంతో మద్యం విక్రయాలు జరిపిన నగదును షాపులోనే లాకర్‌లో ఉంచినట్లు చెప్పారు. అయితే ఈ చోరీకి పాల్పడిన వ్యక్తులు సీసీ కెమెరాలు వైర్లను కూడా కట్ చేసి చోరీకి పాల్పడినట్లు చెప్పారు. ఈ చోరీలో పలువురు సిబ్బంది కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నట్లు చెప్పారు. సిబ్బంది ఇచ్చిన పిర్యాదు మేరకు అర్బన్ సిఐ రవికిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు

**పొన్నూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఫీ



స్వీట్ సయ్యద్‌బాజీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది, అన్నదానం మిన్నని మమమ్మద్ ప్రవక్త సూచించారని చెప్పారు. ఆదేశానుసారం వారి మార్గాన్ని అనుచరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటు చెప్పారు. ఈ కార్యక్రమంలో పటాన్‌పిరోజ్‌ఖాన్, న్యాయవాది షేక్ బాజీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగండైరీలో పాలు పోయండి ఆర్ధికంగా ఎదగండి

**కొల్లిపర, సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** సంగండైరీలో పాలు పోయటం వలన అనేక రాయితీలు పొందవచ్చని సంగం డైరీ సూపర్‌వైజర్ గరికపాటి వెంకట్రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చివలూరులో పాలఉత్పత్తిదారులు కరేటి కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందటంతో డెయిరీ తరపున వారి కుటుంబ సభ్యులకు డీవీసీ అభయ పథకం ద్వారా రూ.75 వేల చెక్కులను సంగం డెయిరీ అధికారులు, పాలకేంద్రం అద్యక్షులు నీలా మణిరాజు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మేలు జాతి పశువులను పెంచుకోవటంతో ఆర్ధిక పరిస్థితి మెరుగుపర్చుకోవచ్చన్నారు. అదేవిధంగా అన్నవరంలో పాల ఉత్పత్తిదారుడు పిల్లి సాంబశివరావు మృతి చెందటంతో అతని కుటుంబ సభ్యులకు రూ.60 వేలను సంఘండైరీ అధికారులు పంపిణీ చేసారు. ఆయా కార్యక్రమాల్లో సంగం డెయిరీ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ సందీప్‌కృష్ణ, కార్యదర్శులు బొమ్ము కోటిరెడ్డి, నక్కా అనిల్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే కన్నా ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు వర్ధంతి

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రజా వేదిక నందు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు 5వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కోడెల విగ్రహ నిర్మాణానికి కన్నా శంఖుస్థాపన చేశారు. అలాగే ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ కి కోడెల పేరును నామకరణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా పార్టీ కార్యాలయంలోనూ, ప్రజావేదిక నందు కోడెల శివప్రసాదరావు విగ్రహానికి, చిత్రపటాలకు, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కోడెల శివప్రసాదరావు మంత్రిగా ఎన్నో సేవలను అందించారని కొనియాడారు. ఆయన లేనప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి అభివృద్ధే లక్ష్యంగా పని చేసి ప్రజా నాయకుడిగా పేరు తెచుకున్న నేత కోడెల శివప్రసాదరావు అని కొనియాడారు. 2019 నుంచి 2024 మధ్యలో జగన్ పరిపాలన ఒక నియంతిని తలపించిందని, భయం గుప్పెట్లో రాష్ట్ర పాలన చేసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పాలన వద్దని జగన్‌ను ప్రజలు ఇంటికి పంపారన్నారు. ప్రతిపక్ష హోదాకు కూడా సరిపోని విధంగా జగన్‌ను ప్రజలు తరిమికొట్టారన్నారు. ప్రజా పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఎన్డీయే ప్రభుత్వంలో కోడెల 5వ వర్ధంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కన్నా చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు సయ్యద్ చిన్న మౌలాలి 28 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమం నందు మౌలాలి కుమారుడు సయ్యద్ పెద్ద కరిముల్లా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ మౌలాలి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పెద్ద కరిముల్లా వృద్ధులకు సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మాబు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# 3గంటలకే మూసివేసిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం

**పెదకూరపాడు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకే మూసివేసినట్లు స్థానిక ప్రజలు, రోగులు తెలిపారు. వివిధ రోగాల బారినపడ్డ ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చేసరికి తలుపు మూసివేసి ఉండడంతో వెనుతిరిగి వెళ్ళిపోయామని తెలిపారు. డాక్టర్ల సమయపాలన చేయడం లేదని, సకాలంలో ఉండడం లేదని ఒకరు వచ్చి మరొక సంతకాలు చేసుకొని వెళ్తున్నారనే ఆరోపణలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వినిపిస్తున్నాయి. ప్రథమ చికిత్స కోసం అత్యవసర సమయంలో వచ్చే ప్రజలకు, రోగులకు 75 తాళ్లూరు పిహెచ్‌సి సమయపాలన లేకుండా ఉంటుందని సిబ్బంది కూడా నిర్లక్ష్య వైఖరిలో ఉన్నారని, రోగులపై మండిపడుతూ వెళ్ళిపో అంటూ గంభీరంగా మాట్లాడుతున్నారని ప్రజలు, రోగులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై డిఎంహెచ్‌ఓ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.



17-9-TERA PAGE 8:17-9-TERA PAGE 8.qxd 9/16/2024 7:16 PM Page 1



# సైమా -2024 అవార్డ్స్ వేడుకలు

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా): 2024 వేడుకలు దుబాయి వేదికగా ఘనంగా జరిగాయి. దక్షిణాది భాషల సంబంధించిన అతిరథ మహారథులు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. హీరోలు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, నిర్మాత అల్లు అరవింద్, టీజీ విశ్వప్రసాద్ వేడుకలలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ అవార్డ్స్‌లో నేచురల్ స్టార్ సినిమాల హవా కొనసాగింది. దసరా, హాయ్ నాన్న చిత్రాలు అవార్డులు కొల్లగొట్టాయి. 2024సంవత్సరానికిగానూ 'దసరా' మూవీలోనటనకు ఉత్తమ నటుడిగా నాని, ఉత్తరనటిగా కీర్తి సురేష్ అవార్డును అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ అనిల్ రావిపూడి, షైన్ స్క్రీన్స్ బ్యానర్ కాంబినేషన్‌లో వచ్చిన 'భగవంత్ కేసరి' నిలిచింది. సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ అవార్డుని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా అందుకున్నారు. 'బేబీ' చిత్రం నాలుగు అవార్డులని సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (కిటిక్స్)గా ఆనంద్ దేవరకొండ, ఉత్తమ దర్శకుడు క్రిటిక్స్‌గా సాయి రాజేష్, ఉత్తమ డెబ్యు నటిగా వైష్ణవి చైతన్య, ఉత్తమ లిరిక్స్ రైటర్‌గా అనంత శ్రీరామ్‌గా బేబీ చిత్రానికిగాను అవార్డులు అందుకున్నారు. అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలో ఎంతో మంది హీరో, హీరోయిన్స్ తమ స్పెషల్ పెర్ఫార్మెన్స్‌లతో కనువిందు చేశారు. ఎస్ఐఎమ్ఎ ఛైర్ పర్సన్స్ విష్ణువర్ధన్ ఇందూరి, బృందా ప్రసాద్ అడుసుమిల్లి మాట్లాడుతూ, 'సైత్ ఇండియన్ సినిమాలోని ది బెస్ట్ సెలబ్రేట్ చేసుకోవడం ఎంతో ఆనందంగా వుంది. ఈవెంట్‌ని ఇంత గ్రాండ్ సక్సెస్ చేసిన సెలబ్రిటీస్ అందిరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'సైమా' 2024 అవార్డ్స్



విన్నర్: ఉత్తమచిత్రం: భగవంత్ కేసరి, ఉత్తమ నటుడు: పాపులర్: నాని (దసరా), ప్రముఖ ఉత్తమనటి పాపులర్: మృణాల్ ఠాకూర్ (హాయ్ నాన్నా), ఉత్తమ దర్శకుడు పాపులర్: శ్రీకాంత్ ఓదెల (దసరా), ఉత్తర నటుడు క్రిటిక్స్: ఆనంద్ దేవరకొండ (బేబీ), సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్: సందీప్ రెడ్డి వంగా, ఉత్తరమ దర్శకుడు క్రికిట్స్: సాయి రాజేష్ (బేబీ), ఉత్తర హాస్యనటుడు: విష్ణు (మాడ్), ఉత్తమ ప్రతినాయకుడు: దునియా విజయ్ (వీరసింహారెడ్డి), ఉత్తమ సహాయనటి : బేబీ కియారా (హాయ్ నాన్న), ఉత్తమ సహాయ నటుడు: దీక్షిత్ శెట్టి (దసరా) బెస్ట్ డెబ్యు డైరెక్టర్: శౌర్యువ్ (హాయ్ నాన్న) ఉత్తమ డెబ్యూ ప్రొడ్యూసర్స్: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, విజయేందర్ రెడ్డి తీగల (హాయ్ నాన్న), ఎమర్జింగ్ యాక్టర్: సుమంత్ ప్రభాస్, ఉత్తమ డెబ్యునటుడు: హేషామ్ అబ్దుల్‌వహాబ్ (హాయ్ నాన్న) ఉత్తమ గాయకుడు: రామ్‌మిర్యాల (బలగం), ఉత్తమ లిరిక్స్ రైటర్: అనంత శ్రీరామ్(బేబీ), ఉత్తమ సినిమాటోగ్రాఫర్: భువన గౌడ (సలార్).

# హీరో సాయి దుర్గతేజ్ రూ.10 లక్షల విరాళం

తెలంగాణలో భారీ వర్షాలు, వరదలతో ఎంతో మంది ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వరదల వల్ల ఆస్తి ప్రాణనష్టం సంభవించింది. వరద బాధిత ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి అండగా నిలబడ్డారు. సుప్రీమ్ హీరో సాయి దుర్గతేజ్. తనవంతు సహాయంగా 10 లక్షల రూపాయలు తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి 10 లక్షల రూపాయల డొనేషన్ చెక్ అందించారు సాయి దుర్గతేజ్. ఈ సందర్భంగా వరద సహాయ చర్యలపై ముఖ్యమంత్రిని అడిగి తెలుసుకున్నారు. సాయి దుర్గతేజ్.



రేవంత్‌రెడ్డిని కలిసి మాట్లాడటం పట్ల తన సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారు సాయి దుర్గతేజ్. తెలంగాణతో పాటు ఏపీలోనూ వరద బాధితుల సహాయార్థం 10 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించి, ఆ మొత్తాన్ని లోకేష్‌కి రీసెంట్‌గా అందజేశారు సాయి దుర్గతేజ్. అలాగే విజయవాడలోని అమ్మ అనాథాశ్రమాన్ని స్వయంగా సందర్శించి, వారి బాగోగులు తెలుసుకున్నారు. అమ్మ ఆశ్రమానికి 2 లక్షల రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయల విరాళం అందించారు. సమాజం పట్ల, ఇబ్బందుల్లో ఉన్న ప్రజల పట్ల పెద్ద మనసుతో స్పందిస్తున్న సాయి దుర్గతేజ్ సేవా గుణానికి, మంచి మనసుకు ప్రతి ఒక్కరి ప్రశంసలు దక్కుతున్నాయి.

# 'గొర్రె పురాణం' ట్రైలర్ రిలీజ్

రైటర్ పద్మభూషణ్, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం హ్యాట్రిక్ విజయాల తర్వాత హీరో సుహాస్ నుంచి వస్తున్న యూనిక్ ఎంటర్‌టైనర్ 'గొర్రెపురాణం'. బాబీ దర్శకత్వంలో ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ ట్రైలర్‌ని విడుదల చేశారు. నా పేరు రామ్. అలియాస్ యేసు. గొర్రె జైల్లో వుండటం ఏందీ, ఆడికెల్లి తప్పించుకోవడం ఏందీ? ఇదంతా మీకు వింతగా వుంది కదా అనే వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. ఒక గొర్రె ఒకగ్రామంలో రెండు మతాల మధ్య చిచ్చుపెట్టిన నేపథ్యాన్ని ట్రైలర్‌లో చాలా ఆసక్తిరకంగా ప్రజెంట్ చేశారు. గొర్రె వలన జరిగిన పరిణామాలు చాలా ఆసక్తికరంగా వున్నారు. సుహాస్ ఖైదీ క్యారెక్టర్‌లో టెర్రిఫిక్‌గా కనిపించారు. మనం బతకడం కోసం వాటిని చంపేయొచ్చు. మనది ఆకలి. మరి అవి బతకడం కోసం మనల్ని చంపేస్తే అది ఆత్మరక్షణే కదా అని సుహాస్ చెప్పిన డైలాగ్ ఆలోచన రేకెత్తిస్తుంది. సుహాస్ పెర్ఫార్మెన్స్ ఎక్స్‌ట్రార్డినరీ వుంది. ఇంటెన్స్ క్యారెక్టర్‌లో అదరగొట్టారు. పోసాని కృష్ణమురళి, రఘు కీలక పాత్రల్లో కనిపించారు. దర్శకుడు బాబీ ఓ యూనిక్ పాయింట్‌ని చాలా బ్రిలియంట్‌గా ప్రజెంట్ చేశారని ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. పవన్ సిహెచ్ నేపథ్య సంగీతం ఎమోషన్‌ని ఎలివేట్ చేసింది. సురేష్ సారంగం కెమెరా పనితనం హైలెట్‌గా నిలిచింది. ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నతంగా వున్నాయి. మొత్తానికి ట్రైలర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ప్రస్తుతం ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 20న గ్రాండ్‌గా విడుదల అవుతుంది. తారాగణం: సుహాస్, పోసానికృష్ణ మురళి, రఘు తదితరులు. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: బాబీ, నిర్మాత: ప్రవీణ్‌రెడ్డి, సంగీతం: పవన్ సిహెచ్, కెమెరామెన్: సురేష్ సారంగం: ఎడిటర్: వంశీకృష్ణ రవి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రామ్‌ప్రసాద్ రవి.



# 'మెకానిక్ రాకీ' సెకెండ్ సింగిల్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తన అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతున్నారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. ఈ చిత్రానికి రవితేజ ముళ్లపూడి రచన, దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి తన ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు. సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గేర్, హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ గుల్లేడు గెల్లెడు సాంగ్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. ఓ పిల్లో సాంగ్ సెప్టెంబర్ 18న రిలీజ్ కానుంది. సాంగ్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరి లవ్లీకెమిస్ట్రీ ఆకట్టుకుంది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈచిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనోజ్ కటసాని సినిమాటోగ్రఫీ. అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జికూటివ్ నిర్మాతలు. మెకానిక్ రాకీ అక్టోబర్ 31న దీపావళికి విడుదల కానుంది. తారాగణం: విశ్వక్‌సేన్, మీనాక్షిచౌదరి, శ్రద్ధాశ్రీనాథ్, నరేష్, వైవాహర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్.



సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవి తేజ ముళ్లపూడి, నిర్మాత: రామ్ తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతిప్రియం. ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్, సత్యం రాజేష్, విద్యాసాగర్ జె పీఆర్వో: వంశీ –శేఖర్.

# అక్టోబర్ 4న 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె. రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో 'రుద్ర క్రియేషన్స్' సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు రచనతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. కలిపాత్ర చుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుం



దన్నారు. నటీనటులు: ప్రిన్స్, నరేష్ అగస్త్య, నేహాకృష్ణన్, గౌతం రాజు, గుండు సుదర్శన్ కేదార్ శంకర్, మని చందన, మధుమణి తదితరులు. టెక్నికల్ టీమ్: సంగీతం: జీవన్‌బాబు, ఎడిటర్: విజయ్ కట్స్, సినిమాటోగ్రఫీ: నిషాంత్‌కటారి, రమణ జాగర్ల మూడి, పాటలు: సరస్వతీ పుత్ర రామ జోగయ్య శాస్త్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్స్: రాధా కృష్ణ తాతినేని, ధరణి కుమార్ టీఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఫణీంద్ర, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ -శ్రీనివాస్), సమర్పణ: కె. రాఘవేంద్ర రెడ్డి, నిర్మాత: లీలా గౌతమ్ వర్మ, రచన, దర్శకత్వం: శివ శేషు.





# 'తానక్కరన్' కార్తీ 29 అనౌన్స్ మెంట్

డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ధీరన్ అధిగారం ఒంద్రు, అరువి, ఖైదీ, ఒకే ఒక జీవితం, ఫర్హానా వంటి ప్రతిష్టాత్మక సినిమాలతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అద్భుతమైన కథలతో, ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులని అలరిస్తున్న హీరో కార్తి. ఇప్పుడు, కార్తీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ తమ నెక్స్ట్ ప్రాజెక్ట్ కార్తీ 29కి డైరెక్టర్ చేయడానికి టాలెంటెడ్ డైరెక్టర్ తమిళ్‌ని ఎంచుకున్నారు. ఈ పిరియాడికల్ ఫిల్మ్ భారీస్థాయిలో తెరకెక్కనుంది. విమర్శకుల ప్రశంసలు పొందిన తానా అక్కరన్‌తో మూవీతో తమిళ్ అందిరినీ ఆకట్టుకున్నారు. ఎస్ఆర్‌ప్రకాష్‌బాబు, ఎస్ఆర్‌ప్రభు నేతృత్వంలో డ్రీమ్‌వారియర్ పిక్చర్స్, కార్తీ కలిసి తీరన్ అధికారం ఒంద్రు, వంటి క్లాసిక్ బ్లాక్ బస్టర్‌లను అందించడంతోపాటు కాష్మోరా, జపాన్ వంటి వంటి ప్రయోగాత్మక చిత్రాలతో అలరించారు. ఇప్పుడు వీరి కాంబినేషన్‌లోలో ఈ సినిమాపై భారీ అంచనాలువున్నాయి. బి4యు మోషన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తాయి. ఈ సినిమాను 2025లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. షూటింగ్ త్వరలో ప్రారంభంకానుంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా ప్రీ- ప్రొడక్షన్ వర్క్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. కార్తీ 29 ఇతర తారాగణం, టెక్నికల్ టీం అప్‌డేట్‌లను ప్రొడక్షన్ హౌస్ త్వరలో తెలియజేస్తుంది. తారాగణం: కార్తీ, సాంకేతికసిబ్బంది: రచన, దర్శకత్వం: తమిళ్, నిర్మాతలు: ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు, ఇషాన్ సక్సేనా, సునీల్‌షా, రాజా సుబ్రమణియన్, బ్యానర్లు: డ్రీమ్ వారియర్ పిక్చర్స్, ఐవీ ఎంటర్‌మ్నెంట్, బి4యు మోషన్ పిక్చర్స్.




# 'ఈగిల్ ఐ సినీ స్టూడియో' షురూ

ప్రతిభ గల యువ నటీనటులకు శిక్షణ ఇచ్చి అవకాశాలు అందించే ఉద్దేశంతో ఫేమస్ కాస్టింగ్ డైరెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో 'ఈగిల్ ఐ సినీ స్టూడియో' హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు తేజ ఈగిల్ ఐ సినీ స్టూడియోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఢీ విన్నర్ అక్సా ఖాన్, యువ నటి గాయత్రి రమణ, ఈగిల్ ఐ సినీ స్టూడియో ఓనర్, కాస్టింగ్ డైరెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఢీ విన్నర్ అక్సా ఖాన్, యువనటి గాయత్రి రమణ, ఈగిల్ ఐ సినీ స్టూడియో ఓనర్, కాస్టింగ్ డైరెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు తేజ మాట్లాడుతూ, ప్రసాద్ నాకు చాలా కాలంగా తెలుసు. మా సినిమాలకు కావాల్సిన అన్ని ఏజ్ గ్రూప్ నటీనటులను ఇచ్చేవారు. ఆయన మంచి శిక్షణ ఇచ్చి ప్రతిభావంతులను తయారు చేస్తాడు. సినీపరిశ్రమలో నటీనటులుగా స్థిరపడాలనుకునే వారికి సరైన శిక్షణ అవసరం. ఈగిల్ ఐసినీ స్టూడియోలో మీకు అవసరమైన అలాంటి శిక్షణఇచ్చి అవకాశాలు కూడా చూపిస్తారు. ఈ సంస్థ నుంచి ఎంతో మంది ప్రతిభావంతులైన యువ నటీనటులు ఇండస్ట్రీకి రావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈగిల్ ఐ సినీ స్టూడియో ఓనర్, కాస్టింగ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ రోజు మా ఈగిల్ ఐ సినీ స్టూడియో ప్రారంభోత్సవానికి అతిథిగా వచ్చి మాకు తన విశెస్ అందించిన డైరెక్టర్ తేజకి థాంక్స్ చెబుతున్నాం. ఆయన మా వెల్ విషర్. తేజ బెస్ట్ విశెస్‌తో ఈగిల్ ఐ సినీ స్టూడియోను మంచి రెప్యుటేషన్ ఉన్న సంస్థగా తీర్చి దిద్దుతాం అన్నారు. హీరోయిన్ ఆక్సా ఖాన్ మాట్లాడుతూ, దర్శకుడు తేజంటే మాకు ఎంతో ఇష్టం. ఆయన ఎంతో మందిని ఇన్స్‌ఫైర్ చేశారు. ఎన్నో మంచి మూవీస్ చేసి, చాలా మంది కొత్త నటీనటులకు అవకాశాలుఇచ్చారు. తేజ ఈగిల్ ఐ సినీ స్టూడియో ప్రారంభోత్సవానికి రావడంసంతోషంగా ఉంది.



# 'సుబ్రహ్మణ్య' బియాండ్ ఇమాజినేషన్ గ్లింప్స్

పాపులర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి. రవిశంకర్ తన దర్శకత్వంలో 'సుబ్రహ్మణ్యం' సినిమాతో తన కుమారుడు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నారు. ఏస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రవీణ కడియాల, రామలక్ష్మి సమర్పిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ప్రి లుక్, ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కి అన్నీ వైపుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. దుబాయ్‌లో జరిగినప్రముఖ అవార్డు ఫంక్షన్‌లో భారతీయ చలనచిత్ర పరిశ్రమ మొత్తాన్ని ఆకట్టుకునే మూవీ గ్లింప్స్‌ని లాంచ్ చేశారు మేకర్స్. ఈ గ్లింప్స్‌కు అన్ని చిత్ర పరిశ్రమ నుంచి యూనిమస్‌గా అద్భుతమైన స్పందన అందుకుంది. విషపూరిత పాములతో నిండిన బావిలోకి అద్వాయ్ జంప్ చేయడంతో టీజర్ ఓపెన్ అవుతోంది. అతను దొంగచాటుగా లోపలికి ప్రవేశించి, ఒక పురాతన పుస్తకాన్ని తీసుకొని, అన్ని పాములు తనను వెంబడించడంతో పరుగెత్తడం ప్రారంభిస్తాడు. విఎఫ్ఎక్స్, యూనిమేషన్ అత్యుత్తమంగా ఉన్నాయి. ప్రేక్షకులకు కొత్త ప్రపంచాన్ని చూపించాయి. టీజర్‌లో కనిపించిన భారీ వానరాలు ఆసక్తిని మరింతగా పెంచాయి. దర్శకుడు పి. రవిశంకర్ గ్లింప్స్‌తో మెస్మరైజ్ చేశారు. టీజర్ చివరి షాట్ మహా అద్భుతంగావుంది. ఈ విజువల్ వండర్ గ్లింప్స్‌తో సుబ్రహ్మణ్య ఈ ఇయర్ మోస్ట్ వెవైటెడ్ మూవీస్‌లో ఒకటిగా మారింది. విదేశాల్లో శిక్షణ తీసుకున్న అద్వాయ్ తెరపై అద్భుతంగా కనిపిస్తున్నాడు. అతని ప్రజెన్స్, ఎక్స్‌ప్రెషన్స్, ఆటిట్యూడ్ చార్మ్ అండ్ ఎనర్జిటిక్‌గా వున్నాయి. పి.రవిశంకర్ గొప్పఅనుభూతిని అందించే అద్భుతమైన ఫాంటసీ ప్రపంచాన్ని రూపొందించారు. భగవాన్ శ్రీరాముడు కనిపించిన చివరి సీక్వెన్స్ ప్రత్యేకంగా నిలుస్తుంది. గూస్ బంప్‌లను తెస్తుంది. విఘ్నేష్ రాజ్ కెమెరా పనితనం అద్భుతంగా వుంది. రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రతి సన్నివేశాన్ని ఎలివేట్ చేసింది. సప్తసాగర దాచే, చార్లీ 777 చిత్రాలతో ఆకట్టుకున్న ఉల్లాస్ హైదూర్ ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్, విజయ్ ఎం. కుమార్ ఎడిటర్. ఈ అద్భుతమైన ఫైనల్ అవుట్ ఫుట్‌ను సాధించడానికి అరవై మందికిపైగా విఎఫ్ఎక్స్ ఆర్టిస్ట్ ఈ టీజర్ నాలుగు నెలలకు పైగా పని చేశారు. 'సుబ్రహ్మణ్య' క్రియేటివ్ ప్రొడ్యూసర్ అండ్ విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ నిఖిల్ వైజర్ నిఖిల్ కోడూరు నేతృత్వంలో, విజువల్స్ ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోని ప్రసిద్ధ స్టూడియోలలో రూపొందించబడ్డాయి. భారతదేశపు ప్రీమియర్ కలర్ గ్రేడింగ్ స్టూడియోలలో ఒకటైన 'రెడ్ చిల్లీస్ కలర్' ఈచిత్రానికి కలర్ గ్రేడింగ్ పార్టనర్‌గా వుంది. సీనియర్ కలరిస్ట్ కెన్ మెట్జ్ కర్, కలరిస్ట్ దేవాన్షి దేశాయ్ గ్రేట్ వర్క్ అందించారు. ప్రీమియం లార్జ్ ఫార్మాట్, ఐఎమ్ఎక్స్ థియేటర్లలో విజువల్‌వండర్, అడ్వెంచర్ థ్రిల్లర్‌ను అందించడానికి ఈ చిత్రాన్ని లార్జ్ ఫార్మాట్ చిత్రీకరిస్తున్నారు. లాంగ్వేజ్ బారియర్ అధిగమించే కథతో ఈ గ్రాండ్ ప్రాజెక్ట్ విజువల్, ఎమోషనల్ ట్రీట్‌గా తీర్చిదిద్దుతున్నారు.



17-9Pg5exH.qxd:17-9Pg5exH.qxd 01/01/01 9:36 AM Page 1



# ఎపి, తెలంగాణకు మరో 2 వందేభారత్‌లు

## గుజరాత్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ



**అహ్మదాబాద్, సెప్టెంబరు 16:** దుర్గ్, విశాఖపట్టణం వందేభారత్‌రైలును సోమవారం ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇప్పటికే విశాఖపట్టణం సికింద్రాబాద్, భువనేశ్వర్, విశాఖపట్టణం, సికింద్రాబాద్ విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇవి విశాఖ పట్టణం నుంచి ప్రయాణించే నాలుగోది. రాయపూర్ విజయనగరం మార్గంలో ఇది మొదటిది. దీనితోపాటు నాగ్‌పూర్ సికంద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోడీ ప్రారంభించారు. సికింద్రాబాద్ నాగ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ప్రయాణీకులకు 19వ తేదీనుంచి అందుబాటులోకి రానున్నది. దుర్గ్ విశాఖ 20829 రైలు దుర్గ్‌నుంచి వారానికి ఆరురోజులు గురువారం మినహా అన్ని రోజుల్లోను నడుస్తుంది. ఉదయం 5.45కు బయలుదేరి అదే రోజు 13.45 గంటలకు విశాఖచేరుతుంది. తిరుగుప్రయాణంలో విశాఖనుంచి వందేభారత్ మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 10.50 గంటలకు దుర్గ్‌చేరుతుంది. ఈనెల 20వ తేదీనుంచి ఈరైలు రెగ్యులర్‌గా రాకపోకలు సాగిస్తుంది. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ ప్రతిపక్షాలు తన ప్రవర్తించిన తీరునుగుర్తుచేసారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రతి పక్షాలు తనను అనేక సార్లు ఎగతాళి చేసాయన్నారు.

అయితేప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతిపక్షాలు ఎంతో అవమానించాయని, ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 100 రోజుల ప్రభుత్వ ప్రణాళికను పూర్తిచేయడంపైనే దృష్టిసారించానని అన్నారు. దేశ అభివృద్ధికోసం ఎలాంటి అవకాశం వదులుకోలేదని, విదేశాల్లోనూ మన అభివృద్ధికోసం ప్రయత్నాలు జరిగాయి. ఈ వందరోజుల్లో రూ.15 లక్షలకోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం అయ్యాయన్నారు. మూడు కోట్ల ఇళ్లునిర్మిస్తామని హామీ ఇచ్చామని, వేగంగా ఆ పనులు చేపడతామన్నారు. గ్రామ, పట్టణ ప్రజల జీవనాన్ని మెరుగుపరచడంపై దృష్టిపెడుతున్నట్లు మోడీ తెలిపారు. దేశంలోని ప్రతి పౌరుడు ప్రపంచంలో భారత్‌కు బ్రాండ్ అంబాసిడర్ కావాలని కోరుకుంటుంటే మరోవైపు కొంత మంది మాత్రం తప్పుడు పనులు చేస్తూ దేశసమైక్యతపై దాడిచేస్తున్నారని విమర్శించారు. ఈ శతాబ్దం మనదేశానికి బంగారు కాలమని వచ్చే25ఏళ్లలో భారత్‌నుఅభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుతామని ప్రధాని ధీమా వ్యక్తంచేసారు.

# మహిళా భద్రతపై ప్రజాచైతన్యం పెంచాలి

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** సమాజంలో మహిళల భద్రత, గౌరవంపై అవగాహన పెంచాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఏ మహిళ ఎక్కడైనా, ఎప్పుడైనా అభద్రతకులోనుకాని పరిస్థితి నెలకొల్పాల్సి ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఏదైనా దేశ బలం మహిళల సాధికారతపైనే ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. సిఎన్ఎన్ న్యూస్ 18 షీ శక్తి 2024 కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. మన మహిళలు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎప్పుడూ ధైర్యం, శక్తి ప్రదర్శిస్తూ ముందడుగు వేస్తున్నారు. మనదేశంలో ఆడవారి భద్రతకు సంబంధించి కఠినచట్టాలు చేశారు. అయినా కానీ, దురదృష్టవశాత్తు అభద్రతా భావం ఇంకా కొనసాగుతోంది. సంప్రదాయవాదం, సామాజిక సంకుచిత భావంతో మహిళలు పోరాడుతున్నారు. చాలా మార్పులు జరిగినా ఏళ్ల తరబడి నాటుకుపోయిన సామాజిక భావనలు మహిళా సమానతకు అడ్డంకిగా మారుతున్నాయి. సమాజంగా మనమంతా ఆత్మపరిశీలన చేసుకుని పరిస్థితి మెరుగపడటానికి ఏంచేయాలని ప్రశ్నించుకోవాల్సిన అవసరముంది. మహిళలకు భద్రత, గౌరవం అనేది దేశ ప్రగతికి చాలా కీలకం.

మహిళలకు రక్షణ, వారి మర్యాదను కాపాడతామని మనందరం కలిసి బలమైన నిర్ణయం తీసుకుని ముందుకు సాగాలి. కొన్ని వందల సంవత్సరాల క్రితమే మనదేశానికి మాతృ హోదా ఇచ్చాము. మనం పుట్టిన ప్రదేశాన్ని తల్లిగా భావిస్తాం. మహిళలకు అత్యుత్తమ గౌరవం ఇచ్చే సంప్రదాయం ఇక్కడ ఉంది. మహిళలను దేవతలుగా పూజిస్తాం. ఒకవైపు దుష్ట సంహారం చేసే కాళీ, దుర్గగా, మరోవైపు ఆశీర్వదించే లక్ష్మీ, సరస్వతిగా కొలుస్తాము. మహిళలు నిజమైన శక్తికి ప్రతిరూపాలు అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈసారి షీ శక్తి కార్యక్రమం బ్రేకింగ్ బ్యారియర్స్ అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు. వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన మహిళలు దీనిలో పాల్గొని వారి అనుభవాలను పంచుకోనున్నారు.

# కేజ్రీవాల్ తర్వాత సిఎం ఎవరు?

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో, ఈరోజు మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా కేజ్రీవాల్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఇరువురు నేతలు పార్టీ ముఖ్యమంత్రి పదవిని గురించి చర్చించారు. అవినీతి ఆరోపణల విషయంలో ప్రజలు తనను నిర్దోషిగా తీర్పు ఇచ్చిన తర్వాతే తిరిగి ఆ పదవిలోకి వస్తానని ఆయన తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ముఖ్యమంత్రి సీటులో ఎవరిని కూర్చోబెడుతుందనేది పెద్ద ప్రశ్నగా మారింది.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు రాబోయే ఫిబ్రవరిలో జరగాల్సి ఉండగా, మహారాష్ట్ర ఎన్నికలప్పుడే అసెంబ్లీ ఎన్నికలను కూడా నవంబర్‌లో జరిపించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఆప్ పార్టీ సమర్ధుడైన నాయకత్వం కోసం చూస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్ అయినప్పటి నుంచి ఢిల్లీ మంత్రి ఆతిషి పార్టీకి సంబంధించిన అన్ని వ్యవహారాలను చూస్తున్నారు. ప్రస్తుతం సిఎం రేసులో విద్య, పిడబ్ల్యూడి శాఖలను నిర్వహిస్తున్న ఆతిషి, మూడుసార్లు గ్రేటర్ కైలాష్ ఎమ్మెల్యేగా ఉన్న సౌరభ్ భరద్వాజ్, ఆప్ నేషనల్ ఎగ్జిక్యూటివ్, పొలిటికల్ అఫైర్స్ కమిటీసభ్యుడు, రాజ్యసభ ఎంపి రాఘవ్ ఛాదా, ఆప్ సీనియర్ సభ్యుడు కైలాష్ గెహ్లోట్, రాజ్యసభ ఎంపీ సంజయ్‌సింగ్‌లు ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు.

# జమిలి ఎన్నికల నిర్వహణ అసాధ్యం

## కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** ఎన్డీయే పాలనలోనే జమిలి ఎన్నికల నిర్వహణ మొదలవుతుందన్న ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం దేశంలో జమిలి ఎన్నికలకు నిర్వహించడం అసాధ్యమని అన్నారు. అలా చేయాలనుకుంటే రాజ్యాంగానికి కనీసం ఐదు సవరణలు అయినా చేయాల్సివస్తుందని అన్నారు. ఈ రాజ్యాంగ సవరణలను ఉభయసభల్లో ప్రవేశపెట్టేందుకు ఎన్డీయే సర్కారువద్ద తగిన సంఖ్యాబలం లేదని తెలిపారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే విధానాన్ని ఇండియా కూటమి వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. రిజర్వేషన్లు రద్దుచేయాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఇటీవలిప్రధాని వ్యాఖ్యలపై స్పందిస్తూ ఎన్నో ఏళ్లుగా రిజర్వేషన్ల కోసం పోరాడు తునానమని వాటిని రద్దుచేయాలని ఎందుకు కోరుకుంటామని 50శాతం రిజర్వేషన్లపరిమితిని తొలగించాలని మేం చెబుతున్నామని అన్నారు.

జనాభా రిజర్వేషన్లు ఉండాలని మేం ఎప్పటి నుంచో డిమాండ్‌చేస్తున్నా మన్నారు. అక్టోబరు 5న జరిగే హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తుందా అని మీడియా అడిగినప్రశ్నకు బదులిస్తూ ఎన్నికలు జరిగిన అనంతరం ఎమ్మెల్యేల ఇష్టాఇష్టాలను తెలుసుకున్నాక సిఎం ఎవరనేది హైకమాండ్ ప్రకటిస్తుంది. అదే పద్ధతి. హరియాణలోనూ అదేవిధానం కొనసాగిస్తామని తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని చిదంబరం ప్రజలను అభ్యర్థించారు. హరియాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి కృషిచేస్తామని నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధానిమోడీ ఎర్రకోటనుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికలపై ప్రస్తావన చేసారు.

దేశవ్యాప్తంగా ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరురగుతున్నాయని వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేసారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీయే 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమలులోకి వస్తాయని రాజకీయ వర్గాలు అన్నాయి.




# చైనాకు 'బెబింకా' తుఫాను దెబ్బ

**బీజింగ్, సెప్టెంబరు 16:** చైనాను బెబింకా వణికిస్తోంది. సోమవారం ఉదయం డ్రాగన్ ఆర్థిక నగరమైన షాంఘైను ఈ టైఫూన్ తాకి, విజృంభిస్తోంది. గత ఏడు దశాబ్దాల కాలంలో ఈ నగరాన్ని తాకిన తీవ్ర తుఫాను ఇదేనని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో ప్రజాజీవితం అస్తవ్యస్తమైంది.

గంటకు 151 కి.మీ. వేగంతో సోమవారం తుపాను షాంఘైని తాకిందని స్థానిక మీడియా వెల్లడించింది. ఈ నగరాన్ని తుపాన్లు నేరుగా తాకడం అరుదు. 1949లో టైఫూన్ గ్లోరియా తర్వాత షాంఘైను తాకిన తీవ్ర తుపాను ఇదే. దీంతో ఆదివారం రాత్రి నుంచి అక్కడి రెండు విమానాశ్రయాల నుంచి రాకపోకలు సాగించాల్సిన వందల విమానాలు రద్దయ్యాయి. పలు రైళ్లు నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పలు పార్కులు, వినోద ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేశారు.

ఇదిలా ఉంటే.. ఇటీవలే చైనాలోని హైనాన్ ప్రావిన్స్‌ను యాగి తుపాను ఇబ్బంది పెట్టింది. బలమైన ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిశాయి. దీంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. సెల్‌ఫోన్‌లలో ఛార్జింగ్ అయిపోవడంతో డిజిటల్ చెల్లింపులకు ప్రజలు నానా తంటాలు పడ్డారు. కనీసం నిత్యావసర సరకులు సైతం కొనుగోలు చేయలేని పరిస్థితులు ఎదుర్కొన్నారని పలు మీడియా కథనాలు వెల్లడించాయి.

# కెనడాలో తెలుగు విద్యార్థి దుర్మరణం



**సరూర్‌నగర్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** కెనడాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్‌కు చెందిన ఓ యువకుడు అక్కడి చెరువులో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మునిగి దుర్మరణం పాలయ్యాడు. పుట్టిన రోజునాడే ఆ యువకుడు మృత్యువు ఒడిలోకి చేరడం కుటుంబంలో తీరని విషాదం నింపింది. వివరాల్లోకి వెళ్తే.. నగర శివార్లలోని మీర్‌పేట్ ఓల్డ్ బాలాజీనగర్‌కు చెందిన అడప రవి, సునీత దంపతుల ఇద్దరు కుమారులు ప్రణయ్, ప్రణీత్‌లు కెనడాలో ఉన్నత విద్యాభ్యాసం కోసం కొన్ని సంవత్సరాల క్రితం వెళ్లారు. వీరిలో చిన్నవాడైన ప్రణీత్ (26) 2019లో అక్కడికి వెళ్లి పిజి విద్యను పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. ఇదిలా ఉండగా గత ఆదివారం ప్రణీత్ పుట్టిన రోజు ఉండడంతో తన సోదరుడు ప్రణయ్‌తో పాటు మరో ముగ్గురు స్నేహితులతో కలిసి టోరంటోని లేక్ క్లియర్ ప్రాంతానికి శనివారం సాయంత్రం వెళ్లారు. వీరిలో ప్రణీత్ నివాసం ఉంటున్న నివాసం యజమాని కూడా ఉన్నాడు. చదువుకుంటున్న అతనికి ఉన్న కాటేజీలో బస చేసిన వారు ఆదివారం ఉదయం బోటింగ్ వెళ్ళి తిరిగి వస్తూ అక్కడి లేక్‌లోనే ఈత కొట్టారు. ఆరుగురిలో ప్రణీత్ తప్ప అందరూ ఒడ్డుకు చేరుకోగా తమ్ముడు కనిపించకపోవడంతో ఆందోళన చెందిన అన్న ప్రణయ్ గాలించాడు. అప్పటికే తమ్ముడు మునిగి పోయినట్లు గ్రహించి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో అక్కడి పోలీసులు గాలింపు జరిపి లేక్‌లో నుండి ప్రణీత్ మృతదేహాన్ని బయటకు తీసి తదుపరి పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

**కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు**

ఉన్న ఇద్దరు కుమారుల్లో ఒకరు మృతి చెందారనే సమాచారం అందడంతో తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. ఎన్నో ఆశలతో విదేశాలకు పంపిస్తే తమ చిన్న కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడాన్ని వారు జీర్ణించుకోలేక కన్నీరు మున్నీరవుతున్నారు. పుట్టిన రోజే కుమారునికి మృత్యువు రోజు కావడం వారిని తీవ్రంగా కలచివేసింది.

కాగా అకాల మృతి చెందిన తన కుమారుడి మృతదేహాన్ని త్వరగా స్వస్థలానికి రప్పించేటట్లు చేయాలని మృతుని తండ్రి అడప రవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దీనంగా వేడుకుంటున్నారు. కుమారుడు పోయిన దుఃఖంలో ఉన్న ఆయన ప్రభుత్వాలు తమ పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.

# ట్రక్కు, వ్యాన్ ఢీ 8 మంది మృతి

## 18 మందికి తీవ్ర గాయాలు

**సిరోహి,(రాజస్థాన్), సెప్టెంబరు 16:** రాష్ట్రంలోని సిరోహి జిల్లాలో ఆదివారం రాత్రి హైవేపై వెళుతున్న ఒక జీపు ట్రక్కును ఢీకొనడంతో ఎనిమిది మంది చనిపోయారు. మరో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సిరోహిజిల్లాలోని పింద్వారా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. చనిపోయినవారిలోఇద్దరు మహిళలు, ఒక చిన్నారి కూడా ఉన్నట్లు తేలింది. జీపులో పరిమితికి మించి ప్రయాణీకులున్నారని, అలాగే రాంగ్‌వే అంటే తప్పుడు మార్గంలో వస్తోందని అందువల్లనే ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టిందని తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పింద్వాడా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ హమీర్ సింగ్ మాట్లాడుతూ పరిమితికి మించిన ప్రయాణీకులతో వస్తున్న జీపు ట్రక్కును ఢీకొన్నదని, దీనితో ఐదుగురు పురుషులు, ఒక చిన్నార, ఇద్దరు మహిళలు స్పాట్‌లోనే చనిపోయారని వెల్లడించారు. తీవ్ర గాయాలు పాలయిన 18 మందిని సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించామని వారు చికిత్సపొందుతున్నట్లు తెలిపారు.

# ఉగ్రవాదాన్ని పాతిపెడతాం

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**శ్రీనగర్, సెప్టెంబరు 16:** ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని, మరోసారి కనిపించినంత స్థాయిలో పాతిపెడతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోడీ పాలనలో ఉగ్రవాదాన్ని పునరుద్ధరణకు ఎవ్వరూ సాహసించలేరన్నారు. ఉగ్రవాదుల విడుదల గురించి నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌ల మేనిఫెస్టోలో పేర్కొంటున్నారు. ఇది మోడీ ప్రభుత్వం. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ఏ శక్తీ పునరుద్ధరించలేదు అని అమిత్ షా పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో రెండు శక్తుల మధ్య పోటీ ఉందని, ఒకవైపు ఎన్‌సి, పిడిపి మరోవైపు బిజెపి ఉన్నాయన్నారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఆర్టికల్ 370 పునరుద్ధరిస్తారని ఎన్‌సి, కాంగ్రెస్ చెబుతున్నాయని కానీ వారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరన్నారు. ఆర్టికల్ 370 చరిత్రలో కలిసిపోయిందని, అది తిరిగి రాదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సెప్టెంబర్ 18న తొలి విడత ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 90 స్థానాలకు గాను దక్షిణ కశ్మీర్ అనంత్‌నాగ్, పుల్వామా, షోపియన్, కుల్గాం జిల్లాల్లోని 24 అసెంబ్లీ స్థానాలకు మొదటి దశలో పోలింగ్ జరగనుంది. రెండో దశలో 26 స్థానాలకు, మూడో దశలో మిగిలిన 40 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# పపువా న్యూగినియాలో బంగారు గని వివాదం

## రెండువర్గాల మధ్య ఘర్షణ.. 30 మంది కాల్చివేత

**పోర్టు మోర్స్‌బే, సెప్టెంబరు 16:** బంగారు గనిపై వివాదం.. ఆపై చోటు చేసుకున్న కాల్పులు 30 మంది నిండు ప్రాణాలను బలిగొన్నది. ఈ ఘటన పపువా న్యూ గినియాలో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని స్థానిక పోలీసులు సోమవారం వెల్లడించారు. మృతుల సంఖ్య 50 వరకు చేరవచ్చని మీడియా కథనాలు చెబుతున్నాయి. ఇక క్షతగాత్రుల వివరాలు తెలియరాలేదు. దేశ మధ్య ప్రాంతంలోని పోర్‌గెరా బంగారుగని భూమిని ఆగస్టు నుంచి సకార్ తెగవారు ఆక్రమించుకొన్నారు. వాస్తవంగా ఈ భూమిపై హక్కులు పయాండె తెగవారికున్నాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య సాయుధ ఘర్షణ జరిగింది. ఆదివారం దాదాపు 300 రౌండ్లకుపైగా కాల్పులు జరిగాయి. ఇరువర్గాల మధ్య జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. మరోవైపు కెనడా జాతీయుడి యాజమాన్యంలో ఉన్న బంగారు గని అల్లర్ల కారణంగా మూతపడింది. స్థానిక భవనాలకు ముష్కరులు నిప్పుపెట్టారు. ఆస్పత్రులు, ప్రభుత్వ ఆఫీసులను మూసివేశారు.

దీనికితోడు ఆక్రమణలు, అక్రమ తవ్వకాల పరిస్థితిని మరింత దిగజార్చాయి. భూయజమానులు, స్థానికులను భయభ్రాంతులకు గురిచేసేందుకు హింసాత్మక కార్యకలాపాలు జరుగుతున్నాయని పపువా న్యూగినియా పోలీసు కమిషనర్ డేవిడ్ మన్నోంగి పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలను భయపెట్టేందుకు ఆయుధాలను ప్రదర్శించేవారని కాల్చిపారేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ఘర్షణలను ఆపడానికి భద్రతా దళాలకు అదనపు అధికారాలను ప్రభుత్వం కట్టబెట్టింది. ఆల్కహాల్ విక్రయాలు నిలిపివేయడం, రాత్రివేళల్లో కర్ఫ్యూ విధించడం వంటి చర్యలు తీసుకొంది. గతంలో కూడా ఈ ప్రాంతంలో అల్లర్లు జరిగేవి.. కానీ, ఈసారి ఆటోమేటిక్ ఆయుధాలు వాడటం పరిస్థితిని దిగజార్చింది.

ఈ బంగారు గని నుంచే ఒకప్పుడు దేశ ఎగుమతి ఆదాయంలో 10 శాతం లభించేది. వరుసగా చోటుచేసుకొంటున్న హింసాత్మక ఘటనలు, ప్రభుత్వం ఈ గనిని స్వాధీనం చేసుకోవడంలో జాప్యం జరగడంతో ఇక్కడ ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ యేడాది మొదట్లో ఈస్ట్ సెపిక్ ప్రావిన్స్‌లో జరిగిన హింసలో 26 మంది చనిపోయారు.. వారిలో 16 మంది చిన్నారులే. ఇక 2022లో ఈ గని వద్ద జరిగిన పోరాటంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ గని ప్రాంతంలోనే మే నెలలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో 2,000 మంది సజీవ సమాధి అయ్యారు.

# మైఖేల్ జాక్సన్ సోదరుడు టిటోజాక్సన్ మృతి

**ఇండియానా, సెప్టెంబరు 16:** ప్రపంచ విఖ్యాత పాప్‌సింగర్ మైకేల్ జాక్సన్ సోదరుడు టిటో జాక్సన్ 70వ ఏట కన్నుమూసారు. జాక్సన్ కుటుంబంలో ఐదో వ్యక్తిగా ఆయన కూడా పాపులర్ పాప్‌సింగర్‌గా ప్రసిద్ధికెక్కారు. ఐ వాంట్ యు బ్యాక్; ఎబిసి, డాన్సింగ్‌మెషిన్ వంటి వాటితో ఆయన ప్రపంచ ఖ్యాతిని గడించారు. మైఖేల్ జాక్సన్ సోదరులు కుటుంబసభ్యులు మైఖేల్; జెర్మేన్; జాకీ, మార్లాన్‌లతో ఉన్న బృందంలో కూడా కొనసాగారు. టిటో మరణాన్ని ఆతని ఆప్తమిత్రుడు స్టీవ్ మ్యానింగ్ ధృవీకరించారు. టిటో బహుశా గుండెపోటుతోనే చనిపోయి ఉంటారని, ఒక రోడ్‌ట్రిప్ డ్రైవ్‌లో వెళుతుండగానే ఈ సంఘటన జరిగిందని అయితే ఇప్పటికీ అధికారికంగా మాత్రం ధృవీకరించలేమని చెప్పారు. టిటో మేనల్లుడు సిగ్గీ జాక్సన్ కూడా టిటో మరణాన్ని ధృవీకరించారు. తన సోదరులు మార్లాన్, జాకీతో కలిసి చురుకుగా సంగీత కచేరిల్లో పాల్గొంటున్నాడు. ఇటీవలే ఇంగ్లండ్‌లో గత వారంలోనే ప్రదర్శన ఇచ్చాడు. ఆ తర్వాత లాస్ ఏంజెల్స్‌లో ఫూల్ ఇన్ లవ్‌ఫెస్టివల్‌పేరిట కచేరి నిర్వహించారు. బ్లూస్ గిటారిస్ట్‌గా కూడా సోలోప్రదర్శనలు ఇస్తున్నాడు. గడచిన 20 ఏళ్లుగా తాను సొంతంగాను, బిబి కింగ్ బ్లూస్ బ్యాండ్‌పైనా కూడా ఎన్నో ఆల్బమ్‌లు రూపొందించాడు.

# ట్రంప్‌పై హత్యాయత్నం చేసిన నేరగాడు..

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి అతడే ఆర్మీ రిక్రూటర్!



**వాషింగ్టన్, సెప్టెంబరు 16:** యుఎస్ మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నానికి పాల్పడిన ర్యాన్‌వెస్లీ రౌత్ గత చరిత్ర అంతా అనుమానాస్పదంగానే ఉంది. ఉక్రెయిన్‌కు మద్దతుగా రష్యాపై యుద్ధానికి అతడు సాయం చేసినట్లు గతంలో ఓ ప్రముఖ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. కీవ్ విషయంలో అమెరికా విధానంపై చాలా అసహనం వ్యక్తం చేశాడు. 2022లో న్యూస్‌వీక్ (రోమేనియా) పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ.. తాను 'ది ఇంటర్నేషనల్ లీజియన్ డిఫెన్స్ ఆఫ్ ఉక్రెయిన్ (ఒక రకమైన ఉక్రెయిన్ పదాతి దళం)లో వలంటీర్లను రిక్రూట్ చేస్తున్నానని చెప్పాడు. 'మంచి, చెడుకు మధ్య జరిగే పోరాటం ఇది. కథకు ఏమాత్రం ఇది తక్కువ కాదు' అంటూ నాడు వ్యాఖ్యానించాడు. అతడు డెమోక్రటిక్ పార్టీ సానుభూతిపరుడు. ఆ పార్టీకి విరాళాలు కూడా ఇచ్చాడు. హవాయిలో అతడి ఇంటి వద్దనున్న పికప్ ట్రక్కుపై బైడెన్-హారిస్ స్టిక్కర్ ఉంది.

**ప్రచారం పిచ్చి**

ఇక ర్యాన్ సోషల్ మీడియా ఖాతాల్లో తాను ఉక్రెయిన్ తరఫున యుద్ధంలో పాల్గొన్నానని చెప్పుకొంటున్నట్లు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించారు. 2024 మార్చి 25న న్యూయార్క్ టైమ్స్‌తో కూడా మాట్లాడుతూ తాలిబన్ల కారణంగా అఫ్గానిస్థాన్ నుంచి పారిపోయిన ఆ దేశ సైనికులను తాన ఉక్రెయిన్ తరఫున నియమించినట్లు పేర్కొన్నాడు. 2022 నుంచి తాను ఉక్రెయిన్‌లోనే ఉన్నట్లు వెల్లడించాడు.

ఉక్రెయిన్‌లోని ఇంటర్నేషనల్ వలంటీర్ సెంటర్‌కు తాను అధిపతినని సెమాఫోర్ పత్రిక వద్ద చెప్పుకొన్నాడు. ర్యాన్‌పై 2002లో మారణాయుధాలు కలిగి ఉన్నాడని నేరం రుజువైంది. నాడు చాలా రోజులు పరారీలో ఉన్నాడు. అంతేకాదు 2008లో 32 వేల డాలర్ల పరిహారం చెల్లింపు వివాదంలోను ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.

# పోలీస్ వ్యాన్‌లో వినాయకుడి విగ్రహంపై దుమారం

## బెంగళూరు పోలీసుల క్లారిటీ



**బెంగళూరు, సెప్టెంబర్ 16:** కర్ణాటకలోని బెంగళూరులో ఇటీవల ఓ వినాయకుడి విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో తరలించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ప్రధాని మోడీ సహా బిజెపి నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్రమంలో పోలీసులు దీనిపై స్పందించారు. ఆ గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసినట్లు వెల్లడించారు. కర్ణాటకలోని నాగమంగలలో ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణలను నిరసిస్తూ బెంగుళూరులో హిందూ సంఘాలు ఆందోళనలకు పిలుపునిచ్చాయి. అయితే దీనికి కోర్టు అనుమతి లేకపోవడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఆందోళనకారులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే వారి వద్ద ఉన్న ఓ వినాయకుడి విగ్రహాన్ని పోలీస్ వ్యాన్‌లో పెట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారడంతో ఇది రాజకీయ వివాదానికి దారితీసింది.

శాంతియుతంగా ఆందోళనకు దిగిన సంఘం ప్రతినిధుల నుంచి వినాయకుడి విగ్రహాన్ని లాక్కొని, పోలీసు జీపులో ఉంచారంటూ బిజెపి తీవ్రంగా ఖండించింది. అవినీతిపరులు, తీవ్రవాదులు, మావోయిస్టులు, దేశద్రోహులు కర్ణాటకలో స్వేచ్ఛగా తిరుగుతూ ఉంటే ప్రభుత్వం మాత్రం విఘ్నేశ్వరుడిని పోలీస్ జీపులోకి ఎక్కించిందంటూ మండిపడింది. అటు ప్రధాని మోడీ కూడా దీనిపై స్పందించారు. ఓ ర్యాలీలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో గణపతిని జైల్లో పెట్టారంటూ దుయ్యబట్టారు.

ఈ పరిణామాల నేపథ్యంలో బెంగళూరు పోలీసులు తాజాగా దీనిపై వివరణ ఇచ్చారు. 'కోర్టు ఆదేశాలను ధిక్కరించి ఆందోళనకారులు నిరసనలకు యత్నించారు. ఆ సమయంలో ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని విగ్రహాన్ని వ్యాన్‌లో పెట్టాం. ఆ తర్వాత అధికారుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశాం అని వెల్లడించారు.

# ఆన్‌లైన్‌లో లాటరీ ద్వారా మద్యం షాపుల లైసెన్సుల జారీ !

## - రాష్ట్రంలో 19న కొత్త లిక్కర్ పాలసీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం

**విజయవాడ,సెప్టెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీలో ఈ నెల 19న కొత్త మద్యం పాలసీ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. ఈ నెల 18న జరిగే క్యాబినెట్ భేటీలో కొత్త మద్యం పాలసీపై చర్చించనున్నారు. అనంతరం నూతన మద్యం పాలసీపై నోటిఫికేషన్‌ను విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ కొత్త లిక్కర్ పాలసీని అక్టోబరు 1 నుండి అమలు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించి ఆన్‌లైన్‌లో లాటరీ ద్వారా షాపుల లైసెన్సులు జారీ చేయనుంది. ప్రభుత్వం. వైసీపీ హయాంలో మద్యం ప్రభుత్వం అధ్వర్యంలోన దవగా ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే అవకాశం ఉంది. అటు ఇప్పటికే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో కొత్తగా మద్యం విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనికి సంబంధించిన పూర్వరంగం సిద్ధమైంది. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించిన విధి విధానాలు కూడ ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగే మంత్రి మండలి సమావేశంలో కొత్త లిక్కర్ పాలసీపై పూర్తి స్థాయిలో చర్చించి, ఈ నెల 19వ తేదీని దీనికి సంబంధించిన ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. కొత్త మద్యం పాలసీకి సంబంధించి ఇప్పటికే దశలవారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. సిఎం చంద్రబాబు వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీపై ఏపీ అధికారులు స్టడీ చేశారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రంలో అమలులో ఉన్న మద్యం విధానాలపై అధ్యయనం చేశారు. అక్కడ ఏయే రకాల బ్రాండులు అమ్ముతున్నారు, ధరలు ఏ విధంగా ఉన్నాయి, మద్యం షాపుల నిర్వహణ ఎలా ఉంది తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరిగింది. దీనిపై ప్రభుత్వానికీ నివేదిక ఇచ్చారు అధికారులు. దీనిపై దశల వారీగా సిఎం చంద్రబాబు మిగతా మంత్రుల సమక్షంలో చర్చలు జరిపారు. తర్వాత ఒక ఒకత్త మద్యం విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ నెల 18న మంత్రి మండలిలో కొత్త లిక్కర్ పాలసీపై చట్టసభ ఆమోదం తెలిపిన తర్వాత 19వ తేదీన నూతన మద్యం పాలసీకి సంబంధించిన ప్రకటనను ప్రభుత్వం విడుదల చేయనుంది. అక్టోబర్ 1వ తేదీ నుండి రాష్ట్రంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీలో అమలు చేసిన విధివిధానాలను పూర్తిగా రద్దు చేసే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో లాటరీ ద్వారా మద్యం షాపులు ప్రైవేటు వ్యక్తులకు కేటాయించే విధానాన్ని చంద్రబాబు సర్కార్ తీసుకురానుంది. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించింది. ప్రభుత్వమే సొంత మద్యం బ్రాండ్లను తయారుచేసింది. అయితే, జగన్ ప్రభుత్వం గతంలో ఉన్న బ్రాండ్లను రద్దు చేసి, నకిలీ బ్రాండ్లు సృష్టించి, నకిలీ మద్యాన్ని సరఫరా చేయడం వల్ల రాష్ట్రంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో తక్కు ధరకే నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసే విధంగా విధానం తీసుకొస్తామని ఎన్నికనల సమయంలో టీడీపి, జనసేన హామీ నిచ్చిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఆ తరహా విధానంపై దృష్టి సారించింది.

# రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక 13,95,004 మెట్రిక్ టన్నులు

## - గనులు,అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,సెప్టెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లోని 24 ఇసుక నిల్వా కేంద్రాల్లో 13,95,004 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. సోమవారం 890 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 150 మంది ధరఖాస్తు చేసుకోగా, వారందరికీ ఇసుకను సరఫరా చేసామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, వరద ప్రభావిత ప్రాంతాల వల్ల ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తర్వాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదని మీనా తెలిపారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో ఇసుక రవాణాకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని విన్నవించారు. పలు రీచ్‌ల నుండి ఇసుక సరఫరా నిల్చిపోయిందని, వర్షాలు తగ్గి రవాణా పరిస్థితులు మెరుగైన తర్వాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందని ఆయనపేర్కొన్నారు.

# రేషన్‌కార్డుల నిబంధనలు మార్చాలి

## అసదుద్దీన్ ఒవైసి వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా జారీ చేయబోతున్న రేషన్‌కార్డులు, హెల్త్‌కార్డుల లబ్దిదారుల ఎంపికకు కొత్త మార్గదర్శకాలు విధించాలని ప్రస్తుతం ఉన్న నిబంధలు సరిగాలేవని ఎంఐఎం అధినేత హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి రాష్ట్రప్రభుత్వంను కోరారు. 2011 జనాభాలెక్కల ప్రకారం రాష్ట్రంలో 5.67లక్షల నిరుపేద కుటుంబాలు అంత్యోదయ అన్నయోజన కార్డులతో లబ్దిపొందుతున్నారని గుర్తు చేశారు. క్యాబినెట్ సబ్‌కమిటికి ఓవైసి వినతిపత్రం ఇస్తూ హెల్త్‌కార్డుకు, రేషన కార్డుకు ఒకే తరహా ఆదాయ పరిమితి ఉండకూడదనివాటి మార్చాలని సూచించారు. ఆదాయపరిమితి గ్రామాలవారికి 1.5లక్షలు పెట్టారని ఇది కూడా వాస్తవిక వేతనం ద్రవ్యోల్బణం తోకూడిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా లేవని ఆయన వినతి పత్రంలో సూచించారు.

# మెడికల్ సీట్ల అక్రమార్జనకు పాల్పడుతున్న రామ్‌గోపాల్‌రెడ్డి

## పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** అదే విధంగా పులి వెందులకే చెందిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి గోపాల్‌రెడ్డి తన ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న మెడికల్ కళాశాలకు కేటాయించిన 50 సీట్లను కూటమి నేతలు వద్దంటున్నా పట్టించుకోకుండా తన స్వప్రయోజనాలు, తన ఆర్థిక అక్రమ ధనార్జనపైనే దృష్టి కేంద్రీకరిస్తూ రాయలసీమ విద్యార్థులకు అన్యాయం చేస్తూ పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని రీతిలో 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిపై కక్షతో మెడికల్ సీట్లు వద్దని, విద్యార్థులకు అన్యాయం చేయవద్దని కూటమి నేతలకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా నాటి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రూ. 8500 కోట్లతో 17 మెడికల్ కళాశాలల పనులను ప్రారంభించారన్నారు. 2024-25 ఏడాదిలోనే ఐదు మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకురాగా, రాయలసీమ నుంచి పులివెందుల, ఆధోని మెడికల్ కళాశాలలకు 300 ఇంటెక్ సీట్లు కలిగి ఉన్నాయన్నారు. పులివెందుల క ళాశాలలో నేషనల్ మెడికల్ కమిషన్ 50 సీట్లు ఇన్‌టెక్‌తో అడ్మిషన్లు నిర్వహించమని, ఈఎంఈ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సూచించిందన్నారు. అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మంచి పేరు వస్తుందన్న కక్షతో రాష్ట్ర ప్రభుత్వం పులివెందుల కళాశాలను నడపలేమని రాత పూర్వకంగా తెలియజేస్తూ ఆ కళాశాలను లిస్ట్ నుంచి తొలగించడం దుర్మార్గకరమని విమర్శించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పులివెందుల కళాశాలలో 3 నెలల కాలంలో ఎప్పుడైనా సందర్శించావా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. అదే విధంగా 2023లో మెడికల్ కళాశాలకు సంబంధించి స్టాఫ్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారీ చేసి కాలేజీని ప్రారంభించింది వాస్తవమా కాదా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సమాధానంచెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆరు నెలల సహవాస దోషంతో జాతీయ పార్టీకి చెందిన సత్యకుమార్ పార్టీ సిద్ధాంతాలు వీడనాడి టిడిపి సహవాసంతో సంకుచిత ధోరణితో మెడికల్ సీట్లను కోల్పోయేలా వ్యవహరిస్తూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మెడికల్ విద్యార్థులకు న్యాయం జరిగేలా తమ పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నాం.

# పిసిసి పదవుల్లో గొల్ల కురుమలకు ప్రాధాన్యత ఇవ్వండి

## పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ ఆఫీస్‌లో వినతిపత్రం అందజేత

హైదరాబాద్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర జనాభాలో 18శాతం ఉన్న గొల్ల కురుమలకు మంత్రి పదవితోపాటు మూడు ఎమ్మెల్సీలు ఆరు కార్పొరేషన్ చైర్మన్ పదవలు ఇవ్వాలిన యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆఫీసులో వినతి పత్రాన్ని అందజేశారు. గొల్లకురుమలకు టిపిసిసి కూర్పులో సముచిత స్థానం ఇవ్వాలని రాములు కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 53.4శాతం ఓటు బ్యాంకు కలిగిన గొల్లకురమలు కృషిచేశారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బలమైన కమ్యూనిటిగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషిచేస్తామని వారు తెలిపారు. ఇటీవల ప్రకటించిన కార్పొ రేషన్‌లకు గొల్లకురుమలకు అవకాశం కల్పించలేదన్నారు.



సభావేదికపై మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## - భౌతిక దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ

## - మంత్రులు, ప్రజా ప్రతినిధుల హామీ

## మంత్రి సత్యకుమార్ యాదవ్

**పుట్టపర్తి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** తమ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తామని మంత్రులు సత్యకుమార్ యాదవ్, ఎస్. సవిత, ఎంపి బి.కె.పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తదతరులు సంయుక్తంగా హామీ ఇచ్చారు. సోమవారం పుట్టపర్తిలోని సాయిఅరామం నందు శ్రీసత్యసాయి జిల్లా ఎపియుడబ్ల్యూజె అధ్యక్షులు చింతకాయల పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎపియుడబ్ల్యూజె మహాసభకు వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు రాష్ట్ర ఎపియు డబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు, రాష్ట్రప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, కర్నూలు అధ్యక్షులు నాగరాజు, తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఎపియుడబ్ల్యూజె అనంతపురం అధ్యక్షులు ప్రభాకర్, ఈఎస్‌రాజ్, పయ్యావుల ప్రవీణ్, ఐజెయు సభ్యులు శ్రీనివాసులు, శ్రీసత్యసాయిజిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదు ర్కొంటున్న సమస్యలనుయూనియన్ పెద్దలు సభదృష్టికి తీసుకురాగా స్పందించిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తాని హామీ ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు " సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి, డైరెక్టర్ల సహకారంతో రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ సౌకర్యంతో పాటు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ ఫలాలు అన్ని అందేలా చర్యలు తీసుకుంటాం. హెల్త్ కార్డులు జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో వర్తించేలా ప్రత్యేక కమిటీ వేసి చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో 12 వేల మంది జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాము. పాత్రికేయులు కూడా పత్రికా రంగంలో జవాబుదారిగా ఉండాలి. ప్రతి కూల వార్తలు రాసేటప్పుడు సమగ్ర సమాచారాన్ని సేకరించిన తరువాతే ప్రజలవరకు చేరవేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వం నాలుగేళ్ళ కాలంలో 25% పనులు కూడా పూర్తి చేయలేదు. మెడికల్ కళాశాలల నిర్మాణంలో కేవలం 16% బిల్లులు మాత్రమే జగన్మోహన్ రెడ్డి చెల్లించడం చూస్తే ఆయనకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుంది. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి నిర్లక్ష్యధోరణి ప్రదర్శించారు. తద్వారా ఫేస్-2 క్రింద చేపట్టిన 5 మెడికల్ కళాశాలలైన మదనపల్లి, ఆదోని, మార్కాపురం, పులివెందుల, పాడేరు వైద్యకళాలకు ఒక్కొక్కటి 150 సీట్లు చొప్పున 750 సీట్లు అదనంగా కల్పించేందుకు వైద్యఆరోగ్యశాఖ కసరత్తు చేయగా గత ప్రభుత్వం నిర్వాకం వల్ల జాతీయ వైద్య కమీషన్ ఈ యేడాది జూన్ 24వ తేదిన తనిఖీలు చేసి అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ క్రమంలో గిరిజన ప్రాంతమైన పాడేరు మెడికల్ కళాశాలనైనా మంజూరు చేయాలని, తమ న్ని సౌకర్యాలు కల్పిస్తామని నచ్చచెబితే ఆకళాశాలకు లెటర్‌ఆఫ్ పర్మీషన్ మంజూరుచేశారు.

# లైంగికంగా వేధిస్తున్నాడని జానీమాస్టర్‌పై ఫిర్యాదు

## జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాయుదర్గం పోలీసులు



కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌తో బాధితురాలు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** జనసేన నాయకుడు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌పై ఆదివారం రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. అక్కడి నుంచి సోమవారం నార్సింగి పోలీసుస్టేషన్‌కు కేసు బదలీ చేశారు. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి వివరాల ప్రకారం.. గండిపేట మండలం నార్సింగిలో ఉంటున్న ఓ యువతి (21) (డ్యాన్స్ మాస్టర్) ఐదారేళ్లుగా కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌తో కలిసే పనిచేస్తున్నారు. ఈమె ఆదివారం రాయ దుర్గం పోలీసులకు ఫోన్‌చేసి జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తనపై జానీ మాస్టర్ ఔట్‌డోర్ షూటింగ్‌లకు వెళ్లే సమయంలో లైంగికంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, సోమవారం బాధిత యువతికి ఫోన్‌చేసి, ఆరోపణలు ఫిర్యాదు ఆధారాలను తీసుకొని నార్సింగి పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించగా ప్రస్తుతం అందుబాటులో లేను, తరువాత వచ్చి ఫిర్యాదు చేస్తానని అన్నారని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు. ఆమె స్టేషన్‌కు వచ్చి చూపించే ఆధారాల మేరకు జానీ మాస్టర్‌పై చర్య తీసుకుంటామని వివరించారు.

**జానీమాస్టర్ జనసేన కార్యక్రమాల్లో పాల్గొనరాదు**

స్టార్ క్యాంపెయినర్, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై లైంగిక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇకపై ఆయన జనసేన పార్టీ చేపట్టే కార్యక్రమాలకు దూరంగా ఉండా లని ఆయనకు పార్టీ అధిష్ఠానం నుంచి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. జానీమాస్టర్‌ను సంప్రదించేందుకు మీడియా ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# నేడే కేజ్రీవాల్ రాజీనామా?

## సాయంత్రం 4.30 గంటలకు లెఫ్టినెంట్ గవర్నర్‌తో భేటీ

## రోజంతా పార్టీ కేడర్, మంత్రులు, ఎమ్మెల్యేతో సమావేశాలు

## తన వారసుడి ఎంపికపైనే మొత్తం ఫోకస్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** ముఖ్యమంత్రి పదవికి రెండురోజుల్లోనే రాజీనామాచేస్తానని ప్రకటించిన ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ మంగళవారం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలిసేందుకు అపాయింట మెంట్ కోరారు. సాయంత్రం 4.30 గంటలకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను కలిసి తన రాజీనామాను అందచేస్తారని తెలుస్తోంది. అంతకుముందు లెఫ్టినెంట్ గవర్నర్‌తో విస్తృత స్థాయి చర్చలు జరుపుతారని పార్టీ నేతలు తెలిపారు. ఆప్ కార్యకర్తల సమావేశంలోనే సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. ముందస్తు ఎన్నికల కోసమేనని రాజకీయ పండితులు చెప్పినా మహారాష్ట్ర ఎన్నికలతోపాటు జరిగే అవకాశం లేదని ఎన్నికల సంఘంనుంచి చూచాయగా సంకేతాలు వచ్చాయి. ముఖ్యమంత్రి సీటులో కూర్చోనని, నిర్దోషిగా వచ్చినతర్వాతనే తానుమళ్లీ సీఎంగా వస్తానని ఆయన ప్రకటించారు. ఢిల్లీ ఎన్నికలు కొన్ని నెలల్లోనే జరగాల్సి ఉంది. కోర్టులపరంగా నాకు న్యాయం జరిగిందని, ఇపుడు ప్రజాకోర్టునుంచి న్యాయం అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆదేశంతోనే తాను సీఎం సీట్లోకి వస్తానని ఆయన స్పష్టంచేయడంతో రాజకీయంగా ప్రకంపనలు రేపింది. కేజ్రీవాల్ నిజాయితీపరుడు, అమాయకుడా కాదా అని ఢిల్లీప్రజలనే అడుగుతున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు డిపూనయటి సిఎంగా పనిచేసిన మనిష్ సిసోడియా కూడా ప్రజల తీర్పుతోనే తాను మళ్లీ సెక్రటేరియట్‌కు వస్తానని ప్రతిజ్ఞ చేసారు. ఇదిలా ఉంటే సోమవారం కేజ్రీవాల్ తన నివాసంలో ఎడ తెరిపిలేని సమావేశాలు నిర్వహించారు. ఈభేటీలో కేజ్రీవాల్ వారసుడిని ఎంపికచేయ నున్నారు. సీఎం రేసులో ఆప్‌నుంచి పలువురు పోటీలో ఉన్నారు. ప్రధానంగా భార్య సునీతాకేజ్రీవాల్‌పేరు వినిపిస్తోంది. ఆ తర్వాత రాఘవ్‌ఛద్దా, కీలకశాఖల మంత్రిగా ఉన్న అతిషి మోరెనా, సౌరభ్ భరద్వాజ్‌లపేర్లు ఉన్నాయి. వీరితోపాటు మరికొందరిపేర్లు ఉన్నా ఈ నలుగురిలో ఎవరో ఒకరికి ఛాన్స్ వస్తుందని అంచనా. సంజయ్‌సింగ్, కైలాస్ గెహ్లోత్‌లపేర్లు కూడా వస్తున్నాయి. ఎవరికి ఏకపక్షంగా ఇచ్చినా సమస్యలు రానున్నందున కేజ్రీవాల్‌అప్రమత్తంగా ఉంటున్నారు. కేజ్రీవాల్ తన అధ్యక్షతన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించారు. సీనియర్ ఆప్ నాయకులు, మంత్రులు వచ్చారు. కొత్త సీఎం ఎంపిక విషయంలో మంత్రులందరితో వేరువేరుగా చర్చించినట్లు తేలింది. ఇక ఎమ్మెల్యేలతోకూడా కేజ్రీవాల్ చర్చించి ముఖ్యమంత్రిని ఎంపికచేస్తారని చెపుతున్నారు. ఏకాభిప్రాయం కుదిరితే వచ్చే రెండురోజుల్లోనే ఢిల్లీ సీఎం అభ్యర్థి ఎవరో తేలిపోతుందని పార్టీనేతలు చెపుతున్నారు.

# గచ్చిబౌలిలో నర్సింగ్ విద్యార్థి అనుమానాస్పద మృతి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 16 ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని ఓ నర్సింగ్ విద్యార్థి అనుమానా స్పద మృతి తీవ్రసంచలనం సృష్టించింది. స్నేహితులతో కలిసి నగరంలో గణేశ ఉత్సవాలు చూసేందుకు వచ్చిన యువతి తాను ఉంటున్న హోటల్ గదిలో ఉరివేసుకుంది. యువతితో పాటు హోటల్‌లో ఉన్న ఆమె స్నేహితులే అత్యాచారం చేసి హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, పోస్టుమార్టం నివేదిక, విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన గోల్ల వెంకటయ్య, స్వర్ణలతలకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. వెంకటయ్య పెద్దకుమార్తె గోల్ల శృతి(23) నర్సింగ్ విద్యను పూర్తిచేసి నార్సింగిలోని అరాన్ ఆసు పత్రిలో మూడు నెలలపాటు నర్సుగా అప్రెంటీస్ పనిచేసింది. గచ్చిబౌలిలోని మరో ఆసుపత్రిలో సైతం 10 రోజులపాటు విధులు నిర్వహించిన శృతి జడ్చర్లకు వెళ్లగా అక్కడ ద్విచక్రవాహనం మీద నుంచి కిందపడడంతో గాయపడి కొన్ని రోజు లుగా ఇంటివద్దే ఉంటున్నది. షాద్‌నగర్‌లో నివాసం ఉండే శృతి స్నేహితురాలు మౌనికతో కలిసి ఈ నెల 14న నగరానికి వచ్చింది. వీరితో పాటు వీరి స్నేహితులు విద్య పోగు జీవన్‌పాల్, పిన్నెల్లి వెంకటేష్‌లతో కలిసి శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో గచ్చిబౌలి చిన్న అంజయ్య నగర్‌లోని రెడ్‌స్టోన్ హోటల్‌లో రెండు గదులు అద్దెకు తీసుకున్నారు. మూడో అంతస్తు రూమ్ నెంబరు 301లో శృతి, జీవన్‌లు, ఐదో అంతస్తు రూమ్ నెంబరు 505లో మౌనిక, వెంకటేష్ ఉన్నారు. ఆదివారం సాయంత్రం నలుగురు రూమ్ నెంబరు 301లో మద్యం సేవించారు. అ సమ యంలో సెల్‌ఫోన్‌లో సినిమా చూస్తున్న శృతి తలనొప్పిగా ఉందని చెప్పి రూమ్ నెంబరు 505కు వెళ్లి పడుకుంది. రాత్రి 9.30 గంటలకు సికింద్రాబాద్‌లో నిమజ్జనం శృతికి ఫోన్ చేయగా, ఆమె స్పందించలేదు. దీంతో మౌనిక, జీవన్‌పాల్, వెంకటేష్ సికిందరాబాద్‌కు వెళ్లారు. అనంతరం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో హోటల్‌కు తిరిగి వచ్చారు. రూమ్ నెంబరు 505కి వెళ్లి తలుపుకొట్టగా శృతి తలుపుతీయలేదు. మాస్టర్ కీతో గది తలుపులు తెరిచి చూడగా, శృతి సీలింగ్ ఫ్యాన్‌కు బెడ్‌షీట్‌తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది.

మిగిలిన స్నేహితులు శృతి తండ్రి వెంకటే ష్‌కు ఫోన్‌చేసి చెప్పారు. హోటల్ నిర్వాహకులు ఇచ్చిన సమాచా రంతో పోలీసులు సైతం ఘటనా స్థలికి చేరుకున్నారు. శృతి కుటుంబ సభ్యులు హోటల్‌కు వచ్చేసరికి పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం తరలిం చేందుకు ఆంబులెన్స్‌లోకి ఎక్కించారు.

# రాష్ట్రావతరణ తరహాలో ప్రజాపాలన వేడుకలు

## పోలీసు శాఖ సహా అన్ని పౌర విభాగాల్లో కార్యక్రమాలు చేబట్టాలని ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17వ తేదీన జరిగే తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రజా పాలన దినోత్సవంగా జరిపేందుకు ని ర్ణయించిప సర్కారు దీనిని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు సహా అన్ని పౌర విభాగాల్లో నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసింది. డిజిపి కార్యాలయంతో పాటు రాష్ట్రంలోని అ న్ని జిల్లాల పోలీసు కేంద్రాలు, పౌర విభాగాలలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని సర్కారు ఆదేశించింది. ఇప్పటి వరకు స్వాతంత్ర దినోత్సవం తో పాటు గణతంత్ర వేడుకలు, జూన్ రెండవ తేదీన జరిగే రాష్ట్రావతన దినోత్సవం రోజున మాత్రమే జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరిపే వారు. ఇక ము ందు సెప్టెంబర్ 17వ తేదీన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కూడా ఉత్సవాలు జరపాలని సర్కారు ఆదేశించింది.

హైదరాబాద్‌లో పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే అధి కారిక కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేయనుండగా ఇందులో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి జితేందర్ సహా హైదరాబాద్‌కు చెం దిన ప్రజా ప్రతినిధులు, పౌర, పోలీసు విభాగాల అధికారులు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో డిజిపి కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో ఐజి రమేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేయనున్నారు. ఆయనతో పాటు డిజిపి కార్యాలయంలోని ఇతర అధికారులు పాల్గొనున్నారు. నగరంలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ క మిషనరేట్లలోనూ ఇదే తరహాలో కార్యక్రమాలు జరగనున్నాయి. హైదరాబాద్ కొత్వాల్ ఆనంద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే అధికారిక వేడుకల్లో పాల్గొననుండడంతో ఆయనకు బదులుగా మరో అధికారి బంజారా హిల్స్‌లోని కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తారు.

# ఐజిఎస్‌టి స్కాంపై సిఐడి దర్యాప్తు వేగిరం

## సోమేశ్‌కుమార్ సహా ముగ్గురు నిందితుల విచారణకు ఏర్పాట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఐజిఎస్‌టి స్కాంపై సిఐడి విచారణ మరింత వేగం పుంజుకుంది. 1400 కోట్ల రూపాయలకు పైగా నిధుల గోల్‌మాల్‌కు సంబంధించిన ఈ స్కాంపై గత జులై 26వ తేదీన వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసిఎస్ పోలీసులు మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగారెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబు సహా మరికొందరిపై ఐపిసి 406, 409, 120 (బి), ఐటి చట్టం కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. వాణిజ్యపన్నుల శాఖలో వెలుగు చూసిన 1400 కోట్ల రూపాయల భారీ కుంభకోణం రాజకీయంగానూ ప్రకంపనలు రేపడంతో దీనిపై లోతుగా విచారించడంతో పాటు దోషులను గుర్తించి, శిక్షించేందుకుగానూ ఈ కేసును సిఐడికి బదలాయించడం విదితమే. హైదరాబాద్ పోలీసులు విచారణ చేబట్టిన రెండు రోజులకే (జులై 29వ తేదీన) ఈ కేసును సిఐడికి బదలాయించడంతో వెంటనే ఆ విభాగం అధికారులు రంగంలో దిగి అన్ని ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును సిఐడి డిజి శిఖా గో యల్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం విచారిస్తోంది. అయితే ఈ కేసు విచారణపై రెండు నెలల పాటు కొంత స్తబ్ధు నెలకొనగా నాలుగు రోజుల క్రితం సిఐడి అధికారు లు అనూహ్యంగా మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగా రెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబులకు నోటీసులు జారీ చేయడం సంచలనం రేపింది. వాస్తవానికి రెండు నెలల ముందే వీరికి నోటీసులు జారీ అవుతాయని వార్తలు వచ్చినా పలు కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. దీనిపై సిఐడి అధికారులు ఇప్పుడు తాఖీదులు జారీ చేశారు. ఈ తాఖీదుల మేరకు వారం రోజుల్లోనే నలుగురిని సిఐడి విచారించే వీలుందని తెలిసింది.

**గోల్‌మాల్‌పై అన్ని వివరాలు సేకరించాకే తాఖీదులు జారీ చేసిన సిఐడి**

ఇదిలావుండగా ఐజిఎస్‌టి స్కాంకు సంబంధించి సిటీ సిసిఎస్ పోలీసుల నుంచి కేసు నమోదుతో పాటు పిర్యాదు తాలూకు వివరాలను సేకరించిన సిఐడి బృందం ఆ తరువాత దీనిపై మరిన్ని వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారుల నుంచి కూడా సేకరించింది. వాణిజ్య పన్నుల శాఖలో ఇదివరకు కమిషనర్‌గా పనిచేసిన శ్రీదే వితో పాటు మరికొందరు అధికారుల నుంచి వివరాలు సేకరించారు. దీంతో పాటు దీనిపై ఫిర్యాదు చేసిన మరో ఉన్నతాధికారి రవి నుంచి కూడా వివరాలు సేకరించా రు. ఈ వివరాల ఆధారంగా వాణిజ్య పన్నుల శాఖలో నిధుల గోల్‌మాల్ ఎలా జరిగింది...? దీనికి గల కారణాలు ఏమిటీ...? అనే అంశాలపై సిఐడి అధికారులు ఒక నిర్ణయానికి రావడానికి కొంత ఆలస్యం అయ్యిందని తెలిసింది. మరోవైపు ఈ కేసు తెలంగాణకే పరిమితం కాకుండా ఎపి, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్‌లలోనూ వి స్తరించడంతో ఆ రాష్ట్రాల నుంచి కూడా సిఐడి అధికారులు కొంత సమాచారం సేకరించినట్లు తెలిసింది. ఇప్పటి వరకు సేకరించిన వివరాల ఆధారంగా ఈ కేసులో నిం దితులుగా వున్న మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరాంప్రసాద్, సంగా రెడ్డి జిల్లా కందిలో గల హైదరాబాద్ ఐఐటిలో అసిస్టంట్ ప్రొఫెసర్‌గా వున్న శోభన్ బాబులను విచారించి వారి వాంగ్మూలం తరువాత ఈ కేసులో మరికొందరు నిం దితులను చేర్చే వీలుందని తెలిసింది. ఈ గోల్‌మాల్ అంతా సోమేష్‌కుమార్ ఆదేశాల మేరకే జరిగిందని మిగతా నిందితులు ఈ కేసును మొదట విచారించిన సిటీ పో లీసులకు వెల్లడించడంతో సిఐడి అధికారులు సోమేష్‌కుమార్‌పైనే ఎక్కువగా దృష్టి సారించే అవకాశాలున్నాయి. రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధి కారి ఒక కుంభకోణంలో పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావడం ఇదే మొదటిసారి. ఉమ్మడి ఎపి హయాంలో వై.ఎస్ జగన్ అక్రమాస్తుల కేసును సిబిఐ విచారి ంచిన సమయంలో అప్పటి ఉమ్మడి ఎపి మాజీ చీఫ్ సెక్రటరీగా వున్న ఎస్వీ ప్రసాద్‌ను సిబిఐ అప్పటి జెడి లక్ష్మీ నారాయణ విచారించారు. అయితే ఇందులో ఎస్వీ ప్ర సాద్ పాత్రపై ఎలాంటి రుజువులు వెల్లడికాలేదు. దీని తరువాత 1400 కోట్ల రూపాయల ఐజిఎస్‌టి స్కాంలో తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ సిఐడి విచారణకు హాజరు కానుండడం ప్రత్యేకతను సంతరించుకుంది. నిబంధనల మేరకు 75 కంపెనీలు పన్నులు చెల్లించినా దీనికి సంబంధించిన నిధులు సర్కారు ఖజా నాకు చేరకుండా పక్కదారి పట్టడం వెనుక సోమేష్ కుమార్ హస్తం వుందని సిటీ పోలీసులకు ఆధారాలు లభించడం తెలిసిందే. దీంతో పాటు రాష్ట్ర బివరేజెస్ కార్పొరేషన్ చెల్లించిన వెయ్యి కోట్ల రూపాయల పన్నులు సైతం ఇతరుల జేబుల్లోకి మళ్లాయని తేలింది. ఇలా జరగడానికి కూడా సోమేష్ కుమార్ కారణం మిగతా నిందితులు చెప్పడంతో ఈ కేసు విచారణ మరిన్ని మలుపులు తిరిగే వీలుంది.

# తెలంగాణ విమోచన దినోత్సవానికి పెరేడ్‌గ్రౌండ్ ముస్తాబు



### భారీ పోలీసు భద్రత.. ఏర్పాట్లు పరిశీలించిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు సికింద్రాబాద్ పరేడ్ మైదానం ముస్తాబైంది. సోమవారం పరేడ్ మైదానంలో ఏర్పాట్లను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ జాతి ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టవద్దని చాలా సందర్భాల్లో మాట్లాడాం, కానీ ఆనాటి కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నడూ స్పందించలే దన్నారు. వాళ్ల స్వార్ధ కోణంలో ఆలోచించు కున్నారు తప్ప తెలంగాణా జాతి కోరుకునేటువంటి ఆలోచన చేయలేద న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విమోచన దినాన్ని బాజాప్తా జరిపి తీరుతామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా రాజకీయ వత్తిళ్లకు లోనయ్యి తెలంగాణ జాతిని, ప్రజల ఆత్మగౌరవాన్ని అవమాన పరిచాడని ఈటల ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్న నాడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా భారతీయ జనతాపార్టీ సెప్టెం బరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుతామని చెప్పిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. కేంద్రంలో అధికా రంలోకి వచ్చిన తరువాత తెలంగాణా పేరు చెప్పుకున్న పార్టీ కూడా తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపర్చిం దన్నారు. కాబట్టి ఆ బాధ్యత నెత్తిమీద వేసుకుని విమోచన దినోత్సవం అమలు చేసే దాంట్లో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నాయకత్వంలో ఇక్కడ విమో చన దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని రకాల లాంఛ నాలతో ఉదయం గం. 8.00లకు జెండాను ఆవిష్కరించి తెలంగాణ స్వతంత్ర్య దినోత్సవాన్ని,విమోచన దినోత్స వం జరుపుకోబోతున్న సందర్భంగా మేధావు లుగా, సంఘ సంస్కర్తలుగా, రాజకీయ నాయకులుగా, చైతన్య పరులుగా ఈ వేడుకలలో పాల్గొని అమరుల త్యాగాలను మరో సారి గుర్తు చేసుకుందామని తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. వందల సంవత్సరాలు జరిగినటువంటి పోరాటంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా అనేకమంది అమరులయ్యా రన్నారు. అందులో పత్రిక రచయితలు, ఉద్యమకారులు, ఆనాటి నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన వారు చనిపోయారన్నారు. చివరి సమయంలో ఏ రజాకార్ల మూకలైతే ప్రజానీకం మీద విచ్చల విడి దాడులు చేస్తున్నపుడు దాన్ని సహించలేక తిరగబడినటువంటి అనేక మంది అమరులయ్యారని ఆయన పేర్కొన్నారు. అమరుల త్యాగాలను ఈ జాతి ఎప్పుడు మర్చిపోదన్నారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, కొన్ని వేలాది మంది అమరులు, వాళ్ల అమూల్యమైన ప్రాణాలు పణంగా పెట్టి తెచ్చిందేనని ఈటెల గుర్తు చేసారు. తెలంగాణా ప్రజలను తాను వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నానని, ప్రతి ఊర్లో మనం జెండా పండుగ జరుపుకొని తెలంగాణా జాతి విమోచన దినోత్సవం గొప్పగా జరుపుకోవాలని కోరుతున్నానన్నారు. కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి, సికిందరాబాద్ పార్లమెంట్ ల ప్రజలు ఉదయాన్నే వచ్చి విమోచన దినోత్సవం వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని ఈటల రాజేందర్ కోరారు.

**అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు..**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వివిధ రకాలైన కళాకారుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. గుస్సాడి, డప్పు, లంబాడి నృత్యం వివిధ రకాలైన ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

## హైదరాబాద్‌ను ప్రపంచ ఫార్మా కంపెనీల క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతాం

### జీనోమ్ వ్యాలీలో పెట్టుబడుల విస్తరణపై ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 16:** నగర శివారులోని జినోమ్ వ్యాలీలో ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు రూ.3000 కోట్లకు పైబడిన పెట్టు బడులతో ఏర్పాటు చేసిన ఔషధ పరిశ్రమ,ఆర్ అండ్ సెంటర్, మౌలిక సదుపాయాల కేంద్రాన్ని సోమవారం నాడు ప్రారంభించారు. జీనోమ్ వ్యాలీలో పెట్టుబడుల విస్తరణపై వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై చర్చించారు. తర్వాత లారస్ లేబరెటరీస్ యూరప్‌కు చెందిన కెఆర్ కెఏ అనే బహుళ జాతి సంస్థతో కలిసి ఏర్పాటు చేసిన ఉత్పాదన కేంద్రాన్ని ప్రారంభించారు. లారస్ వచ్చే నాలుగేళ్లలో ఈ సదుపాయంలో రూ.2,500 కోట్ల పెట్టుబడి పెడుతుంది. 2800 మంది నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. 3జివి అనే భవనాల సముదాయాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన రూ.105 కోట్ల విలువైన ఈ భవన సముదాయం పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తే పలు పరిశోధన సంస్థల ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు దొరుకుతాయి. 3జివి 1,50,000 చ.అడుగుల్లో ఈ సముదాయాన్ని నిర్మించింది. 8.5 ఎకరాలల్లో బయోపొలిస్ అనే సంస్థ ఏర్పాటు చేయనున్న భవన సముదాయానికి శ్రీధర్‌బాబు శంఖుస్థాపన చేశారు. రూ.700 కోట్ల వ్యయంతో బయోపొలిస్ ఇక్క డ పది లక్షల చదరపు అడుగుల్లో అన్ని వసతులతో కూడిన ప్రాం గాణాన్ని అభివృద్ధి చేస్తుంది. ఇందులో ప్రయోగాలు, ఆర్ అండ్ సెంటర్లు, అంకుర సంస్థలకు స్థలాన్ని అద్దెకి స్తారు. ఈ కాంప్లెక్స్ పూర్త యిన వెంటనే కార్యకలాపాలు ప్రారంభించడానికి పలు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి.

అవిన్ని కార్యరూపం దాలిస్తే 6500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. అనంతరం శ్రీధర్‌బాబు జినోమ్ వ్యాలీ అభివృద్ధి, విస్తరణపై 30 పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమయ్యారు. ఇందులో భారత్ బయోటెక్, సింజిన్,బయోలజికల్-ఇ, జెఎంపీ లాంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఉన్నారు. జినోమ్ వ్యాలీని ఏషియాలోనే అధునాతన ఫార్మా, పరిశోధనలు, లైఫ్ సైన్సెస్ చిరునామాగా మారాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. నూతన ఆవిష్కరణలకు సంబంధించి సానుకూల వాతావరణాన్ని తాము కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీనిని సద్వినియోగం చేసుకుని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి,విస్తరణ పనులకు సంబంధించి హామీ ఇచ్చిన మేరకు పనులు పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. కేంద్రీకృత రసాయన శుద్ధి ప్లాంటు, రోడ్ల విస్తరణ, పచ్చదనం పెంపొందించటం లాంటి సదుపాయాలతో జీనోమ్ వ్యాలీని ఒక ఆకర్షణీయ ఉత్పాదన, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

జీనోమ్ వ్యాలీ కార్యక్రమాల్లో శ్రీధర్‌బాబుతో పాటు టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి,మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పొత్రు,టిజిఐఐసి ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, లైఫ్‌సైన్సెస్, ఫార్మా డైరెక్టర్ శక్తి నాగప్పన్,టిజిఐఐసి సిఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ విమోచన, విలీనంలో బిజెపి పాత్ర లేదు

### రాజకీయం కోసం ఆ పార్టీ చరిత్రనే వక్రీకరిస్తోంది

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం విలీనం, విమోచనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందనీ, ఇందులో బీజేపీ పాత్ర ఏమాత్రం లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా..జి.చిన్నారెడ్డి అన్నారు. ఎలాంటి రక్తపాతం లేకుండా రాజనీతితో అప్పటి హోంమంత్రి వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేయించారని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్‌లో చిన్నారెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. విమోచన, విలీనం విషయంలో ఏమాత్రం విషయ పరిజ్ఞానం లేని బీజేపీ, ఇతర పార్టీల నేతలు అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. చరిత్ర ఆధారంగా భవిష్యత్ నిర్మాణం జరుగుతుందనీ, చరిత్రను ఎవరూ మార్చలేరని పేర్కొన్నారు. దీనిని వక్రీకరించే ప్రయత్నం చేయడం బీజేపీ నాయకులకు తగదని సూచించారు. భావి తరాలకు చారిత్రక వాస్తవలు తెలపాల్సిన బాద్యత రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులకు ఉంటుందనీ, అయితే, రాజకీయాల కోసం చరిత్రను విస్మరిస్తే రాజకీయ పార్టీల ఉనికి గాని, బీజేపీ పరువు గానీ బజారు పాలవు తుందని వ్యాఖ్యానించారు. విమోచన, విలీనం చరిత్ర తెలియకుండానే బీజేపీ నేతలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారనీ, వాస్తవానికి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనయ్యే నాటికి బీజేపీ అసలు పుట్టనే లేదనే విషయాన్ని ఆ పార్టీ నేతలు గ్రహించాలని ఈ సందర్భంగా చిన్నారెడ్డి సూచించారు.

## ప్రజాపాలన దినోత్సవంలో కేంద్రమంత్రులు పాల్గొనాలి

### ఎంపి మల్లు రవి పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ప్రజాపాలన దినోత్సవంలో కేంద్ర మంత్రులు పాల్గొనాలని పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి పిలుపునిచ్చారు.

సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో రవి మాట్లాడుతూ కిషన్‌రెడ్డి ప్రజా పాలన దినోత్సవంలో హాజరుకాలేమని నిర్లజ్జగా తెలిపారని మల్లు రవి మండిపడ్డారు. సిఎం స్వయంగా లేఖరాసి పంపినా రాలేను అని చెప్పారని ఆయన ఆవేదన చెందారు. 1948 సెప్టెంబర్ 17 రాజుల పాలన పోయి ప్రజాపాలన మొదలైందని అందుకే సిఎం రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినంగా జరుపుతున్నారని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి గజేంద్రషెఖావత్, బండి సంజయ్‌లను కూడా ఆహ్వానించామని ఆయన చెప్పారు.

తెలంగాణ స్వతంత్ర పోరాటంలో బిజెపి పాల్గొలేదని, నిజానికి అప్పుడు బిజెపి పుట్టలేదని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా పదేళ్ల బిఆర్ఎస్ కూడా సెప్టెంబర్ 17ను గుర్తించలేదన్నారు.

## సాధారణ స్థాయికి చేరుకుంటున్న ఉల్లి ధరలు

### వెల్లడించిన కేంద్రం

### త్వరలో హైదరాబాద్‌కు విస్తరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** గత కొన్ని నెలలుగా ఆకాశాన్నం టుతున్న ఉల్లిపాయల ధరలు క్రమేపీ సాధారణ స్థాయికి చేరుకుంటున్నాయని కేంద్రం ప్రకటించింది. సబ్సిడీ ఉల్లిని విక్రయించేందుకు చర్యలు చేపట్టడంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కొద్ది రోజుల్లోనే వాటి ధర 5 రూపాయల మేర తగ్గాయని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ, ముంబై, చెన్నైతో పాటు, దేశంలోని ఇతర నగరాల్లో ఉల్లి ధరలు తగ్గుతున్నాయని వెల్లడించింది. ఢిల్లీ తదితర నగరాల్లో ప్రభుత్వం కిలో ఉల్లిని 35 రూపాయలకు విక్రయిస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 5వ తేదీన ప్రారంభించిన సబ్సిడీ ఉల్లిపాయలను విక్రయించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా కొన్ని రోజుల్లోనే ప్రధాన నగరాల్లో ధరలు తగ్గుముఖం పడుతున్నాయని తెలిపింది. ప్రభుత్వం మొబైల్ వ్యాన్‌లు, ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ అవుట్‌లెట్ల ద్వారా కిలోకు 35 రూపాయల సబ్సిడీ దరకు ఉల్లిపాయలను విక్రయిస్తున్నట్లు వివరించింది. ఢిల్లీ, ముంబైలలో ప్రారంభమైన ఈ సబ్సిడీ ధరకు ఉల్లి సరఫరా కార్యక్రమం ఇప్పుడు చెన్నై, కోల్‌కతా, పాట్నా, రాంచీ, భువనేశ్వర్, గౌహతితో సహా ఇతర ప్రధాన నగరాలకు విస్తరించినట్లు కేంద్రం వెల్లడించింది. కాగా ఉల్లి విక్రయాలకు డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వం సబ్సిడీ ఉల్లి పరిమాణాన్ని పెంచాలని నిర్ణయించినట్లు తెలియచేసింది. ఇందులో భాగంగా హైదరాబాద్, బెంగుళూరు తదితర నగరాలతో పాటు, అన్ని రాష్ట్ర రాజధానులకు ఉల్లి సబ్సిడీ స్కీంను విస్తరించనున్నట్లు పేర్కొంది. ఈ కామర్స్, మదర్ డెయిరీ, కేంద్రీయ భండార్ అవుట్‌లెట్ తదితర వాటి ద్వారా సబ్సిడీ ధరకు ఉల్లి పాయలను విక్రయించేందుకు చర్యలు చేపడతున్నట్లు తెలిపింది.

## లడ్డూ వేలం ఊరేగింపులో పాల్గొన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి



శ్యాంప్రసాద్ (ఫైల్)

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 16, ప్రభాత వార్త :** సరదాగా అప్పటివరకు గణేశ లడ్డూ వేలం పాటలో, నిమజ్జనోత్సవంలో తోటి స్నేహితులు, భక్తులతో కలిసి ఉత్సాహంగా గడిపిన వ్యక్తి గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొం దుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. దాంతో రాజధాని హైదరాబాద్ నగర శివారుల్లో ఉన్న మణికొండ మున్సిపల్ అల్కా పురి కాలనీలో విషాదం చోటుచేసుకుంది. కర్ణాటకకు చెందిన శ్యాంప్రసాద్ (43) గచ్చిబౌలిలోని ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. ఇతడికి భార్య ఓ కుమారుడు ఉన్నారు. ఆదివారం రాత్రి ఏడున్నర గంటలకు వినాయక మండపంలో జరిగిన లడ్డూ వేలం పాటలో పోటాపోటీగా పాటపాడాడు. రూ.15.లక్షల 50.వేల వరకు పాడి వదిలేయగా తన స్నేహితుడే అయిన సురేష్ రూ.16లక్షలకు దక్కించు కున్నాడు. ఆ తరువాత నిమజ్జనోత్సంలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ కొంత దూరం వచ్చాక ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. స్నేహితులు వెంటనే ఆసుపత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## దోస్త్ స్పెషల్ డ్రైవ్‌లో చేరడానికి గడువు పొడిగింపు

### 19 వరకు అవకాశం

### 12,756 మంది సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరడానికి దోస్త్ ద్వారా స్పెషల్ డ్రైవ్ ఫేజల్‌లో సీటు పొందిన విద్యార్థులకి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దోస్త్ ద్వారా స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు కాలేజీల్లో చేరడానికి గడువును పొడిగించారు. ఈ నెల 16 వరకు ఉన్న గడువును కాస్త 19 వరకు పొడిగిస్తున్నట్టు దోస్త్-2024 కన్వీనర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో 12,756 సీట్లను కేటాయిస్తూ ఈ నెల 12న దోస్త్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

స్పెషల్ డ్రైవ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఈ నెల 13 నుంచి 16 వరకు అవకాశమిచ్చారు. ఆయా కాలేజీల్లో చేరడానికి సోమవారంతో గడువు ముగియడంతో.. విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు గడువును పొడిగించినట్టు లింబాద్రి ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటికే దోస్త్ ద్వారా మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేపట్టగా.. స్పెషల్ ఫేజ్‌లో మరోసారి సీట్ల కేటాయింపును చేపట్టారు. ఇవి పూర్తయిన తరువాత ఇంజనీరింగ్‌లో సీట్ల కేటాయింపులు పూర్తయిన తరువాత ఇప్పుడు స్పెషల్ డ్రైవ్‌లో సీట్లను కేటాయించారు. మొత్తం స్పెషల్ డ్రైవ్‌లో 13,093 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా వారిలో 12,756 మందికి సీట్లను కేటాయించారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 337 మందికి సీట్లను కేటాయించ లేదు. స్పెషల్ డ్రైవ్ సీట్లను కేటాయించిన తరువాత వారికి కాలేజీల్లో చేరడానికి ఈ నెల 19 వరకు అవకాశం కల్పించామని.. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆయా కాలేజీల్లో చేరాలని ప్రొఫెసర్ లింబాద్రి సూచించారు.

## వైద్యుల సంఘం ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

### 29న ఎన్నికల నిర్వహణ

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సెంట్రల్ అసోసియేషన్ (టీజీజీడీఏ) ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికలు నిర్వహించేందుకు గాను సీనియర్ న్యాయవాదులు మొహిద్దిన్, న్యాయపతి ప్రశాంత్‌లను రిటర్నింగ్ అధికారులుగా నియమించింది. దీనికి సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైంది. ఈనెల 19 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఉపసంహారణకు గడువు ఈనెల 21. కాగా, ఈనెల 29న ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉస్మానియా మెడికల్ కళాశాలలో పోలింగ్ జరుగుతుందని వైద్య వర్గాలు వెల్లడించాయి.

## అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తాం

### ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** అంబేద్కర్ రాజ్యాంగస్ఫూర్తికి అనుగుణంగా దేశంలోని అన్నివర్గాలకు సామాజిక న్యాయం జరిగేందుకు అణగారిన వర్గాలకు అన్ని అవకాశాలు కల్పిస్తామని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదరరాజనర్సింహ, శ్రీధర్‌బాబు,సీతక్క అన్నారు. జలసౌధలో సోమవారం ఎస్సీవర్గీకరణపై రాష్ట్రప్రభుత్వంనియమించిన సబ్‌కమిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా జనాభా ప్రాతిపదిన వర్గీకరణ చేస్తామని వివరించారు.

## 25న మిలియన్ మార్చ్ తరహాలో 'కుల గణన మార్చ్'

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న తెలంగాణ ఉద్యమంలో మిలియన్ మార్చ్ నిర్వహించినట్లు అదేతరహాలో కులగణన మార్చ్ నిర్వహిస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసికులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి జాజుల ముఖ్య అతిధిగా హాజరై ఈనెల 25న సుందరయ్య విజ్ఞానకేంద్రం నుంచి ఇందిరాపార్కు వరకు నిర్వహించే కులగణన మార్చ్ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లా డుతూ కులగణన ప్రక్రియ ప్రారం భిస్తామంటూ మార్చి 15న జివో నెంబర్ 26ను జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల పాటు సబ్దతగా ఉండి కులగణణ చేయ కుండా ఎన్నికలకు నిర్వహిం చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. వారి ప్రయత్నాలను తిప్పి కొట్టేందుకు తాము హై కోర్టును ఆశ్రయించగా ప్రభుత్వం దిగివచ్చి కులగణన ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రకటిం చిందన్నారు. కాంగ్రెస్ కుటిల నీతి తమకు తెలుసని కేంద్రంలో రాహుల్ గాంధీ ఒకటి చెబితే తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదని, జనాభాలో 136 కులాలుగా 60శాతం మంది బిసిలం ఉన్నామని బిసిలు నిప్పులాంటి వారని వారితో చెలగాటమాడవద్దని సూచించారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి 48గంటల్లోపు కులగణనపై స్పష్టమైన వైకరి తెలియజేయాలని కులగణనపై కాంగ్రెస్ వెనక్కి తగ్గితే వారికి ఇవే చివరి ఎన్నికలు అవుతాయనాని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, శ్రీనివాస్, విక్రంగౌడ్ తదితరులు

### గణేశ నిమజ్జనం సందర్భంగా...

## అత్యవసర వైద్యచికిత్సలకు సిద్ధంగా ఉండాలి

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** గణేశ నిమజ్జనం సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్యాన్ని అందించేందుకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని ట్యాంక్‌బండ్‌కు లక్షలాది తరలివస్తున్న గణేష్ భక్తులు, పర్యాటకులకు అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో మంత్రి దామోదర ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు హైదరాబాద్ నగరంలో గణేష్ నిమ జ్జనం జరుగుతున్న ప్రాంతాల్లో ముందస్తుగా 30 చోట్ల హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. నర్సింగ్ సిబ్బంది మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి వైద్య సౌకర్యాలు అవసరమైనా చేపట్టడానికి తగిన విధంగా ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నగరంలో గణేష్ నిమజ్జనం జరిగే ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్లలో అంత్యంత అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కునే విధంగా సిద్ధంగా ఉన్నట్లు వైద్య శాఖ సిబ్బంది పేర్కొన్నారు.

## టివివిపి కాంట్రాక్ట్ కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్

### 19న ధర్నా, కమిషనరేట్ ముట్టడి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పెండింగ్‌లో ఉన్న వేతనాల కోసం పోరుబాటకు సిద్ధమవు తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గత ఏడు నెలలుగా బిల్లులు రానందున కార్మికులకు జీతాలు లేక అవస్తలు ఎదుర్కొంటున్నారని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం.నరసింహ విమర్శించారు. జీతాలు వెంటనే చెల్లిం చాలని కోరుతూ ఈనెల 10 వ తేదీ నుంచి అన్ని ఆసుపత్రుల్లో రోజు ఒక గంట ధర్నా నిర్వహించి నిరసన తెలియజేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, కాంట్రాక్టర్ల నుంచి ఎలాంటి స్పందన రాని కారణంగా ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా టీవీవీపీ ఆసుపత్రుల్లో ఒకరోజు సమ్మె నిర్వహించి కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్మికులు నెలల తరబడి జీతాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హెల్త్ ఎమర్జెన్సీని దృష్టిలో ఉంచుకుని సమ్మె నిర్వహించకుండా ఆవేదనను ఆందోళన రూపంలో తెలియజేశామనీ, అయినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టిన విధంగా కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి టీవీవీపీ కాంట్రాక్టు కార్మికులకు జీతాలు విడుదల చేయాలనీ, లేదా ఈనెల 19న కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎండి యూసుఫ్, ఎం.నరసింహ వెల్లడించారు.

## రాజీవ్ విగ్రహం కూలగొడతాం అనడం తగదు

### కాంగ్రెస్ సీనియర్ వి.హనుమంతరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ విగ్రహం సచివాలయం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ దాన్ని కూలగొడుతాం అని బిఆర్ఎస్ ప్రకటిం చడం తగదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ అని రాజీవ్‌గాంధీ విగ్రహం అక్కడే ప్రతిష్ట చేయడం సమంజసమని ఆయన అన్నారు. విగ్రహం ముట్టుకుంటే ప్రజలే సమాధానం చెబుతారని ఆయన అన్నారు. అలాంటి ఆలోచనలు ఉంటే బిఆర్ఎస్ నేతలు మానుకోవాలని విహెచ్ హితవు చెప్పారు. దేశంకోసం రాజీవ్‌గాంధీ ప్రాణాలు అర్పించారని ఆ ఫ్యామిలీ మొత్తం దేశం కోసం చనిపోయిందని అన్నారు. రాజీవ్‌గాంధీ దేశాన్ని 21శతాబ్దంవైపు నడిపించడానికి కృషిచేశారని అలాంటి నేతన విగ్రహం కూలగొడుతాం అనడం సరికాదని అన్నారు. ఏదైనా విగ్రహంకు అవాంఛనీయ సంఘటన జరిగినా బిఆర్ఎస్‌కు పెద్ద నష్టాన్ని కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు.

## 21న సీతారాం ఏచూరి సంస్మరణ సభ

### హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహణ

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీభద్రం తెలిపారు. 21వ తేదిన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 11 గంటల నుంచి నిర్వహించ నున్నట్టు తమ్మినేని తెలిపారు. సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీతారాం ఏచూరి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌కి చికిత్స పొందుతూ ఈ నెల 12న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 21న ఏచూరి సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీతారం ఏచూరి మరణం జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాలకి, ప్రత్యేకంగా రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటన్నారు. ఈ నేపథ్యంలో ఏచూరి సంస్మరణ సభను 21న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు తమ్మినేని వీరభద్రం తెలిపారు. సంస్మరణ సభలో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులుతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం కోదండరామ్‌తోపాటు ఇతర వామపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు.

## ఎనర్జీ ఎఫిషియన్సీకి ప్రతిష్టాత్మక అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్)కు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) అందించే ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికైంది. భారత పరిశ్రమల సమాఖ్య రజతోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ సంస్థ సెక్రటరీ మిలింద్ దియోరా చేతుల మీదుగా ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ సీజీఎం అనిమేశ్ మిత్రా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఉజాలా పథకం కింద 36 కోట్ల ఎల్ఈఈ బల్బులు పంపిణీ చేయడమే కాకుండా, 1.3 కోట్ల వీధి దీపాలను అమర్చింది. ఈ నేపథ్యంలో ఈ సేవలకు గుర్తుగా ఇంపాక్ల్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందచేశారు. ఈ కార్యక్రమంలో భారత పరిశ్రమల సమాఖ్య తెలంగాణ చైర్మన్ సాయిదేవరాజులు, ఇంధన సామర్థ్య కౌన్సిల్ చైర్మన్ రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు కుటుంబంలో ఒకరికైనా రుణమాఫీ చేయాలి

### ముఖ్యమంత్రికి రైతు సంఘం లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** అప్పులు పెరిగిపోయి, వ్యవసాయం కలిసిరాక రైతాంగం కష్ట నష్టాల్లో కొట్టుమిట్టాడుతోందని రైతు సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. అందువల్ల ప్రతీ రైతు కుటుంబంలో కనీసం ఒకరికైనా 2 లక్షల రూపాయల వరకూ ఉన్న పంటల రుణాలను షరతులు లేకుండా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. కుటుంబంలో ఇద్దరు ముగ్గురికి రుణాలు ఉంటే అలాంటి వారి విషయంలో ఇంకా స్పష్టత లేదన్నారు. ఈ మేరకు దీనికి సంబంధిం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతు సంఘం సోమవారం ఒక లేఖ రాసింది. రుణ మాఫీ అవుతుందో లేదో అనే ఆందోళనతో పలువురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఇప్పటి వరకూ కేవలం 2 లక్షల రూపాయల లోపు ఉన్న రుణాలనే అది కూడా కొందరికే మాఫీ చేసిందని పేర్కొన్నారు. తమకు ఎందుకు రుణ మాఫీ జరగడం లేదో తెలియక బ్యాంకులు, అధికారుల చుట్టూ గత నెల రోజులుగా తిరుగుతున్నారని పేర్కొంది.

# పాక్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ

## వేదిక మార్పు లేదన్న ఐసిసి

### భారత్, పాక్ మధ్య మ్యాచ్ సందిగ్ధం




**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025ను పాకిస్థాన్‌లోనే నిర్వహించనున్నారు. ఈ ట్రోఫీ నిమిత్తం భారత్‌తో సహా వివిధ దేశాల జట్ల భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ స్పందించింది. పాక్ నుండి ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను వేరే దేశానికి తరలించే అవకాశం లేదని స్పష్టం చేసింది. ఇప్పటి వరకూ ఏ దేశానికి చెందిన జట్టు కూడా ఛాంపియన్ ట్రోఫీలో పాల్గొనేందుకు పాకిస్థాన్‌లో పర్యటించేననిమిత్తం వెనుకాడ లేదని, ఇటువంటి పరిస్థితుల్లో ఈ టోర్నీని అక్కడ నుండి మార్చే అవకాశమే లేదని తేల్చిచెప్పింది.

దీంతో ఈ సారి ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు టీమిండియా పాక్‌కు వెళ్లుతుందా లేదా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే పాకిస్థాన్ పర్యటనకు వెళ్లేందుకు భారత్ ఏ మాత్రం సుముఖంగా లేదు. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం నెలకొన్న దృష్ట్యా, భద్రతా కారణాల దృష్ట్యా టీమిండియా చాల ఏళ్లుగా పాకిస్తాన్ పర్యటించ లేదు. అలాగే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నమెంట్‌లో పాక్, భారత్ మధ్య జరిగిన మ్యాచ్‌లన్నీ వేరే దేశంలో హైబ్రిడ్ ఫార్మాట్‌లో జరిగాయి. కానీ ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించి హైబ్రిడ్ ఫార్మాట్‌లో పాక్‌తో ఆడేందుకు టీమిండియా ఎటువంటి అభ్యంతరం ఉండదు. ఈ విధానంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌ను నిర్వహించుకు క్రికెట్ కౌన్సిల్ మాత్రం ఎటువంటి ఏర్పాట్లును ఇంత వరకూ చేయలేదు. మరోపక్క ఈ టోర్నీలో ఆడేందుకు టీమిండియా తమ దేశంలో పర్యటిస్తుందని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ టోర్నీలో భారత్ క్రికెట్ జట్టు మినహా మిగిలిన అన్ని జట్లు తమ దేశాన్ని సందర్శించాయని తెలిపింది.

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు భారత్ రాకపోవడానికి బలమైన కారణాలు లేవని పాక్ క్రికెట్ బోర్డు పేర్కొంది. కాగా వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఆఫ్గనిస్థాన్, పాకిస్థాన్ సహా మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. 2025 ఫిబ్రవరి, మార్చి నెలల మధ్య షెడ్యూల్ చేసిన ఈ టోర్నమెంట్‌లోని అన్ని మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోని కరాచీ, రావల్పిండి, లాహోర్‌లలో జరుగుతాయి. షెడ్యూల్ ప్రకారం భారత్, పాకిస్థాన్ మధ్య ఫిబ్రవరి 27వ తేదీన హై ఓల్టేజ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అలాగే మార్చి 4న ఇంగ్లండ్, భారత్, 7వ తేదీన భారత్, దక్షిణాఫ్రికా మధ్య గ్రూప్ దశ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# ఆసియా ఛాంపియన్స్‌లో ఫైనల్స్‌కు భారత్

## 4-1 తేడాతో దక్షిణ కొరియా చిత్తు



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ హాకీ జట్టు జైత్రయాత్ర కొన సాగిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో ఏకంగా ఆరోసారి ఫైనల్‌కు చేరకుంది. లీగ్ దశలో దూకుడు ప్రదర్శనతో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన భారత్ జట్టు చైనా వేదికగా సోమ వారం జరిగిన సెమీస్‌లో ఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన దక్షిణ కొరియా జట్టును 4-1 తేడాతో చిత్తుగా ఓడించింది. ఆద్యాంతం ప్రత్యర్థిపై పైచేయి సాధిస్తూ గెలుపు జెండా ఎగువేసింది. భారత్ తరపున హర్మన్‌ప్రీత్ రెండు, ఉత్తమ్ సింగ్, జర్మన్‌ప్రీత్ సింగ్ చెరో గోల్ చేశారు. ఆట తొలి క్వార్టర్ చివరలో ఉత్తమ్ భారత్‌కు తొలి గోల్ అందించగా, హర్మన్ రెండో క్వార్టర్‌లో ఆరో నిముషంలో పెనాల్టీ కార్నర్ కిక్‌ను గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత జర్మన్ గోల్ సాధించగా, మూడో క్వార్టర్‌లో హర్మన్ మరోసారి గోల్‌తో అదరగొట్టాడు. ఈ మూడు కూడా ఫీల్డ్ గోల్స్ కావడం విశేషం. అయితే మూడో క్వార్టర్‌లోనే కొరియా గోల్ కొట్టి పుంజుకునేందుకు ప్రయత్నించింది. అయితే భారత్ డిఫెన్స్ వారిని కట్టడి చేయడంతో పరాజయం తప్పలేదు. దక్షిణ కొరియా తరపున ఏకైక గోల్‌ను జిహున్ యాంగ్ చేశాడు. కాగా ఈ టోర్నీలో మూడు సార్లు ఛాంపియన్‌గా అవతరించిన పాకిస్థాన్ జట్టుకు మరో సెమీస్‌లో చైనా గట్టిగా షాక్ ఇచ్చింది. మొదట మ్యాచ్ 1-1తో టై అయింది. దీంతో షూటౌట్ నిర్వహించగా, ఇందులో చైనా 2-0తో పాకిస్తాన్‌ను ఓడించింది. టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తున్న చైనా ఫైనల్‌కు చేరడం ఇదే తొలిసారి కావడం విశేషం

# న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్‌కు లంక జట్టు ఖరారు

**ఢిల్లీ:** రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా స్వదేశంలో న్యూజిలాండ్‌తో శ్రీలంక తలపడనుంది. ఈ నెల 18న ఈ టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఈ టెస్టు సిరీస్ కోసం 16 మంది సభ్యులతో శ్రీలంక జట్టును సోమవారం ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ సిరీస్‌లో ధనుంజయ డిసిల్వ శ్రీలంకను లీడ్ చేయనున్నాడు. మిడిలార్డర్ బ్యాటర్ ఒషాడా ఫెర్నాండో చాలా కాలం తర్వాత తిరిగి జట్టులోకి వచ్చాడు. దిముత్ కరుణ రత్నే, ఏంజెలో మాథ్యూస్, దినేశ్ చండీమాల్, కుసాల్ మెండిస్ వంటి సీనియర్ సభ్యులు తిరిగి జట్టులో చోటు దక్కించుకున్నారు. సీనియర్లతో పాటు, యువ సంచనాలు పథుమ్ నిస్సంక, కమిందు మెండిస్ తిరిగి జట్టులోకి వచ్చారు. బౌలింగ్ విషయానికి వస్తే ప్రబాత్ జయసూర్య, రమేశ్ మెండిస్‌ల కాంబినేషన్‌తో ఈ విభాగం పటిష్టంగా కన్పిస్తోంది. శ్రీలంక జట్టులో ధనంజయ డిసిల్వా (కెప్టెన్), దిముత్ కరుణ రత్నే, పథుమ్ నిస్సంక, కుసాల్ మెండీస్, ఏంజెలో మాథ్యూస్, దినేశ్ చండీమల్, కమిందు మెండీస్, సదీర సమరవిక్రమ, ఒషాడా ఫెర్నాండో, అసిత ఫెర్నాండో, విశ్వ ఫెర్నాండో, లహిరు కుమార, ప్రభాత్ జయసూర్య, రమేశ్ మెండీస్, జెఫ్రీ వాండర్సే, మిలన్ రత్నాయక్ ఉన్నారు.

# మహిళల టెన్నిస్ టోర్నీలో రన్నరప్‌గా సహజ



**ఢిల్లీ:** డబ్ల్యూ 35 టెన్నిస్ టోర్నమెంట్‌లో తెలంగాణ యువ క్రీడాకారిణి యమలపల్లి సహజ రన్నరప్‌గా నిలిచింది. కరేబియన్ దీవులైన డొమినికన్ రపబ్లికన్ లోని పుంట కానా వేదికగా జరిగిన డబ్ల్యూ35 టెన్నిస్ టోర్నమెంట్ డబుల్స్ విభాగంలో రన్నరప్‌తో సరిపెట్టింది. ఈ మహిళల టెన్నిస్ టోర్నీ డబుల్స్ విభాగంలో సహజ-కజికిస్థాన్‌కు చెందిన కులంబయేవ జోడీ 1-6, 7-5, 8-10తో కెనడాకు చెందిన అరియానా అర్సెనేల్ట్-కైలా క్రాస్ చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టింది. సింగిల్స్ విభాగంలో క్వార్టర్స్‌లోనే నిష్క్రమించిన సహజ డబుల్స్ మాత్రం ఫైనల్‌కు చేరింది.

# డేవిస్ వరల్డ్ కప్‌లో భారత్ వరుస పరాజయం

## స్వీడన్ చేతిలో ఆరోసారి ఓటమి



**ఢిల్లీ:** డేవిస్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ జట్టుకు నిరాశాజన ఫలితం ఎదురైంది. డేవిస్ కప్ ప్రపంచ టీమ్ టెన్నిస్ వరల్డ్ గ్రూప్-1లో పోటీపడ్డ భారత్ టీమ్ పరాజయాన్ని మూటగట్టుకుంది. స్వీడన్ జట్టుతో స్టాక్‌హోమ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ జట్టు 0-4తో ఓటమి పాలైంది. డేవిస్ కప్ టోరీర్న చరిత్రలో స్వీడన్ జట్టు చేతిలో భారత్ జట్టుకు ఇది వరుసగా ఆరో పరాజయం కావడం గమనార్హం. స్వీడన్‌తో పోటీ పడ్డ ఆరు సార్లూ భారత్ టెన్నిస్ క్రీడాకారులు ఓడిపోయింది. అయితే ఈసారి మాత్రం భారత్ ఆటగాళ్లు నాలుగు మ్యాచ్‌లు ఆడినా కనీసం ఒక్క సెట్ కూడా గెలవలేకపోయారు. తొలిరోజు రెండు సింగిల్స్ మ్యాచ్‌ల్లో భారత్ క్రీడాకారులు ఓటమిపాలయ్యారు. ఫలితంగా తదుపరి దశకు అర్హత పొందాలంటే మూడు మ్యాచ్‌ల్లోనూ అంటే డబుల్స్, రెండు రివర్స్ సింగిల్స్‌లో భారత్ ప్లేయర్లు తప్పనిసరిగా గెలావాల్సి ఉంది. అయితే డబుల్స్ మ్యాచ్‌లో బాలాజీ-రామ్‌కుమార్ రామనాథన్ జోడీ 3-6 4-6తో ఆండ్రీ గొరాన్సన్-ఫిలప్ బెర్గెవి జంట చేతిలో ఓటమి పాలైంది. తాంతో స్వీడన్ జట్టు 3-0తో విజయాన్ని ఖరారు చేసుకుని వరల్డ్ గ్రూప్ క్వాలిఫయర్స్‌కు అర్హత పొందింది. ఫలితం లేకపోవడంతో నాలుగో మ్యాచ్‌గా జరిగిన నామమాత్రమైన సింగిల్స్‌లో జాతీయ మాజీ ఛాంపియన్ సిద్దార్ద్ విశ్వకర్మను బరిలోకి దించారు. డేవిస్ కప్‌లో తొలిసారి భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధార్ద్ 2-6, 2-6తో ఇలియాస్ యామెర్ చేతిలో ఓడిపోయాడు. ఈ పరాజయంతో భారత్ జట్టు వచ్చే ఏడాది డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్-1లో చోటు సంపాదించేందుకు ప్లే ఆఫ్ దశ మ్యాచ్‌లు ఆడనుంది.

# ఉద్యోగుల నిరసనతో వెనక్కి తగ్గిన సెబి..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:** మార్కెట్ నియంత్రణ సెబి సెప్టెంబర్ 4న విడుదల చేసిన ప్రకటనను వెనక్కి తీసుకుంది. పని విధానంపై కొంతరు ఉద్యోగులు గళమెత్తగా, వారిపై బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ సెబి ఓ పత్రికా ప్రకటనను వెలువరించింది. దీనిపై ఉద్యోగులు నిరసన వ్యక్తం చేయడంతో వెనక్కి తగ్గింది. ఇకపై ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను అంతర్గతంగానే పరిష్కరించుకుంటామని, సదరు ప్రకటనను ఉపసంహరించుకుంటున్నట్లు తాజాగా మరో ప్రకటనను విడుదల చేసింది. ఇటీవల ఉద్యోగ ప్రతినిధులతో సుహృద్భావ వాతావరణంలో సమావేశంలో జరిగిందని తాజా ప్రకటనలో సెబి పేర్కొంది. ఇకపై సంస్థకు సంబంధించిన అంతర్గత వ్యవహారాలు



నిర్ణీత సమయంలో అంతర్గతంగానే పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా నిర్ణయానికొచ్చినట్లు తెలిపింది. భారత సెక్యూరిటీ మార్కెట్‌ను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఘనత ఉద్యోగులకు దక్కుతుందని ఈ సందర్భంగా కొనియాడింది. ఉద్యోగుల సమస్యలపై అంతర్గతంగా పరిష్కరించుకునేం దుకు ఓ విధానం ఏర్పాటు చేయనున్న ట్లు తెలిపింది. సెబి చీఫ్ మాధబి పురీ బచ్‌పై వివాదాలు చుట్టుముట్టిన వేళ ఉద్యోగుల లేఖ ఒకటి బయటికొచ్చిన విషయం విదితమే. సెబి చీఫ్‌గా మాధబి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్థ పనివిధానం పూర్తిగా నాశనమైందని ఆరోపిస్తూ కేంద్ర ఆర్థిక శాఖకు కొందరు ఉద్యోగులు ఆగస్టులో లేఖ రాశారు. దీనికి సంబంధించిన వార్తలు మీడియాలో రావడంతో సెబి సెప్టెంబర్ 4న ఓ పత్రికా ప్రకటనను జారీచేసింది. బయటి వ్యక్తుల ప్రోద్బలం ఉందంటూ ఆరోపణలను ఖండిం చింది. దీనిపై భగ్గుమన్న ఉద్యోగులు మరుసటి రోజు ఉదయం సెబి కార్యాలయం ముందు శాంతియుతంగా నిరసనకు దిగారు. ఆ ప్రకటనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సెబి నుంచి తాజా ప్రకటన వెలువడింది.

# ఉచ్చు బిగించిన విప్రో..

**ముంబై, సెప్టెంబర్ 16:** ప్రపంచ వ్యాప్తంగా మాంద్యం ఛాయలు దాదాపుగా చివరి అంకానికి చేరాయి. ఈ వారం జరగనున్న ఫెడ్ సమావేశంలో వడ్డీరేట్ల తగ్గింపు ఉంటుందనే ఊహాగానాలు ఉన్నాయి. ఇది ఐటి రంగం పునరుద్ధరణను సూచిస్తోంది. గ్లోబల్ మార్కెట్లు తిరిగి గాడిన పడతాయనే సంకేతాలు ఇప్పటికే మొదలయ్యాయి. దీంతో ఐటి కంపెనీలు సైతం తిరిగి భారీగా రిక్రూట్‌మెంట్స్ కొనసాగిస్తున్నాయి. ఇదే సమయంలో టెక్ కంపెనీలు కూడా కఠినంగా వ్యవహరిస్తున్నాయి. భారతీయ టెక్ దిగ్గజసంస్థలు తమ ఉద్యోగులకు కరోనా సమయంలో అందించిన వర్క్ ఫ్రమ్ హోమ్ సౌలభ్యాన్ని ఇప్పటికే తొలగించగా, వ్యాపారాలు బూస్ట్ అవుతున్న వేళ ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు రప్పించేపనిలో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశీయ టాప్ టెక్ దిగ్గజాల్లో ఒకటిగా కొనసాగుతున్న విప్రో తన ఉద్యోగులను ఆఫీసులకు రప్పించేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో టెక్కీలు ఆఫీసు నుంచి పనిచేయడాన్ని సెలవులకు లింక్ చేసింది. నివేదిక ప్రకారం బెంగళూరుకు చెందిన టెక్ మేజర్ తన సిబ్బందికి వారంలో కనీసం మూడు రోజులు కార్యాలయానికి హాజరుకావాలని లేదా హాజరుకాని రోజులకు లీవ్స్ కోల్పోయే ప్రమాదం ఉందని ఉద్యోగులకు మెయిల్ ద్వారా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇంటి నుంచి పని చేసేందుకు ఉద్యోగుల అభ్యర్థనలకు అనుమతించవద్దని మేనేజ్‌మెంట్ హెచ్‌ఆర్ బృందానికి సెప్టెంబర్ మొదటి వారంలోనే ఆదేశాలు జారీచేసినట్లు నివేదికలు వెల్లడించాయి. హ్యూమన్ రిసోర్సెస్ టీమ్ వర్క్ ఫ్రమ్ హోమ్ అభ్యర్థనలను వెంటనే రద్దుచేయాలని, ఉద్యోగులను వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయానికి హాజరు కావాలనే విషయాన్ని అన్ని టీమ్స్‌కు మెయిల్ ద్వారా తెలిపినట్లు విప్రో ఉద్యోగి ఒకరు వెల్లడించారు. కొత్త పాలసీ ప్రకారం ఎవరైనా ఉద్యోగి వారంలో మూడు రోజులు ఆఫీసుకు హాజరుకాకపోతే అతడు పనిచేసినప్పటికీ, కార్యాలయంలో భౌతికంగా హాజరుకాని రోజును సెలవుగా పరిగణించబడతాయని స్పష్టంచేసింది.

# బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రీమియం లిస్టింగ్



**ముంబై, సెప్టెంబరు 16:** బజాజ్ గ్రూపునకు చెందిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ స్టాక్ మార్కెట్‌లోకి ఘనంగా అడుగుపెట్టింది. సోమవారం లిస్టింగ్‌కు వచ్చిన కంపెనీ షేర్లు 114.29శాతం ప్రీమియంతో అదరగొట్టాయి. షేరు ఇష్యూ ధర రూ.70 కాగా, బిఎస్‌ఇ, ఎన్ఎస్ఇల్లో రూ.150తో లిస్ట్ అయ్యింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1.07 లక్షలకు చేరింది. గతవారం ముగిసిన ఈ ఐపిఒకు విశేష స్పందన లభించింది. ఇష్యూలో భాగంగా రూ.6,560కోట్ల విలువైన 72,75,756 షేర్లను ఆఫర్ చేయగా, 46,27,48,43,832 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. వీటి విలువ రూ.3.8 లక్షల కోట్లు. ఏకంగా 63.6 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపిఒలో భాగంగా రూ.3,560 కోట్ల విలువైన తాజా షేర్లను కంపెనీ జారీ చేయగా, మరో రూ.3వేల కోట్లు విలువైన షేర్లను ఆఫర్ ఫర్‌సేల్ ద్వారా కంపెనీ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్ విక్రయించింది. కొత్తగా ఇల్లు కొనుగోలు చేసే వారితో పాటు గృహాలు, కమర్షియల్ ప్రాపర్టీల పునరుద్ధరణకు ఈ కంపెనీ రుణ సదుపాయం కల్పిస్తూ ఉంటుంది. 2023-24పూర్తి సంవత్సరానికి బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రూ.1731 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ.1,258 కోట్లతో పోలిస్తే 38 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగి సాయి. అమెరికా ఫెడ్ వడ్డీరేట్లు సవరించే అవకాశం ఉందన్న అంచనాలతో మన సూచీలు రాణించాయి. వడ్డీరేట్లు తగ్గించడం వల్ల విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడు లు పెరుగతాయన్న అంచనాలే ఇందుకు కారణం. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ రికార్డు గరిష్టాల వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 82,985.33 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,832.82 -83,184.34 పాయింట్ల మధ్య కదలాడిన సూచి చివరికి 97.84 పాయింట్ల లాభంతో 82,988.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 27.25 పాయింట్ల లాభంతో 25,383.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.88గా ఉంది. ఎన్‌టిపిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు రాణించాయి. బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.81 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, రేట్ల కోత అంచనాల నేపథ్యంలో బంగారం దూసుకెళ్లింది.



# పెరగనున్న 'ఇవి' టూవీలర్ వాటా

**ముంబై, సెప్టెంబరు 16:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం భారీగా పెరుగుతుంది. సాంప్రదాయ ఇంధన వాహనాల కొనుగోలు తగ్గిపోయి, ఇవిలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా ఇవి టూవీలర్స్ అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. తాజాగా పెట్టుబడి బ్యాంకింగ్ సంస్థ జెఫరీస్ ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం 2026-27 నాటికి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనా వాటా 13 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో వీటివాటా 5శాతంగా ఉండగా, సబ్సిడీలు, కొత్త లాంచ్‌ల కారణంగా ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతుతో వీటి స్వీకరణ మరింత పుంజుకుంటుందని నివేదిక పేర్కొంది. వీటీ వాటా 2020-21లో కేవలం 0.4శాతం నుంచి 2023 ప్రారంభంలో 5.4శాతానికి పెరిగింది. అయితే తయారీదారులు తక్కువ ధరకు వాహనాలు లాంచ్ చేసినప్పటికీ, ప్రోత్సాహకాల తగ్గింపు కారణంగా గత 24 నెలల్లో చాలా వరకు వాటా 4-7శాతం మధ్యలో ఉందని జెఫరీస్ వెల్లడించింది. 2024లో 5శాతం, 2025లో 7శాతం, 2026లో 10శాతం, 2027లో 13శాతానికి పెరిగే అవకాశం ఉందని నివేదికలో పేర్కొంది. ఇటీవలే పబ్లిక్‌గా లిస్టెడ్ కంపెనీగా మారిన ఓలా ఎలక్ట్రిక్, భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల మార్కెట్‌లో ప్రబలమైన తయారీదారుగా అవతరించింది. 2022-23లో దాని మార్కెట్ వాటా 21శాతం నుంచి 2023నాటికి 35 శాతానికిపెరిగింది. 2024-25లో 49శాతానికి చేరుతుందని నివేదికలో అంచనా వేశారు. దేశంలో ఎలక్ట్రిక్‌మొబిలిటీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్నిచర్యలుతీసుకుంటున్న నేపథ్యంలో ఇవిల అమ్మకాలు రాబోయేరోజుల్లో వేగంగా పెరుగుతాయని జెఫరీస్ తెలిపింది.



# వాణిజ్యం

## 150 మంది శాంసంగ్ ఉద్యోగులు అరెస్ట్

**చెన్నై, సెప్టెంబరు 16:** వేతనాలు పెంచాలని నిరసనకు దిగిన 150 మంది శాంసంగ్ ఉద్యోగులను సోమవారం అరెస్టు చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో కార్మికులు ర్యాలీ నిర్వహించాలని ముందుగా నిర్ణయించుకున్నారు. ఆదివారం రాత్రి మంజూరైన అనుమతులు చివరి నిమిషంలో రద్దు చేశారు. దాంతో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందచేసేందుకు దాదాపు 400కుపైగా కార్మికులు సోమవారం కాంచీపురం కలెక్టరేట్‌కు బయలుదేరారు. కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లిన 150 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. కార్మికులకు మద్దతుగా నిలిచిన ఇండియా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, సిఐటియూ నాయకుడు ముత్తు కుమార్‌ను కూడా అదుపులోకి తీసుకున్నట్లు కార్మికులుతెలిపారు. శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు



వేతన సవరణ కోరుతూ సమ్మెకు దిగారు. ఇప్పటికే సమ్మె ప్రారంభించి ఎనిమిది రోజులు అయింది. అయినా సంస్థ యాజమాన్యం స్పందించకపోవడంతో ర్యాలీ నిర్వహించాలని భావించి కలెక్టర్ అనుమతి కోరారు. చివరి నిమిషంలో అనుమతులు రద్దు చేశారు. సమ్మెలో పాల్గొన్న కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం, కాంచీపురంలోని శాంసంగ్ ప్లాంట్ ప్రారంభమైనప్పటి నుంచి ఇదే తొలి సమ్మె. స్థానికంగా ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్‌ల ఉత్పత్తి జరుగుతోంది. పీ ప్లాంట్‌లో దాదాపు 1,700 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారి వేతనాలు ఇతరసంస్థల్లోని అదేస్థాయి ఉద్యోగుల కంటే చాలాతక్కువగా ఉన్నాయి. 16 సంవత్సరాలుగా ఈకార్మికులకు ఎలాంటిరిజిస్టర్డ్ యూనియన్ లేదు. వేతనాలు సవరించాలని సంస్థకు ఎన్నిసార్లు లేఖలు రాసినా లాభం లేకుండా పోయింది. సంస్థ వేతనాలపై స్పందిం చకపోగా కార్మికులపై పనిభావం మోపుతోంది. శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ పేరుతో సమ్మెకు దిగాం. సంస్థలో 25 శాతం మంది అప్రెంటిస్ కార్మికులున్నారు అని తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at plot Nos,: 56, 27, 28 , Block GXX, Autonagar, VIJAYAWADA-520 007. Cellphone : 98480 41146, RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.Regd.: Postal Licence No.H/VJ-292. 2012 / 2014 Air Surcharge: Delhi : 40 Ps.